ఆదివారం
గత వారం తెలుగుల పై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 110 పేజీలు : 10+4 వెల : 8.00


**ధరూర్‌లో ఘోర ప్రమాదం ముగ్గురు దుర్మరణం** 3లో

**ఒబామా సహా 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం** 5లో

## డ్రాగన్ దూకుడు తగ్గాలి

చైనా సైనికీకరణను వ్యతిరేకించిన జి-7 దేశాలు

ఉక్రెయిన్ యుద్ధాన్ని వెంటనే ఆపాలి..

జి-7 శిఖరాగ్ర సమావేశాల్లో తొలిరోజు తీర్మానం



శనివారం హిరోషిమాలో క్వాడ్ దేశాధినేతలతో సమావేశమైన ప్రధాని మోడీ

**హిరోషిమా, మే 20:** చైనాతో స్థిరమైన, పటిష్టమైన సంబంధాల ఎకోరుకుంటున్నామని, అయితే దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు జి7 దేశాల కూటమి హెచ్చరించింది. చైనా, ఆర్థిక, మిలిటరీ కార్యకలాపాలపై జి7 దేశాల సదస్సు తొలిరోజు ఆందోళన వ్యక్తంచేసింది. అలాగే ఆసియా పసిఫిక్‌ప్రాంతంలో సైనికకార్యకలాపాలపై తీవ్ర హెచ్చరికలు కూడాచేసాయి. జి7 కూటమి చైనాతో నిర్మాణాత్మక, సుస్థిర సంబంధాలను కోరుతోందని బీజింగ్ ఆదిశగా కృషిచేయాలని కూడాసూచించింది. తదుపరి ఉద్రిక్తతలకు తావులేకుండా చర్యలుచేపట్టాలని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద వ్యవస్థ ఉన్న చైనా ఇపుడు దూకుడు, చొరబాటు తత్వాన్ని నియంత్రించుకోవాలని సూచించింది.చైనాకు హాని తలపెట్టాలన్నది మా దేశాల కూటమి భావన కాదని, చైనా ఆర్థికప్రగతి, అభివృద్ధిని కట్టడిచేయాలన్న లక్ష్యంకూడా కాదని ≫2

# పెద్ద పండుగలా దశాబ్ది అవతరణ వేడుకలు



రాష్ట్ర అవతరణ వేడుకలపై శనివారం సచివాలయంలో సమీక్ష చేస్తున్న సిఎం కెసిఆర్

జూన్ 2న సచివాలయంలో ఉత్సవాలు ప్రారంభం

**పల్లె నుంచి పట్నం దాకా ఘనంగా సంబురాలు**

**ఏర్పాట్లను సమీక్షించిన ముఖ్యమంత్రి కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే20:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, పదేండ్ల రాష్ట్ర ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణంలో గొప్పగా సాగాలని, వ్యవసాయం,విద్యుత్,సంక్షేమం సహా ప్రతి రంగంలో సాధించిన అద్భుత విజయాలను పల్లె పల్లెన ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. 21 రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవాల ప్రారంభ వేడుకలను జూన్ 2న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణ, కార్యాచరణ సంబంధిత అంశాలపై సిఎం కెసిఆర్ అధ్యక్షతన సచివాలయంలో శనివారంనాడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో అవతరణ దినోత్సవాల సందర్భంగా నిర్వహించే అధికారిక కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించాలో ఉన్నతాధికారులతో సిఎం చర్చించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో గొప్ప సందర్భం. ఒకనాడు అనేక అవమానాలకు,అపోహాలకు గురైన తెలంగాణ నేడు అత్యద్భుతంగా వెలుగొందుతున్నది. విద్యుత్, వ్యవసాయంతో పాటు సాగు నీరు సహా ప్రతి రంగంలో దేశానికే ఆదర్శంగా ప్రగతిని నమోదు చేసుకుంటూ పోతున్నది' అని తెలిపారు. నేడు స్వయం పాలన ఫలాలు ప్రజలకు అందుతున్నవని, పదేండ్లకు చేరుకున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని పల్లెపల్లెనా ప్రజల భాగస్వామ్యంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఒకనాడు కరెంటు కోతలతో కారు చీకట్లో మగ్గిన తెలంగాణలో నేడు విద్యుత్ రంగాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో తెలంగాణ వెలుగులు విరజిమ్ముతున్నదని, 24గంటల విద్యుత్‌ను రైతాంగానికి ఉచితంగా, నిరంతరాయంగా అందిస్తున్నామన్నారు. ఇదంతా ఎంతగానో కష్టపడితే తప్ప సాధ్యం కాలేదని,ఇవే విషయాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో కరెంటు లేక తెలంగాణలో ఎక్కడ చూసినా ఇన్వర్టర్లు, కన్వర్టర్లే కనిపించేవని, వంగిపోయిన కరెంటు స్తంభాలు ప్రమాదాలకు కారణమవుతూ ఉండేవని తెలిపారు. వేలాడే కరెంటు తీగల ప్రజల ప్రాణాలను హరించేవని, ఇండ్ల మీది నుంచి విద్యుత్ లైన్లు పోయినా నాడు పట్టించుకునే దిక్కే లేకుండేదన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా దృఢంగా నిలిచిన కరెంటు వైర్లు, అడుగడుగునా ట్రాన్స్‌ఫార్మర్లు ≫2



శనివారం బెంగళూరులో కర్ణాటక సిఎం సిద్దరామయ్య ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన ఖర్గే, రాహుల్, ప్రియాంక, పలు రాష్ట్రాల సిఎంలు, తదితరులు

## కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్

సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటీగా శివకుమార్, 8 మంది మంత్రులు ప్రమాణం

**హాజరైన ఖర్గే, రాహుల్, ప్రియాంక, ఏడు రాష్ట్రాల సిఎంలు**

5లో



సిఎం, డిప్యూటీ సిఎంగా ప్రమాణం చేసిన అనంతరం ప్రజలకు అభివాదం చేస్తున్న సిద్దు, డికె

## అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించింది. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని 14వ తేదీన సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి నోటీసులు జారీ చేయగా ఒక్కరోజు వ్యవధిలో విచారణకు రమ్మంటే ఎలా...? అని ప్రశ్నించిన అవినాష్ రెడ్డి దీనికి గైర్హాజర్ అవడం తెలిసిందే. దీంతో సిబిఐ అధికారులు 15వ తేదీన మరోసారి నోటీసులు ఇస్తూ 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా 19 వ తేదీన విచారణకు వచ్చే సమయంలో పులివెందులలో వున్న తన తల్లి లక్ష్మమ్మ ఆకస్మికంగా అనారోగ్యానికి గురవడంతో ఆయన మరోసారి గైర్హాజర్ అయ్యారు. ఇదే విషయాన్ని అవినాష్ ≫2



శనివారం అమెరికాలో టెక్నిప్ ఎఫ్‌ఎంసి సంస్థ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్

## టెక్నిప్ ఎఫ్‌ఎంసి 1250కోట్ల పెట్టుబడులు

**తెలంగాణాకు మరో అంతర్జాతీయ సంస్థ: అమెరికాలో మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్ మే 20 ప్రభాతవార్త:** సాంప్రదాయ, పునరుత్పాదక ఇంధన రంగంలో అంతర్జాతీయంగా పేరొందిన ఫ్రెంచ్ -అమెరికర్ ఆయిల్ గ్యాస్ దిగ్గజ కంపెనీ టెక్నిప్ ఎఫ్‌ఎంసి గ్లోబల్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌తో టెక్నిప్ ఎఫ్‌ఎంసి కంపెనీ ఉన్నతాధికారుల బృందం సమావేశమైంది. హ్యూస్టర్‌లోని టెక్నిప్ ఎఫ్‌ఎంసి క్యాంపస్‌లో కంపెనీ సీనియర్ వైస్ ప్రసిడెంట్ ఆండ్రస్ డాల్ ఇండియా హెడ్ మేనేజింగ్ డైరక్టర్ హౌసిలా తివారీతో పాటు ఇతర అధికారులు మంత్రి కెటిఆర్ కలిశారు. తన సాఫ్ట్‌వేర్ గ్లోబల్ డెలివరీ సెంటర్‌తో పాటు ప్రెసిషన్ ఇంజనీరింగ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని హైదరాబాద్‌లో ప్రారంభించడానికి ఈ సమావేశంలో టెక్నిప్ ఎఫ్‌ఎంసి నిర్ణయం తీసుకుంది. 3500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ≫2



శనివారం హైదరాబాద్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో చంద్రబాబు, ఏచూరి బాలకృష్ణ, వెంకటేష్, శివరాజ్‌కుమార్ తదితరులు

## ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

**శతజయంతి వేడుకల్లో కొనియాడిన వక్తలు**

**ఆయనకు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్**

**హైదరాబాద్ (మూసాపేట), మే 20, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేసిన సేవల్ని గుర్తించి భారత రత్న ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం కూకట్‌పల్లి ఖైత్లాపూర్‌లోని గ్రౌండ్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ ≫2




హైదరాబాద్: సోమాజిగూడ | కె.పి.హెచ్.బి కాలనీ | దిల్‌సుఖ్‌నగర్ | ఎ.ఎస్. రావు నగర్ | మెహిదిపట్నం | చందానగర్ | హిమాయత్ నగర్ | కొండాపూర్ | హబ్సిగూడ | కొంపల్లి | శాలిబండ | ఇప్పుడు కూకట్‌పల్లిలో 2వ షోరూము
Call: 1800 572 0916, 040 68138916 | BUY ONLINE AT: malabargoldanddiamonds.com ఇండియా | యు.ఎస్.ఎ | సింగపూర్ | మలేషియా | యు.ఎ.ఇ | ఖతర్ | కె.ఎస్.ఎ | ఒమన్ | కువైట్ | బహ్రెయిన్

# హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచానికి వణుకే

## మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ తర్వాత ప్రధాని మోడీ



**హిరోషిమా, మే 20:** హిరోషిమా అంటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రస్తుతం జీ7 సదస్సులోభాగంగా జపాన్‌లో పర్యటిస్తున్న ఆయన శనివారం హిరోషిమా పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు. హిరోషిమా చేరిన మోడీకి ఘనస్వాగతం లభించింది. పొరుగుదేశాలపై సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. హిరోషిమానగరంలోని మోటోయాసు నది సమీపంలోని మహాత్ముడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అణుబాంబు దాడికారణంగా మృత్యువాతపడ్డ వేలమంది జ్ఞాపకార్థం నిర్మించిన శాంతివనానికి దగ్గర్లోనే ఏర్పాటుచేసారు. అనంతరం మోడీ మాట్లాడుతూ హిరోషిమా పేరు విటే ఇప్పటికీ ప్రపంచం వణికిపోతుందని అన్నారు. ప్రస్తుత ప్రపంచం వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని, వాటిపై విజయం సాధించేందుకు గాంధీ సిద్ధాంతాలను అనుసరించడమే సరైన మార్గమన్నారు. ఇక్కడ ఈ విగ్రహం ఏర్పాటు మహాత్ముడి సిద్ధాంతమైన అహింసను ముందుకు తీసుకెళుతుందన్నారు. నేను ప్రధానికి బహుమతిగా ఇచ్చిన బోధి వృక్షాన్ని ఇక్కడనాటారని తెలిసిందని,అదితనకు ఎంతో ఆనుభూతినిచ్చిందన్నారు. ఇక్కడకువచ్చిన ప్రజలు వీటన్నింటిద్వారా శాంతి ఆవశ్యకతను అర్థంచేసుకుంటారని గాంధీకి నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని పద్మభూషణ్ గ్రహీత అయిన రామ్‌వాంజీసుతర్‌రూపొందించారు. ఈ కార్యక్రమం తర్వాత హిరోషిమాప్రవాసభారతీయులతోమోడీ సమావేశం అయ్యారు.



హిరోషిమా జీ7 సదస్సులో శనివారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ

# యుద్ధం మానవత్వ సమస్య.. పరిష్కారానికి కృషిచేస్తాం: మోడీ

**హిరోషిమా, మే 20:** జపాన్‌లో జరుగుతున్న జీ7 సదస్సు క్రమంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కలిసారు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య తర్వాత ఈ ఇద్దరునేతలుప్రత్యక్షంగా భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌రష్యా వివాదాన్ని మానవత్వానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించిన ప్రధాని ఇందుకు పరిష్కారం కనుగొనేందుకు భారత్ సాధ్యమైనంతమేర కృషిచేస్తుందని జెలెన్‌స్కీకి హామీ ఇచ్చారు. ఉక్రెయిన్‌యుద్ధం మొత్తంప్రపంచానికే పెద్ద సమస్య అన్నిదేశాలను అనేకవిధాలుగా ప్రభావితంచేసిందని, కానీ దీన్నినేను రాజకీయ ఆర్థికసమస్యగా చూడటంలేదని, ఇది మానవత్వం మానవ విలువలకు సంబంధించిన సమస్యగా చూస్తున్నట్లు చెప్పారు. యుద్ధబాధలు మా అందరికంటే మీకు బాగా తెలుసు. ఉక్రెయిన్‌నుంచి తిరిగొచ్చిన భారత విద్యార్థులు అక్కడిపరిస్థితులను వివరించినపుడు మీ పౌరుల వేదనను బాగా అర్థంచేసుకోగలిగానని మోడీ చెప్పారు. ఈసమస్యపరిష్కరించేందుకు భారత్‌తోపాటు వ్యక్తిగతంగానూ సాధ్యమైనంతవరకూ కృషిచేస్తానని హామీ ఇస్తున్నానని మోడీ చెప్పారు. ఉక్రెయిన్ రష్యా వివాదంపై మోడీ జెలెన్‌స్కీలు ఇప్పటికే పలు మార్లు ఫోన్‌లోను, వర్చువల్‌గా మాట్లాడిన సంగతి తెలిసిందే. చర్చలు, దౌత్య మార్గాలద్వారా ఇరుదేశాలమధ్య నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని భారత్ పలుమార్లు స్పష్టంచేసింది. శాంతి ప్రయత్నాలకు సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉద్ఘాటించింది. మరో వైపు జీ7 సదస్సులోభాగంగా ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్‌షోల్జ్,బ్రిటన్ ప్రధాని రిషిసునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరులను కలిసారు.

# ఏపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి పేరిట జారీ చేసిన ఈ ఉత్తర్వులను అనుసరించి పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టరుగా ఆర్.,గోవిందరావు నియమితులయ్యారు.అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టరుగా వర్హాన్ అవ్యద్‌ఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విజయనగరం తరగతుల ఆర్థిక కార్పొరేషన్ వీసీ.ఎండీగా క్రిస్ట్ కిశోర్‌ను నియమించారు. ఏపీ భవనం అదనపు రెసిడెంట్ కమిషనర్‌గా హిమాన్షు కౌశిక్ నియమితులయ్యారు.కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఎ.భర్గవ్ తేజను నియమితులయ్యారు.ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు నియమితులయ్యారు. స్వామిత్వ స్పెషల్ కమిషనర్ ఎ.సిరి నియమితులయ్యారు. ఆయుష్ కమిషనర్ ఎస్‌బీఆర్ కుమార్‌లకు బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ బదిలీ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి స్పష్టం చేసారు.పరిపాలనా సౌలభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలనుంచి జాయింట్ కలెక్టర్లను బదిలీ చేసినట్లు వివరించారు.

# టెక్నిప్ ఎఫ్ఎంసి 1250కోట్ల పెట్టుబడులు

తెలిపింది. అంతేకాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయబోయే మరో మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయడానికి హైదరాబాద్‌నే ఆ కంపెనీ ఎంచుకుంది. అదనంగా ఏర్పాటు చేయబోయే ఈ కేంద్రంతో రాబోయే ఐదు సంవత్సరాలలో 1000 ఉద్యోగాలను కంపెనీ కల్పించబోతుంది. తొలి దశలో రూ.1250 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెడుతుంది. రూ.5400కోట్ల రూపాయల విలువైన ఎగుమతులను హైదరాబాద్ కేంద్రంగా చేయబోతుందన్నారు. ఎఫ్ఎంసి టెక్నాలజీస్, టెక్నిప్ విలీనంతో ఏర్పడిన టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 40కిపైగా దేశాలలో 30వేల మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. విద్యుత్ ప్రాజెక్టులు, టెక్నాలజీ సిస్టం, సర్వీసెస్ రంగంలో టెక్నిప్ ఎఫ్ఎంసి అంతర్జాతీయ మంచి పేరు ఉంది. గ్రీన్‌హౌస్ గ్యాస్ తొలగింపు, పునరుత్పాదక ఇంధన తయారీ, హైడ్రోజన్ ఆధారిత ఇంధన ఉత్పత్తి ఆవిష్కరణల్లో ముందంజలో ఉంది. ఈ సమావేశంలో ఐటి, పరిశ్రమల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, పెట్టుబడులు, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, చీఫ్ రిలేషన్స్ అధికారి అమర్‌నాథ్‌రెడ్డి, ఏరోస్పేస్, డిఫెన్స్ డైరక్టర్ ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

**అలియంట్ గ్రూప్ భారీ విస్తరణ**

తెలంగాణలో ఉన్న వ్యాపార అనుకూల వాతావరణానికి మరో దిగ్గజ సంస్థ ఫిదా అయింది. దిగ్గజ కంపెనీల పెట్టుబడులను గమ్యస్థానంగా మారిన తెలంగాణలో తన విస్తరణ ప్రణాళికలను ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌ను అగ్రశ్రేణి గ్లోబల్ కన్సల్టింగ్, ఫైనాన్షియల్ సంస్థ అలియంట్ ప్రతినిధులు కలిశారు. హ్యూస్టన్‌లో ఉన్న కంపెనీ ప్రధాన కార్యాలయంలో మంత్రి కెటిఆర్‌తో అలియంట్ గ్రూప్ సిఈఓ ధవల్ జాదవ్ సమావేశం అయ్యారు. అనంతరం తమ విస్తరణ ప్రణాళికలను ప్రకటించారు. ఇందులో భాగంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, భీమా సెక్టార్‌లో 9000 ఉద్యోగాలను కల్పిస్తామని ధవల్ జాదవ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌లో తమ కంపెనీ ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అలియంట్ ప్రకటనపై మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. టాక్స్, అకౌంటింగ్, ఆడిట్, సర్వీసెస్, ఐటి టెక్నాలజీ రంగాల్లోని యువతకు అపార ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్స్, భీమా రంగాలకు హైదరాబాద్ కేంద్రమన్న సంగతి అలియంట్ ప్రకటనతో మరోసారి రుజువైందన్నారు.1000మంది ఉద్యోగులతో 2020నుంచి అలియంట్ గ్రూప్ హైదరాబాద్ లో తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఆడిట్, టాక్స్, అకౌంటింగ్‌లో సేవలను అందిస్తుంది. తన కన్సలింగ్ విభాగం ద్వారా కొత్తగా 9000 మంది వేల ఉద్యోగాలను కల్పించబోతుందన్నారు. దీంతో కంపెనీలోని మొత్తం ఉద్యోగుల సంఖ్య పదివేలకు చేరుతుంది. ఈ సమావేశంలో ఐటి, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, చీఫ్ రిలేషన్స్ అధికారి అమరనాథ్‌రెడ్డి ఆత్మకూరిలు పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 443647
2nd Prize Rs.7000/- 35125
3rd Prize Rs.3500/-
30406 35038 41583 56347 63574
64390 72997 84836 86122 94254
4th Prize Rs.200/-
2916 4048 4159 4600 7170 8630 8663
8864 9421 9489
5th Prize Rs.100/-
0453 1033 2336 2607 4008 5975 6240
7565 7593 8723
6th Prize Rs.50/-
0076 1607 2803 3796 5376 6949 8553
0194 1642 2834 3889 5421 7071 8847
0218 1799 2934 4051 5633 7147 8938
0544 1939 2940 4099 5679 7200 9053
0552 1983 2950 4176 5940 7238 9422
0599 2011 2956 4227 5959 7381 9629
0639 2028 2973 4249 6022 7548 9867
0683 2260 2977 4402 6075 7560 9873
0731 2309 2992 4569 6101 7831 9894
0825 2495 3007 4637 6505 7894 9945
0885 2502 3051 4677 6592 8018
0980 2529 3116 4722 6693 8077
1402 2595 3248 4785 6708 8109
1586 2660 3526 4862 6790 8342
1591 2757 3777 5214 6815 8455

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 571829
2nd Prize Rs.7000/- 19236
3rd Prize Rs.3500/-
01604 22392 27684 28933 42841
43398 47138 64152 68750 97598
4th Prize Rs.200/-
0554 0652 0833 1047 1482 2522 4763
5972 7080 7279
5th Prize Rs.100/-
1612 2515 2576 2737 3470 4388 5464
6351 6567 9554
6th Prize Rs.50/-
0138 1674 3425 4718 6624 8111 9130
0189 1731 3451 4878 6776 8225 9218
0418 1847 3613 5186 6787 8308 9291
0433 1922 3626 5278 6807 8325 9295
0437 1978 4101 5376 6852 8346 9321
0474 1984 4250 5500 6859 8388 9432
0512 2266 4268 5611 7151 8475 9453
0696 2288 4336 5637 7173 8525 9659
1060 2413 4357 5686 7264 8570 9839
1219 2566 4408 5879 7361 8684 9879
1316 2818 4418 6287 7463 8711
1400 2855 4508 6288 7602 8760
1442 3038 4605 6292 7609 8787
1520 3072 4614 6358 7868 8914
1526 3100 4716 6601 8105 8941

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 925134
2nd Prize Rs.7000/- 30189
3rd Prize Rs.3500/-
03287 07214 17817 31859 41608
41920 59580 66176 70217 89004
4th Prize Rs.200/-
0386 1989 2831 3586 3912 4636 5171
5969 7382 8963
5th Prize Rs.100/-
1482 2073 2370 2802 3957 5448 6380
8819 9069 9799
6th Prize Rs.50/-
0178 1245 2739 4045 6196 7385 9204
0294 1364 2864 4215 6338 7432 9258
0363 1501 2888 4271 6412 7507 9446
0383 1509 2970 4301 6455 7781 9470
0591 1673 3142 4374 6548 7864 9660
0615 1696 3301 4540 6717 7885 9662
0670 1788 3333 4808 6729 7910 9667
0671 1930 3464 4941 6837 8030 9716
0730 2034 3544 5100 6841 8174 9872
0766 2111 3610 5177 6849 8184 9972
0819 2181 3614 5234 6954 8477
0858 2319 3674 5236 7048 8655
0944 2349 3725 5499 7055 8657
1131 2454 3743 5523 7230 8780
1165 2669 3945 5747 7341 8789

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 367688
2nd Prize Rs.7000/- 08669
3rd Prize Rs.3500/-
12536 19340 33403 36645 36883
49703 60712 70264 82406 94036
4th Prize Rs.200/-
0359 1258 1724 2703 2740 3112 3632
5043 6701 7897
5th Prize Rs.100/-
1186 1457 2120 2600 3719 3934 4451
7005 7873 8419
6th Prize Rs.50/-
0036 1590 3218 5100 6729 7884 9389
0040 1648 3390 5153 6821 7916 9435
0155 1819 3482 5166 6903 8178 9532
0170 1853 3521 5256 7077 8194 9591
0422 2071 3553 5377 7122 8255 9723
0575 2296 3630 5425 7126 8370 9737
0611 2650 3711 5819 7167 8384 9777
0747 2698 3827 5946 7238 8447 9831
0884 2724 3852 6083 7350 8467 9935
0918 2896 3867 6119 7513 8489 9971
1067 2915 4139 6313 7534 8562
1135 2936 4260 6337 7585 8563
1180 2943 4584 6417 7668 8840
1487 3064 4639 6570 7669 9065
1568 3148 4733 6692 7740 9172

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 813850
2nd Prize Rs.7000/- 19440
3rd Prize Rs.3500/-
03591 21371 24223 26746 30120
47988 50364 72462 79087 88922
4th Prize Rs.200/-
0750 1181 2005 3104 3414 5378 7243
7907 8268 8892
5th Prize Rs.100/-
0318 1784 1981 2233 2308 3853 4602
5393 7511 8659
6th Prize Rs.50/-
0014 1352 3189 5030 6739 8078 9059
0341 1369 3387 5300 6756 8122 9101
0371 1473 3472 5312 6811 8134 9306
0395 1547 3611 5488 6820 8179 9329
0448 1675 3642 5492 6873 8479 9337
0474 1688 3783 5552 6887 8515 9402
0488 1796 3982 5740 7105 8529 9648
0505 2302 4122 5848 7202 8637 9877
0559 2501 4264 5922 7229 8779 9950
0570 2674 4438 5973 7289 8830 9952
0792 2834 4816 6014 7390 8860
0991 2913 4949 6149 7883 8875
1175 2970 4954 6163 7998 8876
1187 3019 4967 6238 8041 8887
1299 3042 5011 6687 8073 9050

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 259443
2nd Prize Rs.7000/- 32370
3rd Prize Rs.3500/-
00051 08530 09696 26061 29012
41476 53704 57078 89694 99606
4th Prize Rs.200/-
0548 2113 2191 3185 6487 6543 7032
7178 8410 9305
5th Prize Rs.100/-
2028 2064 3519 6175 6370 8140 8197
9285 9628 9690
6th Prize Rs.50/-
0182 1283 3218 4526 6300 7940 9039
0367 1370 3296 4588 6514 7946 9125
0521 1475 3356 4688 6722 8002 9212
0600 1543 3652 4761 7211 8052 9250
0635 2030 3709 5002 7243 8056 9270
0689 2243 3750 5107 7411 8280 9597
0764 2365 3783 5340 7466 8405 9678
0984 2387 3892 5522 7556 8485 9712
1057 2582 3926 5594 7595 8486 9816
1100 2601 3946 5631 7628 8508 9939
1150 2789 3978 5773 7732 8597
1185 2790 3984 5798 7776 8701
1186 2904 4133 5890 7825 8956
1200 2931 4173 5936 7828 8988
1234 3116 4431 6076 7889 8990

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 979127
2nd Prize Rs.7000/- 13370
3rd Prize Rs.3500/-
18050 21863 49340 50543 56479
80234 85830 89629 94040 94904
4th Prize Rs.200/-
1824 2091 2310 2942 4863 6534 6576
7087 7382 9624
5th Prize Rs.100/-
0284 0312 0510 1072 1993 2434 2849
5917 7420 7599
6th Prize Rs.50/-
0057 1207 2807 4131 5687 7139 9168
0063 1368 3042 4358 5847 7220 9205
0094 1379 3237 4439 6067 7304 9256
0111 1483 3255 4533 6289 7346 9384
0120 1562 3266 4536 6452 7395 9515
0126 1619 3393 4809 6453 7410 9537
0217 1652 3566 4866 6515 7705 9549
0278 1667 3591 4867 6533 7830 9596
0313 1707 3744 5056 6566 7976 9683
0318 1740 3764 5409 6650 8060 9763
0380 1765 3812 5515 6695 8105
0715 1989 3831 5516 6770 8217
0982 2000 3922 5551 6798 8463
0992 2045 3934 5577 6900 8560
1030 2254 4063 5641 7052 8926

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 178528
2nd Prize Rs.7000/- 97898
3rd Prize Rs.3500/-
09079 30853 48233 50860 70534
82451 84937 85001 87269 94331
4th Prize Rs.200/-
1237 1743 2345 3668 3753 4262 4886
6915 7599 9178
5th Prize Rs.100/-
0630 0765 0796 1290 1672 4127 5227
6805 6999 8953
6th Prize Rs.50/-
0081 1478 3725 5124 6188 7683 8835
0186 1536 3767 5271 6491 7797 9004
0331 1570 3950 5416 6519 7815 9243
0546 1734 4029 5520 6532 7835 9319
0608 1818 4188 5708 6577 7899 9435
0700 2140 4270 5712 6660 7978 9446
0724 2574 4288 5844 6663 7979 9476
0814 3028 4421 5920 6672 8148 9486
0833 3066 4757 5968 6694 8212 9618
0895 3088 4821 6015 6742 8322 9997
0949 3344 4875 6028 6815 8401
1038 3480 4932 6075 7393 8420
1062 3523 5019 6111 7586 8477
1241 3546 5037 6155 7639 8606
1456 3662 5048 6186 7662 8694

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 939240
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
11105 11862 28618 56012 65446
70780 74196 80755 89103 95229
4th Prize Rs.200/-
0636 1213 2228 3078 3702 4123 4472
5968 7366 9837
5th Prize Rs.100/-
0001 1529 1575 2429 5632 6385 6490
6781 6855 9939
6th Prize Rs.50/-
0102 1743 3024 4322 5929 7093 9038
0103 1763 3107 4394 5962 7102 9185
0131 1767 3357 4400 6419 7108 9259
0340 1889 3404 4566 6428 7444 9339
0385 2029 3712 4574 6452 7539 9458
0549 2094 3746 4581 6528 7672 9525
0664 2399 3890 4958 6599 7699 9679
0694 2480 3916 5025 6651 8148 9693
0751 2535 3961 5066 6687 8237 9704
1192 2626 3978 5234 6741 8393 9973
1253 2634 4007 5336 6861 8481
1411 2650 4092 5439 6965 8493
1424 2715 4178 5611 6990 8496
1549 2890 4276 5628 7004 8763
1679 2991 4307 5686 7077 8794

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 938904
2nd Prize Rs.7000/- 74307
3rd Prize Rs.3500/-
01642 04867 05741 32595 47810
49204 64107 72308 80614 99701
4th Prize Rs.200/-
2171 2454 2555 3920 4252 7037 8136
9103 9393 9567
5th Prize Rs.100/-
0730 2148 2255 2774 3493 4882 5019
7549 8650 8739
6th Prize Rs.50/-
0208 1911 3276 5128 6271 7621 8682
0258 2232 3297 5206 6361 7817 8706
0389 2236 3546 5254 6400 7980 8764
0393 2295 3701 5308 6452 8004 8858
0415 2509 3979 5474 6509 8024 9136
0598 2605 4150 5512 6518 8094 9154
1009 2678 4204 5567 6600 8320 9280
1013 2705 4290 5652 6674 8351 9338
1029 2736 4437 5724 6743 8366 9510
1098 2919 4446 5812 6749 8368 9577
1209 2928 4586 5842 6795 8468
1272 3045 4649 6028 6906 8501
1625 3129 4682 6034 6939 8539
1754 3194 4809 6116 6960 8643
1892 3224 4862 6266 7421 8657

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 598703
2nd Prize Rs.7000/- 65241
3rd Prize Rs.3500/-
19829 21443 32651 43615 54242
54803 65976 76541 87459 98509
4th Prize Rs.200/-
0551 0709 1775 2726 3703 4511 5119
5646 6280 9279
5th Prize Rs.100/-
0609 1320 3052 3532 3741 6924 7330
8160 9566 9715
6th Prize Rs.50/-
0109 1153 2561 4127 5357 8098 9262
0239 1158 2607 4278 5480 8126 9506
0429 1246 2669 4348 5489 8212 9626
0441 1338 2746 4361 5552 8340 9641
0670 1535 3089 4407 5672 8500 9656
0712 1541 3140 4438 5743 8573 9684
0751 1581 3229 4510 5758 8607 9695
0774 1707 3261 4652 6074 8641 9746
0791 1874 3321 4714 6448 8687 9767
0846 2173 3366 4730 6490 8842 9780
0851 2180 3491 4741 6591 8913
0884 2264 3730 4788 6900 8986
0992 2265 3820 4802 7006 8995
1028 2369 3829 4804 7086 9029
1103 2474 4030 5174 8041 9255

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 153763
2nd Prize Rs.7000/- 64748
3rd Prize Rs.3500/-
18696 29613 29938 31567 42582
53133 64265 75529 86882 97289
4th Prize Rs.200/-
1549 1928 2710 3371 5925 6450 8895
9131 9132 9891
5th Prize Rs.100/-
1502 2132 2579 2981 3370 3399 5935
6206 7297 9591
6th Prize Rs.50/-
0101 1426 3221 4772 6679 8067 9259
0193 1554 3238 5127 6871 8095 9620
0249 1600 3388 5204 6890 8111 9633
0304 1919 3791 5299 6910 8227 9648
0372 2075 3817 5532 6922 8371 9714
0389 2077 3845 5623 7510 8393 9716
0561 2205 3896 5651 7556 8614 9780
0614 2298 3986 5843 7629 8705 9841
0682 2517 4027 5901 7655 8745 9859
0940 2611 4282 5909 7801 8841 9975
1032 2639 4349 5911 7809 8854
1156 2730 4452 6200 7863 8920
1219 2756 4491 6216 7887 9002
1279 2778 4569 6553 7959 9134
1364 2906 4646 6586 8010 9185

# అవతరణ వేడుకలు

ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గత పాలనలో విస్మరించబడిన విద్యుత్ ఉత్పాదన,ప్రసార వ్యవస్థలను దార్శనికతతో,పట్టుదలతో పటిష్ట పరచుకోవడం ద్వారానే విద్యుత్ విజయం సాధ్యమైందన్నారు. స్వరాష్ట్ర సాధన ఫలాలను అనుభవిస్తున్న నేటి తెలంగాణ ప్రజలతో ఈ మూడు వారాల పాటు మమేకం కావాలన్నారు. వారి భాగస్వామ్యంతో పల్లె నుంచి పట్నం దాకా దశాబ్ది ఉత్సవాలను ఆటపాటలతో పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సిఎం పునరుద్ఘాటించారు. అదే సందర్భంలో జూన్ 2 ప్రారంభం నాడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించే వేడుకలను డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించిన నేపథ్యంలో సచివాలయంలో స్టేజీ ఏర్పాటు సహ పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, జాతీయ జెండా ఎగురవేయడం తదితర అధికార కార్యక్రమాలు నిర్వహణకు సంబంధించిన సిఎం కెసిఆర్ చర్చించారు. ఆహ్వానితులకు పార్కింగ్ సౌకర్యం,అతిథులకు 'హై టీ' ఏర్పాటు వంటి కార్యక్రమాలను ఎక్కడ? ఎట్లా నిర్వహించాలో వివరిస్తూ ఉన్నతాధికారులకు సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలు, అన్ని నియోజకవర్గాలు సహా రాష్ట్ర వ్యాప్తంగా 21 రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల ఏర్పాట్ల గురించి సిఎం కెసిఆర్ చర్చించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,శేరి సుభాష్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, సిఎం ప్రధాన సలహాదారు సోమేశ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, సిఎస్ శాంతికుమారి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగ్‌రావు, డిజీపి అంజనీకుమార్, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సిఎంఓ సెక్రటరీలు స్మితా సభర్వాల్, భూపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ జగన్ తదితరులు ఉన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో సావెనీర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# ఎన్టీఆర్ ఒక శక్తి.. మహోన్నత వ్యక్తి

సందర్భంగా నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఒక శక్తి, మహోన్నత వ్యక్తి అని, ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. సినీరంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు విశేష సేవల్ని అందించి ఎన్టీఆర్ ప్రజల ఆధారాభిమానాలను చూరకొగన్నారన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ గొప్పతనాన్ని, కీర్తిని భావి తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వంద ప్రదేశాల్లో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు జరుగుతున్నాయంటే ఆయన ఖ్యాతి ఎలాంటిదో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు అని ఆయన నటించిన రాముడు, కృష్ణుడు వంటి పాత్రలు ప్రపంచంలో ఎవరూ చేయలేరని నిరూపించారన్నారు. గతంలో తెలుగు వారిని మదరాసిలు అని పిలిచే వారని, దేశంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తనకు ఒక గురువు కూడా అన్నారు. వెనుబడిన వర్గాలకు రిజర్వేషన్లు, స్త్రీలకు ఆస్తిలో సమాన వాటాతోపాటు 2 రూపాయలకు కిలో బియ్యం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ కొడుకుగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. కమిటీ చైర్మన్ టీడి జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రసంగాలు, పాలన తీరుపై 546 పేజీలతో పుస్తకాన్ని రూపొందించామని, అందరికి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. సదరు పుస్తకాన్ని ఆన్‌లైన్, ప్రత్యే యాప్ ద్వారా చదువుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సి.పి.ఎం సీనియర్ నాయకుడు సీతారాం ఏచూరి, సిపిఐ నాయకుడు డి.రాజా, టీఎస్ టీడీపీ అధ్యక్షుడు కాసానీ జా ్నేశ్వర్‌తోపాటు దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**జన నీరాజనం..**

నందమూరి తారక రామారావు అంటే ఆ పేరులోనే ఒక వైబ్రేషన్‌తో కూడిన ధ్వని వినిపిస్తుంది. వాస్తవం చెప్పాలంటే ఎన్.టి.ఆర్ వచ్చిన తర్వాతే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం సామాన్యునికి కూడా తెలవడంతో పాటు తెలుగు వారి ఆత్మగౌరవానికి విశ్వవ్యాప్తంగా విలువపెరిగింది. నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. తెలుగు సినిమాలో ఆయన చెయ్యని పాత్రలేదు. పౌరాణిక, పదాలలో ఆయన తన విభిన్నమైన పాత్రలు పోషించి తెలుగు ఇండస్ట్రీలో చెరగని ముద్ర వేయగలిగారు. రాముడు, కృష్ణుడు, కర్ణుడు వంటి పాత్రలలో తనకు మించిన నటుడు ఎవరులేరని నిరూపించిన నందమూరి తారక రామారావుకు శతజయంతి ఉత్సవ నీరాజనాలు. కూకట్‌పల్లి కైత్లాపూర్ గ్రౌండ్‌లో నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలకు అశేష అభిమానులతో పోటెత్తడంతో రోడ్లన్ని జన సంద్రంతో నిండిపోయాయి. ఆద్యంతం అభిమానుల జేజేలతో సభస్థలం మార్మోగిపోయింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు

జాతీయ స్థాయిలో ఎన్.టి.ఆర్ అభిమానులు హాజరవడంతో కైత్లాపూర్‌లోని గ్రౌండ్ మొత్తం నిండిపోయింది. సాయంత్రం 5గంటలకే సభాస్థలికి చేరుకున్న నందమూరి బాలకృష్ణ, శతజయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ టి.డి. జనార్ధన్ ఆధ్వర్యంలో కార్యక్రమం మొదలుకాగ తర్వాత ఒకొక్కరుగా సినిమా నటీనటులు, హీరోలు రామ్ చరణ్ తేజ్, నాగచైతన్య, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మురళీమోహన్, వినోద్‌కుమార్, ఆర్.నారాయణమూర్తి, అడివి శేషు, హీరో సుమంత్, హీరోయిన్ శ్రీలీల తదితరులు పాల్గొన్నారు.

శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్.టి.రామారావు జీవితంలో సినీరంగంలో, రాజకీయరంగంలో సహాయ సహకారాలు అందించిన అందరికీ ఉత్సవ కమిటీ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. సన్మాన గ్రహీల్లో ముఖ్యంగా మురళీమోహన్, జయప్రద, జయసుధ, శివరాజ్‌కుమార్, అలనాటి కథనాయకి సావిత్రి కూతురు విజయ చాముండేశ్వరి, ఎన్.టి.ఆర్‌కు పర్సనల్ సెక్రటరీగా పనిచేసిన జయప్రకాశ్ నారాయణ తదితరులు ఉన్నారు.

**భారతరత్న కొరకు పోరాడాలి : ఆర్.నారాయణమూర్తి**

నందమూరి తారక రామారావుకు భారతరత్న రావడానికి ఆంధ్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో పాటు చంద్రబాబు నాయుడుతో సహా అందరూ కృషి చేయాలని ఆర్.నారాయణమూర్తి, కోరారు. రాజకీయ పార్టీ పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రపంచ రికార్డు సృష్టించడమే కాకుండా బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం ఎంతో కృషిచేసిన మహనీయుడికి భారత రత్న ఇవ్వాలన్నారు.

## వారం - వర్జ్యం

21-5-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక
విదియ రా.08-53; రోహిణి ఉ.08-20
వర్జ్యం మ.02-15 ల 03-56
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. శత్రువులపై విజయం.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**మిథునం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసిపోతారు.

**కర్కాటకం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు బాగుంటుంది.

**తుల:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**వృశ్చికం:** డ్రైవింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**మకరం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు ఆశించిన ఫలితాలు ఉండకపోవచ్చు.

**కుంభం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మీనం:** రుణాలు లభిస్తాయి. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అవినాష్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

రెడ్డి తరపు న్యాయవాదులు సిబిఐ అధికారులకు సమాచారం అందించారు. కాగా అనారోగ్యానికి గురైన తన తల్లి లక్ష్మమ్మను అవినాష్ రెడ్డి శుక్రవారం కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు అక్కడ వైద్యం జరుగుతోంది. కాగా సిబిఐ అధికారులు శనివారం నాడు అవినాష్ రెడ్డికి మళ్లీ నోటీసులు ఇచ్చా రు. సోమవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో ఆదేశించారు. కాగా ఐదు రోజుల వ్యవధిలో అవినాష్ రెడ్డికి సిబిఐ అధికారులు వరుసగా మూడుసార్లు నోటీసులు జారీ చేయడం గమనార్హం. కాగా సోమవారం నాటి విచారణకు అవినాష్ రెడ్డి హాజరవుతారా...? లేదా...? అనేది చూడాల్సి వుంది. ఓవైపు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిల్ కోసం అవినాష్ రెడ్డి సుప్రీం కోర్టులో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుండడం, దీనిపై విచారణ ఇం కా ఓ కొలిక్కి రాకపోవడం విదితమే. సరిగ్గా ఈ తరుణంలో సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని విచారించేందుకు వరుసగా నోటీసులు జారీ చేస్తుండడం రాజకీయంగా సంచలనం రేపుతోంది. ఒకవేళ సోమవారం నాటి విచారణకు అవినాష్ రెడ్డి రాని పక్షంలో సిబిఐ అధికారులు ఏం చేస్తారనే దానిపైనా ఉత్కంఠ నెలకొంది.

# డ్రాగన్ దూకుడు తగ్గాలి

ఈదేశాలు వెల్లడించాయి. అలాగే తిరుగుబాటు, లేదా సైనిక ప్రతిఘటనలు కూడా కాదన్నారు. కీలకమైన సరఫరాచెయిన్‌లు అంటే తైవాన్ జలసంధి అంతర్జాతీయ జలరవాణాలపై చైనా పర్యవేక్షణ, ఆధిపత్యం నియంత్రించేందుకే ఈ ప్రకటన జారీచేసినట్లు తెలుస్తోంది. జీ7 కూటమి దేశాలకు సరఫరాచెయిన్‌లలో అత్యధికంగా ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాలనికూడా నిర్ణయించినట్లు ప్రకటించారు. దక్షిణ చైనా సముద్రజలాలపై చైనా అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించాయి. అంతేకాకుండా ఈప్రాంతంలో సైనిక కవాతులు, ఆయుధ ప్రదర్శన, సైనికీకరణలను కూడా తీవ్రంగా వ్యోతిరేకించాయి.

తైవాన్ జలసంధి స్వేచ్ఛా వాణిజ్యం ఎంతో అవసరమని, చైనా చర్యలు అంతర్జాతీయ భద్రతకు సైతం ముప్పుతెస్తాయన్నారు. తైవాన్‌పై సైనిక కవాతులు విరమించాలని,అలాగే తన మిత్రదేశంగా భావిస్తున్న రష్యాపై చైనా ఒత్తిడిని పెంచి ఉక్రెయిన్‌పై సైనిక దాడులను,దండయాత్రను విరమింపచేయాలని ఏకగ్రీవంగా తీర్మానించాయి. బేషరతుగా ముందు సేనలను ఉక్రెయిన్‌నుంచి విరమింపచేయాలనిచైనాకు సూచించాయి.

# 35 యేళ్ల తర్వాత హైదరాబాద్ పోలీసు విభాగం పునర్వ్యవస్థీకరణ

- కొత్తగా శాంతిభద్రతల విభాగంలో రెండు జోన్లు
- ఐదు జోన్లలో ఐదు మహిళా పోలీసుస్టేషన్లు
- సచివాలయం కోసం కొత్తగా పిఎస్ ఏర్పాటు
- జూన్ 2 నుంచి కొత్త పోలీసు స్టేషన్ల ప్రారంభం
- హైదరాబాద్‌లో మొదలైన మెగాసిటీ పోలీసింగ్: కొత్వాల్ ఆనంద్



శనివారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో మీడియాతో మాట్లాడుతున్న కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగాన్ని 35 ఏళ్ల తరువాత పూర్తిస్థాయిలో పునర్ వ్యవస్థీకరించినట్లు సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ తెలిపా రు. ఇందులో భాగంగా శాంతి భద్రతలకు సంబంధించి కొత్తగా రెండు జోన్లు, 11 ఎసిపి డివిజన్లు, 11 పోలీసు స్టేషన్లు ఏర్పాటవగా, ట్రాఫిక్ విభాగంలో కొత్తగా మరో జోన్, ఒక ఎసిపి, 13 పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇదే సమయంలో అన్ని శాంతి భద్రతల జోన్‌లలో మహిళా పోలీసు స్టేషన్లను, కొత్తగా ఏ ర్పాటైన శాంతి భద్రతల జోన్లలో రెండు టాస్క్‌ఫోర్స్ జోన్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో సచివాలయం భద్రత కోసం ప్రత్యేకంగా ఒక పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, బిఆర్‌కె భవన్‌లో దీనిని నెలకొల్పుతున్నామని ఆయన తెలిపారు. పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పాటైన జోన్ల సహా మరికొన్ని ఇప్పటికే ప్రారంభం మిగతా ఎసిపి డివిజన్లు, పోలీసు స్టేషన్లు రాష్ట్రావతరణ దినోత్సవం జూన్ రెండవ తేదీ నుంచి పూర్తి స్థాయిలో పనిచేయడం మొదలుపెడతాయని, సర్కారు ఆకాంక్షలకు అనుగుణంగా నగరంలో మెగాసిటీ పోలీసింగ్ మొదలైందని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆనంద్ తెలిపారు.

హైదరాబాద్ నగర పోలీసు విభాగంలో మారిన రూపురేఖలపై ఎట్టకేలకు పోలీసు శాఖ నుంచి స్పష్టత వచ్చింది. గత ఏడాది చివర్లో పోలీసు విభాగం పునర్ వ్యవస్థీకరణ జరగడం మొదలుకాగా దీనిపై పనులు వేగం అందుకున్నాయి. కొత్తగా రెండు శాంతి భద్రతల జోన్లు, ఒక ట్రాఫిక్ జోన్ సహా 11 శాంతి భద్రతల ఎసిపి డివిజన్లు, 11 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లు, 13 ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల ఏర్పాటుపై సర్కారు ఇటీవల జిఓ జారీ చేసింది. ఇందు లో శాంతి భద్రతల జోన్లకు ఇద్దరు ఐపిఎస్ అధికారులు నియమితులుకాగా వారు ఇటీవలే బాధ్యతలు కూడా చేబట్టారు. అయితే కొత్త ఎసిపి డివిజన్లు, నూతన పోలీసు స్టేషన్ల ఏర్పాటు, సరిహద్దుల ఎంపికపై కొన్ని చోట్ల అయోమయం నెలకొనగా వీటన్నింటి నేపథ్యంలో కొత్వాల్ ఆనంద్ శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంశాలపై స్పష్టతనిచ్చారు. 1987 లో సిటీ పోలీసు విభాగాన్ని చివరగా పునర్ వ్యవస్థీకరించారని, అప్పట్లో హైదరాబాద్ జనాభా 25 లక్షలు వుందని, 2002లో చిన్నపాటి మార్పులు జరిగి కొత్తగా సెం ట్రల్ జోన్ ఏర్పాటవడంతో పాటు ఇద్దరు అదనపు సిపిలు, ఇద్దరు జాయింట్ సిపిలు కొత్తగా చేరారని ఆయన తెలిపారు. కా గా 2016లో తెలంగాణ సర్కారు కొత్త జి ల్లాలను ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ పోలీసు విభాగాన్ని పునర్ వ్యవస్థీకరించేందుకు నిర్ణయించిందని ఆయన తెలిపారు. 2011లో హైదరాబాద్ జనాభా 66 లక్షలు వుండగా 2021 నాటికి ఇది 80 లక్షలకు పెరిగిందని, 1987లో నగరంలో ఎనిమిది లక్షల 76 వేల 126 వాహనాలు వుండగా 2002 నాటికి 15.15 లక్షలు దాటి 2023కి 80.70 లక్షలు దాటిందని కమిషనర్ తెలిపారు. ఇక హైదరాబాద్‌తో పాటు పక్కనే వున్న సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో వున్న మొత్తం జనాభా కోటీ 60 లక్షల వరకు వుంటుందని, ఇదే సమయంలో నిత్యం ఇక్కడ 40 లక్షల మంది రాకపోకలు సాగిస్తుంటారని ఆనంద్ తెలిపారు. శాంతి భద్రతలకు సం బంధించి ఇప్పటి వరకు వున్న తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, మధ్య మండలాలకు తోడుగా సౌత్, ఈస్ట్, సౌత్, వెస్ట్ జోన్లు కొత్తగా ఏర్పాటయ్యాయని ఆయన తెలి పారు. ఇదే సమయంలో శాంతి భద్రతల విభాగంలో కొత్తగా గాంధీనగర్ చిలకలగూడ, ఉస్మానియా వర్శిటీ, తిరుమల్‌గిరి, చాంద్రాయణగుట్ట, సైదాబాద్, కుల్సుంపురా , ఛత్రినాక, జూబ్లీహిల్స్ ఎసిపి డివిజన్లు ఏర్పాటయ్యాయని కమిషనర్ తెలిపారు. దీంతో నగరంలో శాంతి భద్రతలకు సంబంధించి 28 డివిజన్లు వుంటాయని ఆయన తెలిపారు. దీంతో పాటు కొత్తగా దోమల్‌గూడ, సచివాలయం, ఖైరతాబాద్, వారిసిగూడ, బండ్లగూడ, ఐఎస్ సదన్, గుడిమల్కాపూర్, ఫిల్మ్ నగర్, మాసాబ్ ట్యాంక్, మధురానగర్, బోరబండ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశామని, కొత్త పోలీసు స్టేషన్లను కలుపుకుంటే సిటీలో మొత్తం పోలీసు స్టేషన్ల సంఖ్య 71కి చేరిందని ఆనంద్ తె లిపారు. దీంతో పాటు నగరంలో కొత్తగా ఏర్పాటైన డిసిపి జోన్లలో రెండు టాస్క్‌ఫోర్స్ జోన్లు వుంటాయని, ఇదే సమయంలో ఇప్పటికే వున్న రెండు మహిళా పోలీసు స్టేషన్లకు తోడుగా ఐదు జోన్లలో మహిళా పోలీసు స్టేషన్లను నెలకొల్పామని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణకు కొత్తగా ఒక డిసిపి పోస్టును నెలకొల్పడంతో పా టు ఇందులో 140 మంది నిపుణులైన సిబ్బందిని నియమించామని ఆయన తెలిపారు. సచివాలయం భద్రత కోసం కొత్తగా ఒక పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశామని, బిఆర్‌కె భవన్ నుంచి ఇది పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో సచివాలయ భద్రతకు ఇద్దరు ఎసిపిలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు వుంటారని ఆయన తెలిపారు. దీంతో పాటు ట్రాఫిక్ విభాగంలో ఇప్పుడున్న ఇద్దరు డిసిపిలకు తోడుగా మరో డిసిపిని నియమించామని, కొత్తగా మరో ఎసిపి డివిజన్‌ను నెలకొల్పామని ఆయన తెలిపా రు. ఇదే సమయంలో కొత్తగా ఎస్‌ఆర్ నగర్, జూబ్లీహిల్స్, టోలిచౌకి, లంగర్‌హౌజ్, మారెడ్‌పల్లి, బోయిన్‌పల్లి, బహదూర్‌పురా, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, అం బర్‌పేట్, నల్లకుంట, నారాయణగూడ, చిలకలగూడలలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశామని, కొత్తగా వచ్చిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్లతో కలుపుకుంటే సిటీలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల సంఖ్య 31కి చేరిందని ఆయన తెలిపారు. గడచిన మూడు దశాబ్దాల కాలంలో హైదరాబాద్ నగర రూపురేఖలు అనూహ్యంగా మారిపోయాయని, కొత్తగా ఇక్కడకు వచ్చిన వారి సంఖ్య పెరగడంతో పాటు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రాకపోకలు భారీగా పెరిగాయని, వీటన్నింటి నేపథ్యంలో హైదరాబాద్ పోలీసు విభాగం పునర్ వ్యవస్థీకరణ అవశ్యం అయ్యిందని ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా తూర్పు, పశ్చిమ, మధ్య మండలాలలో దీని ప్రభావం ఎక్కువగా వుందని ఆయన అన్నారు. ఇక నూతన శాంతి భద్రతల జోన్లు, ఎసిపి డివిజన్లు, పోలీసు స్టేషన్ల సరిహద్దుల ఏర్పాటు పగడ్బందీగా నిర్ణయించామని ఆయన తెలిపారు. ఇదివరకు ఐదు జోన్లు, 17 డివిజన్లు 60 పోలీసు స్టేషన్లు సిటీలో వుండగా ఇప్పుడు ఏడు జోన్లు 28 డివిజన్లు, 71 పోలీసు స్టేషన్లుగా రూపాంతరం చెందిందని కమిషనర్ తెలిపారు. కాగా పోలీసు స్టేషన్లను పనిఒత్తిడి, కేసుల తీవ్రత ఆధారంగా ఎబిసిడిలుగా విభజించామని ఆయన తెలిపారు. ఇందులో మొదటి కేటగిరిలో ఏడు, రెండవ కేటగిరిలో 37, మూడవ కేటగిరిలో 27, నాలుగవ కేటగిరిలో రెండు పోలీసు స్టేషన్లు వున్నాయని ఆయన అన్నారు. మారిన దాని ప్రకారం సెంట్రల్ జోన్‌లో నాలుగు డివిజన్లు , పది పోలీసు స్టేషన్లు, ఉత్తర మండలంలో నాలుగు డివిజన్లు 11 పోలీసు స్టేషన్లు, తూర్పు మండలంలో నాలుగు డివిజన్లు, పది పోలీసు స్టేషన్లు, ఉత్తర మండలంలో నాలుగు డివిజన్లు 11 పోలీసు స్టేషన్లు, పశ్చిమ మండలంలో నాలుగు డివిజన్లు ఎనిమిది పోలీసు స్టేషన్లు, సౌత్ వెస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 10 పోలీసు స్టేషన్లు, దక్షిణ మండలంలో నాలుగు డివిజన్లు 12 పోలీసు స్టేషన్లు, సౌత్ ఈస్ట్ జోన్‌లో నాలుగు డివిజన్లు 10 పోలీసు స్టేషన్లు వుంటాయని ఆనంద్ తెలిపారు. ట్రాఫిక్ డిసిపి జోన్ 1లో రెండు డివిజన్లు 10 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, ట్రాఫిక్ డిసిపి జోన్ 2లో రెండు డివిజన్లు 10 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, ట్రాఫిక్ డిసిపి జోన్ 1లో మూడు డివిజన్లు 11 ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు వుంటాయని ఆయన తెలిపారు. కాగా మారిన సిటీ పోలీసు విభాగం రూపురేఖలకు అనుగుణంగా ఏర్పాటైన కొత్త పోలీసు స్టేష న్ల సహా ఇతర విభాగాలలో కొన్ని ఇప్పటికే మొదలవగా మిగతావి జూన్ రెండవ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని ఆయన తెలిపారు. సిటీ పోలీసు విభాగంలో 35 శా తం ఖాళీలు వున్నాయని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పో లీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), సుధీర్ బాబు (ట్రాఫిక్), ఏ.ఆర్ శ్రీనివాస్ (క్రైం అండ్ సిట్), విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి) సహా ఇతర అధికా రులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటోను ఢీకొట్టిన బొలెరో

### ధరూర్‌లో ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి



బొలేరో ఢీకొట్టడంతో నుజ్జునుజ్జయిన ఆటో

**గద్వాల ప్రతినిధి, మే 20, ప్రభాతవార్త :** పొట్ట కూటి కోసం ఊరూరూ తిరుగుతూ పాత బట్టలు తీసుకుని వంట పాత్రలు, సామాగ్రి అమ్ముకుని జీవనం సాగించే ఆ కుటుంబాన్ని బలి తీసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పారుచర్ల స్టేజీ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కుటుంబం బలైంది. పూర్తి వివరాల్లోకి వెళితే గద్వాల టౌన్‌కు చెందిన జమ్ములమ్మ (24) కోడలు వైశాలి (22) పల్లె పల్లెకు తిరుగుతూ వంట సామాగ్రి, బట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో శనివారం ముగ్గురు కలిసి గద్వాల నుంచి ధరూర్ వెళ్తుండగా పారుచర్ల స్టేజీ వద్ద ఓ బొలేరో వాహనం ఢీకొట్టగా ఆటోలో వెళ్తున్న ఈ ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.

బొలేరో వాహనం మితి మీరిన వేగంతో వెళ్లేసమయలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తల్లి, కొడుకు, కోడలు, అక్కడికక్కడే మరణించారు. సంఘటన స్థలానికి గద్వాల డీఎస్పీ రంగస్వామి, సిఐ చంద్రశేఖర్, ఎస్సై కర్నె శేఖర్‌రెడ్డి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను గద్వాల ఆసుపత్రికి తరలించారు.


తెలంగాణ ప్రభుత్వం
జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

Lr.No.E1/06/పేపర్ యాడ్/JMC/2023-24, తేది: 19.05.2023

క్ర.సం.1, పని పేరు/అంచనా విలువ మేడ్చల్-మల్కాజ్‌గిరి (జిల్లా) యొక్క జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్‌లో ప్రత్యేక పరిశుభ్రతా డ్రైవ్ కొరకు బహిరంగ నాలాల పూడిక తీసివేత, అద్దెకు పనివారి ఏర్పాటు, అద్దెకు జెసిబి & టిప్పర్ ఏర్పాటు, నిట్ నెం.& తేది: E1/పనులు/2022-23 తేది: 20.05.2023, బిడ్ దాఖలు ప్రారంభ తేది: 20.05.2023, బిడ్ దాఖలు ముగింపు తేది: 23.05.2023, ఏవైనా సందేహాలకు: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జవహర్‌నగర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500087. ఫోన్: 8333904701. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫార్మ్ @https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును. ఇంకా ఏవైన స్పష్టతలకు మునిసిపల్ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.

సం/- కమిషనర్, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్

DIPR.No.2000-PP/CL/Advt/1/2023-24, తేది: 20.05.2023

శ్రీ దత్తాత్రేయ స్వామి దేవస్థానం
సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ దగ్గర, సికింద్రాబాద్
దేవాదాయ ధర్మాదాయ శాఖ, T.S.
పత్రికా ప్రకటన

మెమో నెం.జి3/5975/2023 తేది: 09.05.2023 ప్రకారం దేవాదాయశాఖ కమీషనర్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వారు సికింద్రాబాద్ సీతాఫల్‌మండి, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవస్థానానికి వారసత్వం లేని ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటుకు ప్రకటన జారీ చేశారు. ఆ ప్రకారంగా ఆసక్తిగల వ్యక్తులు ట్రస్టీ షిప్ కొరకు దేవాదాయ చట్టం యొక్క సెక్షన్ 17 యొక్క సబ్ సెక్షన్ (3) క్రింద నిబంధనల 11 నుండి ప్రకారంగా నిర్దేశిత నమూనాలో ఎరి దరఖాస్తులను ఈ ప్రకటన జారీ అయిన 20 రోజులలోగా బొగ్గులకుంట వద్ద వున్న కమీషనర్ దేవాదాయశాఖ TS హైదరాబాద్/కాచిగూడ తుల్జాభవన్ ధర్మశాల వద్ద వున్న సికింద్రాబాద్ దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ వారి కార్యాలయమునకు వారి దరఖాస్తులు దాఖలు చేయవచ్చును.

సం/-. కార్యనిర్వహణాధికారి, దేవాదాయశాఖ, దత్తాత్రేయస్వామి దేవాలయం, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్

DIPR.No.2052-PP/CL/Advt/1/2023-24 తేది: 20.05.2023

Form No.3 [See Regulations-15(1)(a)]/16(3)
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)
First Floor, Triveni Complex, Abids, Hyderabad.

Case No. OA 424 of 2020

Summons under sub section (4) of section 19 of the Act, read with sub rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

CANARA Bank, Bala Nagar Branch. ...Applicant Bank
Vs
M/s. Risheet Travels & 4 Others. ...Defendants

Between
CANARA Bank, Bala Nagar Branch, RR Dist., Rep. by. G. Srinivasa Babu, S/o. G. Narayana Swamy, Aged 41 years, Occ: Chief Manager, R/o. Hyderabad. ...Applicant Bank
And
1. Smt. M. Saritha D/o. M. Yadaiah (Partner/Guarantor), Aged about 34 years, Occ: Business, R/o. H.No.4-1-67, Plot No. 401, S.V. Home, Snehapur Colony, Nacharam, Uppal, RR District - 500076.
2. Smt. A. Lalitha Kumari, W/o. A. Prasad Babu (Partner / Guarantor), Aged about 35 years, Occ: Business, R/o. H.No. 24-322/1, Ranga Reddy Nagar, Quthbullapur, Medchal District-500037. ...Defendant No..1 & 2

SUMMONS

Whereas, OA.No.424/2020 was Listed before Hon'ble Registrar/PO on 26/04/2023 (Date of Filling/Last date of Hearing).
Whereas this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the said application Under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of Rs.53,80,069.88 Paisa (Application along with copies of documents etc., Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under.
(i) To show cause within Thirty days of the Service of Summons as to why relief prayed for should not be granted.
(ii) to disclose particulars of Properties or assets other than properties and assets specified by the applicant under serial Number 3A of the Original Application.
(iii) You are Restrained from dealing with or disposing of Secured Assets or such other Assets and properties disclosed under serial Number 3A of the Original Application, pending hearing and disposal of the Application for attachment of properties.
(iv) You shall not transfer by way of Sale, Lease or otherwise, except in the Ordinary Course of his business of the assets over which Security interest is created and / or other Assets and Properties specified or disclosed under serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the Sale Proceeds realised by Sale of Secured Assets or other assets and Properties in the ordinary course of business and deposit such Sale proceeds in the Account maintained with the bank or financial institutions holding Security interest over such Assets.
You are also directed to file the Written Statement with a Copy thereof furnished to the Applicant and to Appear before PO on 17/07/2023 at 10.30 AM failing which the application shall be heard and decided on your Absence.
Given under my hand and the Seal of this Tribunal on this date 28/04/2023.

Sd/- Registrar/PO,
Debts Recovery Tribunal, Hyderabad.


## బిజెపిలోనే ఉంటా.. పార్టీ మారను

### రేవంత్‌రెడ్డి బిజెపిలోకి రావాలి: మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌ను ఓడించగల శక్తి ఒక్క బిజెపికి మాత్రమే ఉందని, ప్రజలు సైతం బిజెపిని నమ్ముతున్నారని మాజీ ఎంపి, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తాను పార్టీ మారుతున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను పార్టీ మారడం లేదని, తాను బిజెపిలోనే ఉంటున్నానని అన్నారు. బిజెపిపై ప్రజలకు నమ్మకంఉందని, బిజెపికి ఒక సిద్ధాంతం ఉందన్నారు. దానికి కట్టుబడి ఉందన్నారు.

కొందరు నేతలు గెలిచిన తరువాత ఆ పార్టీ వీడి అధికార పార్టీలోకి వెళ్లారన్నారు. కానీ బిజెపిలో అలా చేయరన్నారు. బిజెపి అన్ని వర్గాల పార్టీ అయినప్పటికీ మతతత్వ పార్టీ అంటూ ముద్ర వేశారన్నారు. బిఆర్‌ఎస్‌తో బిజెపికి అంతర్గత ఒప్పందం లేదని దీన్ని నిరూపించుకోవాలంటే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయాలని కొందరు మా పార్టీపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కవితను అరెస్టు చేయడం మా చేతుల్లో లేదని, చట్టం తన పని తాను చేస్తుందని, కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పెద్దగా ప్రభావం చూపవన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బిజెపికి రావాలంటూ విశ్వేశ్వర్‌రెడ్డి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్‌ను ఓడించే సత్తా బిజెపికి మాత్రమే ఉందని, అందుకే బిజెపిలో చేరాలని సూచించారు. కాంగ్రెస్‌లోని మిగిలిన నేతలు బిజెపిలో చేరాలన్నారు. బిజెపి అంటే సెక్యురల్ పార్టీ అని అందుకే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లిలో బిజెపిలో చేరాలని కోరామన్నారు. కాంగ్రెస్ పార్టీయే మోస్ట్ కన్ఫ్యూస్ పార్టీ అంన్నారు. కాంగ్రెస్ గతంలో బలవంతంగా ఏపి, తెలంగాణాను కలిపిందన్నారు. రెండు రాష్ట్రాలను బలవంతంగా కలిపిన తరువాత రాజకీయ అవసరాల కోసం మళ్లీ విడదీసిందన్నారు. కాంగ్రెస్ రాజకీయ అవసరాల కోసం ఏదైనా చేస్తుందన్నారు. వారికి ఒక పాలసీ, సిద్ధాంతం అంటూ ఏదీ లేదన్నారు. బిజెపి మతతత్వ పార్టీ అంటూ ముద్ర వేస్తున్నారన్నారు. తమ గుజరాతి పార్టీ అంటునాన్రన్నారు. టిఆర్‌ఎస్ పుట్టింది తెలంగాణలో అన్నారు. ప్రస్తుతం బిఆర్‌ఎస్‌లో ఉన్న వాళ్లంతా తెలంగాణ వ్యతిరేకులే అన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్రోళ్లు దొంగలన్న కెసిఆర్ ఇప్పుడు అవసరం కోసం వారిని పొగుడుతున్నారన్నారు. బిజెపి ఎప్పుడూ ఆంధ్రా వారిని విమర్శించలేదన్నారు. బిజెపికి కర్ణాటకలో గతంలో ఎన్ని ఓట్లు వచ్చాయో, ఇప్పుడు అన్నే ఓట్లు వచ్చాయన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

- పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో పార్టీకి పూర్వవైభవం
- మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు




భట్టిని పరామర్శించి మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 20, ప్రభాతవార్త:** సిఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న పూర్తివిశ్వాసం తనకు ఉందని మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్రరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబ్‌పేట మండలం రుక్కుం పల్లి వద్ద అస్వస్థతతో విశ్రాంతి తీసుకుంటున్న జననాయకుడు భట్టి విక్రమార్కను పరా మర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2003లో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పవిత్రమైన పాదయాత్ర తరహాలోనే తెలంగాణలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క నేడు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహిస్తున్నారని చెప్పారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకు వస్తుందన్నారు.

దేశంలో బిజెపి, రాష్ట్రంలో కెసిఆర్ రాక్షస పాలన, ప్రజావ్యతిరేక పాలన గురించి క్షేత్ర స్థాయిలో ప్రజలకు విడమర్చి చెప్పడంతోపాటు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంశాలను భట్టి విక్రమార్క ప్రజలకు పాదయాత్రలో వివరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల ఆత్మహత్యలకు కారణాలను పాదయాత్రలో తెలుసుకుని అధికారంలోకి రాగానే తొలి సంతకం ఉచిత కరెంటుపై చేసి రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన తరహాలోనే సిఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రలో పోడు భూ ములు, ధరణి సమస్యలతో ఎదుర్కొంటున్న రైతుల ఇబ్బందులను నేరుగా తెలుసు కోవడంతోపాటు ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో కూడా గట్టిగా చెబుతున్నారని అన్నారు. అనేక రకాల సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామన్న భరోసా ప్రజల్లో కల్పిస్తున్నాడని చెప్పారు.

అభిమాన నాయకుడు డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రత్యక్షంగా పాల్గొన్న భట్టి విక్రమార్క అనేక అను భవాలను నేర్చుకున్నారని, తాను చేపట్టిన పాదయాత్రకు అవి ఉపయోగ పడుతున్నాయని భావిస్తున్నానని అన్నారు. సరిగ్గా రెండు దశాబ్దాల కిందట ఇదే మే నెల 18న డా. వైఎస్సార్ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో వడదెబ్బ తగిలి అస్వస్థతకు గుర య్యారు. ఇప్పుడు కూడా భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అదేరోజు వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యారని గుర్తు చేశారు. 20 యేళ్ల క్రితం వైఎస్సార్ పాదయాత్ర చేసిన సమయంలో అస్వస్థతకు గురైన రోజునే భట్టి విక్రమార్క స్వల్ప అస్వస్థతకు గురవడం యాధృచ్ఛికంగా జరిగిందన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఆశీస్సు లు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీతో తోడ్పాటు, పిసిసి అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి సహకారం, కాంగ్రెస్ పార్టీ అండదండలతోటి నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతం కావడమే కాకుండా పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తుందని ఆశించారు.

ఆశ నిరాశల మధ్య వచ్చే నెలలో ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజను ప్రారంభం కాబోతోంది. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాల వాటా 80శాతం,ఖరీఫ్ పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధార పడి ఉంటాయి.అనూహ్యత కారణంగా రుతుపవనాల రాక ఆలస్యం, తక్కువ వర్షం లేదా వరదలు కూడా సంభవించవచ్చు. అలాగే ప్రాంతాలు, పంటవారీగా ఖరీఫ్ సీజను వ్యవధి మారుతుంటుంది.ఈ సీజను జూన్‌లో ప్రారంభమై అక్టోబరునెలతో ముగుస్తుండగా, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రుతుపవనాల రాకను బట్టి పంటలను విత్తుతారు.మరోపక్క దేశానికిఅన్నం పెట్టే రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు రైతులను, వ్యవసాయాన్ని పావుగా ఉపయోగించుకుంటున్నాయి.ఒక చేత్తో రైతులకు ఇచ్చినట్లే ఇచ్చి మరోచేత్తో తిరిగి వాటి కంటే మించి లాగుకుంటున్నాయి. రైతుల సంక్షేమంకోసం ఎక్కడాలేని పథకాలు అమలు చేస్తున్నామని,తద్వారా వారి బతుకులు మెరుగుపడ్డాయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా వారిపరిస్థితి మాత్రంఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అతివృష్టి, అనావృష్టి, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు,తెగుళ్లు, పంటల బీమాను రాష్ట్రాలు అమలుచేయకపోవడం, కేంద్రం ప్రకటించే మద్దతు ధరలుగిట్టుబాటు కాకపోవడం,రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లలోఅక్రమాలు,దోపిడీ విధానాలు,రుణమాఫీని అమలు చేయకపోవడం, పెట్టుబడులకు తగినంత రుణాలను బ్యాంకులు మంజూరు చేయకపోవడంవంటి కారణాలతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోతున్నారు.వాటిని తీర్చే పరిస్థితిలేకపోగా, కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సైతం ఆదుకోకపోవడంతో గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు.

# రైతుకు ఖరీఫ్ కలిసొచ్చేనా?

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ఇప్పటికే ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలకు వచ్చే ఖరీఫ్ సీజను ఎంత వరకూ కలిసొస్తుందనేది ప్రశ్నార్ధకమవుతోంది. తెలంగాణలో వచ్చే వానాకాలం (ఖరీఫ్) సీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగు చేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అనుగుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. అయితే విత్తనాలకు రాయితీలను అమలు చేయకపోవడంతో రైతులకు పెద్ద భారం అవుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92 లక్షల ఎకరాల కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. కాగా తెలుగు రాష్ట్రాల్లో సాగు వ్యయం ఏటికేడాది పెరుగుతోంది. పీఎం కిసాన్ యోజన, రైతుబంధు, వైఎస్సార్ రైతు నేస్తం వంటి వాటిని అమలు చేస్తూ పెట్టుబడి నిమిత్తం రైతులకు కేంద్రం, రెండు రాష్ట్రాలు ఆర్థిక సాయం చేస్తున్నాయి. అయినా ఇవన్నీ ఏమూలకీ సరిపోవడం లేదు. వానాకాలం సీజను వచ్చిందంటే ఏ ఖర్చు ఎంత పెరుగుతాయోననే దిగులే అన్నదాతలను వెంటాడుతోంది. సగటున మూడేళ్లలో 40 శాతం మేర సాగు వ్యయం పెరిగింది. మద్దతుధర మాత్రం 13.50 శాతంలోపే పెరిగాయి. ఈ నేపథ్యంలో వానాకాలం సీజనులోసాగు చేయడం అన్నదాతలకు తలకు మించిన భారం కానుంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. అలాగే వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో సాగు చేయడం అన్నదాతలకు భారంగా పరిణమించింది. దీనికి తగినట్లుగా ప్రస్తుతం పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. దీంతో ఈ సీజనులో పంటల సాగుకు సంబంధించి ట్రాక్టర్లు, నాట్లు వేసే మిషన్లు, కోసే యంత్రాల వంటి వినియోగం పెరిగి వాటికి డిమాండ్ ఏర్పడుతుండటంతో యంత్రాల యజమానులు కిరాయి రేట్లను భారీగా పెంచేస్తున్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వాల వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయం కలిసిరాక, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా, రుణాల వసూళ్లకు వత్తిళ్లు పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోర్టుల జోక్యంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు కారణాలు, వాటికి పరిష్కారాలపై వివిధ వర్గాల అభిప్రాయాలను సేకరించినా అవి మూలపడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో బోర్ల మీద ఆధారపడి దాదాపు 26 లక్షల విద్యుత్ కనెక్షన్లు



ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18.50 లక్షల మోటారు పంప్‌సెట్లు ఉన్నాయి. అయితే భూగర్భజలాలు పడిపోవడంతో బోర్లు ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందే పరిస్థితి మెట్ట ప్రాంతంలో లేదు. సాగునీటిని 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నా, అనాధికారిక కోతలు పెడుతోంది. ఇక కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు వ్యవసాయ పంటల నిమిత్తం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాని దుస్థితి నెలకొంది. ఏటా పెట్టుబడులు పెరుగుతున్నా, మద్దతు ధరలు మాత్రం ఆమేరకు పెరగడం లేదు. కేంద్ర ధరల నిర్ణయక కమిటీ ఆధ్వర్యంలో మొక్కుబడిగా పెంచి మద్దతు ధరలను ప్రకటిస్తున్నా తక్కువ పెట్టుబడి పెడుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోవడం విచిత్రం. కేంద్రం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రాష్ట్రంలో గిట్టుబాటుకాని నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దానికి అదనంగా మరికొంత మొత్తాన్ని ప్రకటించడం సర్వసాధారణం. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ప్రకటించే మద్దతు ధరలకు అదనంగా క్వింటాకు 300 రూపాయల నుండి 400 రూపాయల వరకూ భరిస్తూ రైతులకు నష్టం లేకుండా సహాయం చేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం అటువంటి అదనపు ఆర్థిక సాయాన్ని మాత్రం చేయడం లేదు. ఇక పెట్టుబడులకు అయ్యే ఖర్చును బ్యాంకులు రుణాలుగా ఇవ్వడం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనను అడ్డం పెట్టుకుని అరకొరకగా రుణాలను అందిస్తున్నాయి. మిగిలిన రుణం కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. 20 నుండి 35 శాతం వడ్డీలకు ప్రైవేటు వ్యాపారులే రైతులకు దిక్కవుతున్నారు. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కేవలం 50 శాతం మంది రైతులకే బ్యాంకులు అరకొరగా రుణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా, మిగిలిన 50 శాతం మంది రైతులు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. దీంతో పంటలు దెబ్బతిన్న రైతులు అధిక వడ్డీలతో పెరిగిపోయిన ప్రైవేటు అప్పులను తీర్చలేకపోతున్నారు. పెట్టుబడులకు సరిపడా అప్పులను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులపై వత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనికి తగినట్లుగా తెలంగాణలో పంటల భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పాలిట శాపంగా పరిణమించింది. అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల్లో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం రైతులకు అందడం లేదు. అలాగే వ్యవసాయ రంగంలో పాలనాపరమైన సంస్కరణలను అమలు చేయాల్సిన అవసరం రెండు ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. రైతుల ఆత్మహత్యలు గుర్తించే విధానాన్ని సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించడంతోపాటు, బాధిత కుటుంబాలకు సహాయ చర్యల నిమిత్తం ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో కచ్చితమైన కాలపరిమితి విధిస్తూ 421, 173 జివోలను సవరిస్తేనే రైతులకు ఆదాయ భద్రత, ఆత్మగౌరంతో కూడిన జీవితాన్ని కల్పించినట్లవుతుంది. రైతులకు సకాలంలో తగినంత రుణ సౌకర్యం కల్పించి, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను నివారించి లాభసాటి ధరకు ఉత్పత్తులను కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుంది. దీనికితోడు విస్తరణ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపరిహారం, బీమా సౌకర్యం విధిగా అందించాల్సి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం తప్పనిసరి చేయాలి. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచడం, వాటి ఖర్చులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతీ గ్రామంలోనూ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేయడం, మెట్ట ప్రాంతాలకు అవసరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సి ఉంది. ఆరుతడి పంటల దిగుబడులను పెంచడానికి విస్తృతమైన పరిశోధనలు జరగడం ద్వారా, ఉత్పత్తి ఖర్చులు తగ్గించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకు రుణాల నుంచి బీమా పథకాలను వేరుచేసి, బీమాను అన్ని పంటలకు విస్తరింప చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. సన్న,చిన్నకారు, పేద రైతుల బీమా ప్రీమియంను ప్రభుత్వాలే చెల్లించేందుకు ముందుకు రావాలి. కౌలు రైతులతో సహా సాగుదారులందరికీ రుణ సౌకర్యాన్ని ఒక హక్కుగా కల్పించాలి. అలాగే రుణ మాఫీని ఒకే దఫా అమలు చేసి, కొత్త రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో రుణ మాఫీ అమలు చేయకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకపోగా, వడ్డీలు, అపరాధ వడ్డీలు, చక్రవడ్డీలు అన్నీ కలసి అసలు కంటే మించి అప్పుల్లో రైతులు కూరుకుపోయారు. విత్తన విధానాన్ని, నియంత్రణ వ్యస్థను, సదుపాయాలను కల్పించే దిశగా చట్టాలు తేవాలి. వ్యవసాయ విధానాన్ని ప్రకటించడం ద్వారా మేలు జరిగేందుకు రెండు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా కరవు మాన్యువల్‌లో సమగ్ర మార్పులు చేసే దిశగా ప్రభుత్వాలు సిద్ధం కావాలి. కరవు మండలాలను నిర్ధారించేందుకు ప్రక్రియను పునర్నిర్వహించి, వ్యవసాయేతర అవసరాలకు వ్యవసాయ భూములను మార్చకుండా ఆపాల్సి ఉంది. రెండు రాష్ట్రాల స్థాయిల్లో రైతుల కమిషన్లు, మిషన్ రైతు మిత్రులను సైతం రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి, అప్పుడే రైతుల జీవితాల్లో వెలుగు నింపినట్లవుతుంది. ●

# రాజకీయ 'సిద్ధు'డు..

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

సిద్ధరామయ్య మొత్తానికి సిఎం పీఠం అధిష్టించారు. కన్నడనాట కాంగ్రెస్ సాధించిన విజయం సామాన్యమైన దేమీకాదు. 36 యేళ్ల తర్వాత మళ్లీ భారీ మెజరిటీ వచ్చింది. దానికి పైకి కనిపించే కారణం ప్రధానంగా ఇద్దరు నేతలు.ఒకరు సిద్దరామయ్య అయితే, మరొకరు డి.కె.శివకుమార్. ఇద్దరూ అగ్రనేతలే. ఈసారి కాంగ్రెస్‌ను ఏ విధంగానైనా గెలిపించాలనే ఏకైక లక్ష్యంతో తమ మధ్యగల విభేదాలను కూడా పక్కన పెట్టి ఒకేబాటలో నడిచారు. దాని ఫలితంగానే కాంగ్రెస్ అనూహ్య విజయం సాధించింది. అయితే వారిద్దరిలో సిఎం పదవికి ఎవరు ఎక్కువ అర్హులు? అనే అంశం మీద దాదాపు ఐదు రోజులు ప్రతిష్టంభన ఏర్పడింది. పార్టీ అధిష్టానానికి కూడా ఇదిపెద్ద తలనొప్పిగా మారింది. సిద్దరామయ్య గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నారు గనుక ఈసారి తనకే సిఎం పీఠం లభించవచ్చని శివకుమార్ ఆశించారు. అధిష్టానం నుంచి కూడా ఒక దశలో అటువంటి సంకేతాలే అందాయి.దానితో పార్టీని గట్టెక్కించడానికి తన సర్వశక్తులు ఒడ్డి శివకుమార్ కృషి చేశారు. కానీ ఫలితాలు వచ్చినతర్వాత అధిష్టానం సిద్దరామయ్య వైపు మొగ్గు చూపుతున్నదని తెలియడంతో 'నాకు ఇవ్వకపోయినా పర్వాలేదు, సిద్దరామయ్యకు మాత్రం ఇవ్వొద్దు'అంటూ అధిష్టానంతో తలపడ్డారు.అదే మరకొరు అయి ఉంటే సస్పెండయ్యేవారేమో! సిద్దరామయ్యను, శివకుమారును త్రాసులో ఉంచితే మొగ్గు అటే చూపడంతో, చివరికి సోనియాగాంధి రంగంలోకి దిగి బుజ్జగించడంతో డికె ఒక అడుగు వెనక్కి వేయడం, సిద్దరామయ్య సింహాసనం అధిష్టించడం జరిగిపోయాయి. ఈమొత్తం హైడ్రామాలో సిద్దరామయ్య తిప్పిన చక్రం కూడా తక్కువేమీకాదు. రెండున్నర దశాబ్దాలపాటు జనతా పరివార్‌లోనే ఉన్న సిద్దరామయ్య అనుకోని విధంగా కాంగ్రెస్‌లోకి వచ్చారు. కానీ శివకుమార్ మొదటి నుంచి కాంగ్రెస్‌లోనే ఉండి, అంచెలంచెలుగా పార్టీలో కీలకం అయ్యారు. ఒకప్పుడు కాంగ్రెస్ పొడ అంటేనే సిద్దరామయ్యకు గిట్టేదికాదు. కానీ పార్టీలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ వెనుదిరిగి చూడక్కరలేని విజయాలనే సాధించారు. కాకలు తీరిన యోధుడుగా గుర్తింపు పొందారు. అహింద (బలహీనవర్గాలు) సముదాయానికి ప్రతినిధిగా నిలబడిన సిద్దరామయ్యకు అభిమానగుణం చాలా ఎక్కువ.అదే ఆయన్ని సిఎం పీఠానికి దగ్గర చేసింది. ఆయన తొలిసారి 1983లో భారతీయ లోక్‌దళ్ తరఫున మైసూరులోని చాముండేశ్వరి క్షేత్రం నుంచి ఎన్నికయ్యారు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన సిద్దరామయ్య రామకృష్ణహెగ్డే, దేవెగౌడ మంత్రివర్గాల్లో ఇంతకుముందు పనిచేశారు. 2013లో కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడానికి ఆయనే కారణమని చెబుతారు. దానికి ముందు జరిగిన ఒక పరిణామమే ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చేట్లు చేసింది. ఆయన జెడి(ఎస్)లో ఉన్నప్పుడు దేవెగౌడ కుటుంబ రాజకీయాల పట్ల విసుగుచెంది, 'అహింద' (బడుగు)లతో ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేశారు. తనదైన రాజకీయ గ్రూపును ఆయన తయారు చేసుకొనడంతో దేవెగౌడ ఆగ్రహం చెంది 2006లో పార్టీ నుంచి ఆయన్ని బహిష్కరించారు. సమాంతర న్యాయకత్వాన్ని జీర్ణించుకోలేని దేవెగౌడ సిద్దరామయ్యను వదిలించుకోవడంతో అది ఆ తర్వాత ఆయన అభివృద్ధికి మరింతగా దోహదం చేసింది. అప్పట్లో బిజెపి కూడా ఆయన్ని ఆహ్వానించింది కానీ కాంగ్రెస్‌వైపే ఆయన మొగ్గు చూపడంతో అనతికాలంలోనే ముఖ్యమంత్రి కూడా అయ్యారు. 2008లో కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి గెలిచి, సిఎల్‌పి నేతగా కూడా ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుంచి రాజకీయంగా శిఖరాగ్రానికి చేరుకున్నారు. 2013లో కాంగ్రెస్ 122 సీట్లతో ఘనవిజయం సాధించడం, ఆ విజయానికి పూర్తి బాధ్యత సిద్దరామయ్యది కావడంతో, చాలా తేలికగానే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అప్పట్లో ఆయనకు ఇటువంటి పోటీ ఎదురుకాలేదు. రాజకీయాల్లో ధనబలాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే సిద్దరామయ్య ఒకానొక దశలో రాజకీయ సన్యాసం తీసుకోనున్నట్లు కూడా ప్రకటించారు. అయితే అది అంత తేలిక కాదని గ్రహించి, రాజకీయాల్లోనే కొనసాగడంతో ఇప్పటికి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో మూడో పెద్ద సామాజిక వర్గమైన కురుబకు చెందిన సిద్దరామయ్య (75) మొదటి నుంచి ప్రాక్టీసు చేసి రైతుల సమస్యల మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. అప్పటి నుంచి రైతులు, బడుగుల వర్గాలలో ఆయనకు మద్దతుదారులు భారీ సంఖ్యలోనే తయారయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్, జెడి(ఎస్) సంకీర్ణ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిద్దరామయ్య అప్పట్లోనే సిఎం కావాలనే బలమైన ఆకాంక్షతో రాష్ట్రమంతా పర్యటించి వెనుకబడిన వర్గాల వారిని సమైక్యపరిచే కార్యక్రమం ప్రారంభించారు. ఆయన కార్యకలాపాలు రుచించని దేవగౌడ తొలుత పదవి నుంచి, తర్వాత పార్టీ నుంచి తప్పించారు. తర్వాత కాంగ్రెస్‌లో చేరి అదే విధానం కొనసాగించిన సిద్దరామయ్య బడుగువర్గాల నేతగా ప్రాచుర్యంలోకి వచ్చారు. 2013లో సిఎం అయిన తర్వాత అయిదేళ్లూ పదవిలో కొనసాగింది కూడా దేవరాజ్ అర్స్ తర్వాత ఆయనే. బడుగువర్గాలలో ఆయనకు గల పట్టు పార్టీలో కీలక స్థానానికి చేర్చింది. అదే ఇప్పుడు మళ్లీ సిఎం పదవిని కట్టబెట్టింది. రాజకీయ 'సిద్ధు'డుగా పేరుతెచ్చుకొన్న సిద్దరామయ్య శివకుమార్‌ను డిప్యూటీగా ఉంచుకొని ఏ వ్యూహంతో ముందుకు వెళ్తారో చూడాలి. సిద్దరామయ్య రాజకీయం మిగిలినవారికంటె ఎంత విభిన్నమో ముందు ముందు తెలుస్తుంది. 30 నెలల తర్వాత తన సీటు శివకుమార్‌కు ఇస్తారో, లేక తానే కొనసాగుతారో వేచి చూడాలి. ●



సిద్దరామయ్య

# ఇమ్రాన్ ఇంట్లో ఉగ్రవాదులా?

పాకిస్థాన్

**గన్ని మోహన్**

మన పొరుగు దేశం మాజీ ప్రధాని ఇపుడు తీవ్రమైన చిక్కుల్లో ఇరుక్కున్నారు. ఒకప్పుడు ప్రాణభయం కలిగించిన ఈ నాయకుడు ఇపుడు తనే స్వయంగా ప్రాణభయంతో వణికిపోతున్నాడు. ఆయనే పిటిఐ అధినేత, మాజీ క్రికెటర్, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్. సుమారు 120కిపైగా కేసులు ఆయనపై నమోదుకావడంతోపాటు ప్రధాని హోదాలో తనకు వచ్చిన బహుమతులను తక్కువ రేటుకు సాధించి బయట మార్కెట్‌లో అధికరేట్లకు విక్రయించారన్న అభియోగాలు కూడా నమోదయ్యాయి. వీటితోపాటు ఇమ్రాన్ భార్యపేరిట ఉన్న ట్రస్టుకు భూకేటాయింపులు వంటి అభియోగాలతో ఆయనపై కేసులునమోదుచేసారు. పాకిస్థాన్ అవినీతి నిరోధక శాఖ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో ఇపుడు పాక్ ప్రధానిని బోనులో నిలబెట్టేందుకు గత అక్రమాలు, లోపాలు పాలనాపరమైన సాంకేతిక లోపాలను కూడా విడిచిపెట్టడంలేదు.అయితే మిలిటరీ పెత్తనం అత్యధికంగా ఉండే పాకిస్థాన్‌లో ఇవన్నీ సహజమే. గత పాలకులు, గత ప్రభుత్వాలుకూడా ఇదేవిధానాన్ని అనుసరించాయి. కొందరు ప్రతినిధులు అయితే జైళ్లపాలయ్యారు. మరికొందరు దేశం విడిచిపోయారు. ఇప్పటికీ కొందరునాయకులు సౌదీ అరేబియా, బ్రిటన్ వంటి దేశాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఇపుడు ఈ జాబితాలో మాజీ ప్రధాని ఇమ్రాన్ చేరారు. ఈనెల 9వతేదీ ఇమ్రాన్ అరెస్టుసందర్భంగా పిటిఐ మద్దతుదారులు, ఇమ్రాన్ అభిమానులు పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డారు. అనేక సైనిక స్థావరాలపైదాడులకు సైతం ఉపక్రమించారు. ఆ ఆస్తులపై దాడికి దిగిన ఆందోళనకారులందరూ ఇమ్రాన్ ఇంట్లోనే నక్కిఉన్నారని ప్రస్తుత షెహబాజ్‌షరీఫ్‌ప్రభుత్వం ఆరోపించింది. దీనికితోడు పంజాబ్ ఆపద్ధర్మ సమాచారమంత్రి అమీర్ మీర్‌మాట్లాడుతూ లాహోర్‌లోని ఇమ్రాన్ నివాసంలో 30నుంచి 40మందికిపైగా ఉగ్రవాదులు తలదాచుకుంటున్నారని ఆరోపించారు. 24 గంటల్లో తన ఇంట్లో ఉన్నవారందరినీ అప్పగించాలని ఇమ్రాన్‌కు అల్టిమేటమ్ జారీచేసారు. ఆనాటి అల్లర్లకు సంబంధించి పంజాబ్‌ప్రావిన్స్ ప్రభుత్వం సుమారు 2200 మంది వ్యక్తులపేర్లతో జాబితానుతయారుచేసి ఇమ్రాన్‌ఖాన్‌కు అందచేసింది.మహిళా పోలీస్ అధికారితోపాటు ఎస్‌పి హోదా కలిగిన ఒక కమాండెంట్‌బృందం ఇమ్రాన్ ఇంట్లో సోదాలునిర్వహించాల్సి ఉందని కూడా నోటీసులో వెల్లడించింది. లాహోర్ డివిజన్ కమిషనర్ కూడా ఈ బృందం వెంట ఉంటారని షరీఫ్‌ప్రభుత్వం నోటీసుల్లో వెల్లడించింది. ఈ బృందం మొత్తం ఇమ్రాన్ నివాసం లోని అణువణువూ శోదించింది. అనుమానం ఉన్న ప్రాంతాలన్నింటిపైనా నిఘా పెంచింది. ఇమ్రాన్ అదృష్టం కొద్దీ ఇక్కడ ఎవ్వరూ దొరకలేదు. అయితే అధికారపక్షంమాత్రం ముందుగానే దాడుల సమాచారం లీక్ కావడంవల్ల అందరినీ తప్పించారని ఆరోపణలు చేసింది. ఏది ఏమైనా ఇమ్రాన్ ఉగ్రవాదులక ఆశ్రయం ఇచ్చారన్న వార్త ఇపుడు భారత్ లాంటి దేశాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా దొరికంది. ఇప్పటికే బెయిల్‌మీద ఉన్న ఇమ్రాన్ ఖాన్‌వచ్చేనెల 2వ తేదీ తర్వాత మరికొన్ని కేసుల్లో విచారణను ఎదుర్కొంటారని సమాచారం. ఇమ్రాన్ అరెస్టు సందర్భంగా పిటిఐ మద్దతుదారులు పాక్ చరిత్రలో మొట్టమొదటిసారి భారీ ఎత్తున అల్లర్లకు పాల్పడిన సంగతి తెలిసిందే. తమ నేత అరెస్టును నిరసిస్తూ ఏకంగా పాక్ సైనిక స్థావరాలపైనే దాడులకు దిగారు. రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయంపైనా దాడులుచేసారు. లాహోర్‌లోని ఒక సైనిక కమాండర్ ఇంటినిసైతం దగ్ధంచేసారు. ఈ ఘర్షణల్లో సుమారు పదిమందికిపైగ ఆమృతిచెందారు. అనేక వందలమంది గాయాలపాలయ్యారు. ఖాన్ పార్టీ నేతలు సుమారుగా 40 మంది తమ పార్టీ కార్యకర్తలు సెక్యూరిటీ సిబ్బందికాల్పుల్లో అమరులయ్యారని ఆరోపించింది. ఇపప్పటికే లాహోర్, రావల్పిండి, పంజాబ్‌ప్రావిన్స్ వంటి ప్రాంతాల్లో ఏడు వేలమందికిపైగా పిటిఐ కార్యకర్తలను అరెస్టులుచేసింది. వీరిలో నాలుగువేలమంది పంజాబ్‌ప్రాంతానికి చెందినవారే కావడం విశేషం. ఇమ్రాన్‌ఖాన్‌కు లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంనుంచి 14 మంది ఉగ్రవాదులుతప్పించుకోవాలని చూస్తుంటే వారిని అరెస్టుచేసామని ఆర్మీసైతం ప్రకటించింది. అమెరికా ఇతర విదేశీ కుట్రలసాయంతోనే తనప్రభుత్వాన్ని కూల్చివేతకు దేశంలోని విద్రోహులు కుట్రలుచేసారని ఆరోపిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఇపుటు తన ఇంట్లోనే ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారన్న పోలీసుల ఆరోపణలతో మరోసారి వార్తల్లోకి వచ్చారు. ఇప్పటికే ఒక్కొక్కటిగా కేసులు విచారణను ఎదుర్కొంటున్న ఇమ్రాన్‌పై నమోదయిన మొత్తం కేసులు విచారణ జరిగితే ఆయన జీవితకాలంకూడా సరిపోదన్నది నిర్వివాదాంశం.ఇమ్రాన్‌ప్రభుత్వ పతనానికి ప్రధానంగా రష్యా,చైనా, అప్ఘానిస్థాన్‌దేశాలపట్ల అనుసరించిన విదేశాంగ విధానాలేనని చెప్పక తప్పదు. ఆయన పదవీచ్యుతిని పక్కనపెడితే ఇపుడు ఆయనపై నమోదయిన కేసుల విచారణ ఇపుడు కీలకం కానున్నది. పాకిస్థాన్‌లో అత్యున్నతస్థాయి విచారణసంస్థ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో. ఇక్కడ కేసులునమోదయితే ఆ విచారణ ఏళ్లకొద్దీ కొనసాగుతుందన్నది నగ్నసత్యం. అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇపుడు ఇతర నేతల తరహాలోనే విదేశాల్లో తలదాచుకునేపరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లేందుకు ఆదేశ సుప్రీం కోర్టు ఎటూ ఆమోదించదు. కాబట్టి పాలకపక్షానికి ఇపుడు ఇమ్రాన్‌ను రాజకీయంగా పూర్తిగా అణిచివేసేందుకు ఇదే సరైన మార్గం అని ఎంచుకున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ కేసుల పరంపరను ఇపుడు ఇమ్రాన్ ఎలా ఎదుర్కొంటారన్నది కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



ఇమ్రాన్‌ఖాన్

# సాంకేతికతతోనే దేశాభివృద్ధి సాధ్యం!

**డా.శెట్టెం అంజనేయులు**

బండి చక్రం నుండి ఇంటర్నెట్ వరకు ప్రతి ఆవిష్కరణ మానవ చరిత్రలో ఒక విప్లవాన్ని సృష్టించి, అతని సుఖవంతమైన జీవనానికి సేవకుడిగా రూపాంతరం చెందింది.నూటనలభై రెండు కోట్ల పైచిలుకు జనావళికి ఆవాసమైన భారతావని ఆది నుంచి నవ ఆవిష్కరణల అమృత భాండాగారమే. చరిత్ర పూర్వం నుంచి ప్రపంచం నలు చెరుగుల జిజ్ఞాసకలిగిన ఎందరినో జ్ఞాన సముపార్జనకు సూదింటి రాయిలా ఆకర్షించి సమస్త శాస్త్ర పండితులుగా సృజన శిలురుగా తీర్చిదిద్దిన జ్ఞానదాత, విశ్వగురువు మన పుణ్యభూమి. నేటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ భారత్ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. నాలుగో పారిశ్రామిక విప్లవ వీచికాలైన కృత్రిమమేధా, ఇంటర్నెట్ ఆఫ్‌థింగ్స్, రోబోటిక్స్, నానోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, స్వయం చాలిత మోటార్ వాహనాలు, వినియోగంలో మన శాస్త్ర,సాంకేతిక నిపుణులు ప్రపంచం అబ్బురపడేలా తమ మేధస్సును చాటుకుంటున్నారు. పరిశోధనలతో ఆయారంగాల్లో తమదైన పరిష్కారాలు ఆవిష్కరిస్తూ అభివృద్ధి చెందిన దేశాలకు సైతం స్ఫూర్తిదాయకంగా భారత్ నిలుస్తున్నది. అయితే నేటికీ మనదేశంలో గ్రామీణ పేద, మధ్యతరగతి ప్రజలకు నవీన ఆవిష్కరణ ఫలాలు అందక మూఢనమ్మకాలు, సాంప్రదాయాల ముసుగులో మగ్గిపోతున్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్, స్వామినాథన్ చెప్పినట్లు చేరవలసిన వారికి చేరనప్పుడు శాస్త్ర పరిశోధనలు కొరకాకుండా పోతాయి. అందుకే దేశం నుండి పేదరికాన్ని పారదోలి ఆరోగ్యకరమైన జ్ఞానాధార భారతావని పునర్నిర్మాణానికి నవీన సాంకేతికత ఫలాలను సమాజంలో అట్టడుగు ప్రజానీకానికి అందేటట్లు చేయాలి. అందుకుగాను దేశంలోని వ్యవసాయం, వాహనవైద్యం, విద్యవంటి రంగాలను శీఘ్రగతిన సాంకేతీకరించాలి. ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారత్‌లో వ్యవసాయం ఎంతో ప్రగతి సాధించింది. హారిత విప్లవంతో మిగులు ధాన్యాలను పండించగలుగుతున్నాం. అనుబంధ రంగాలైన పాడి,పౌల్ట్రీ, మత్స్య పరిశ్రమలలో స్వాలంబన సాధించాం.దీనికి కారణం ఎల్లలెరుగని సాంకేతికతను ఒడిసిపట్టినందువల్లే.అయినా సగటు రైతుల సంక్షోభం అలాగే ఉంటుంది.కరవులు, అకాల వర్షాలు,కుండపోత వానలు, ఎన్ని మందులకు లొంగని తెగుళ్లు,వంటివి మిరప, వరి, అరటి, మామిడి రైతులకు ప్రతియేడు కన్నీరే మిగులుస్తున్నాయి.దీనితో సాగుదారులు వ్యవసాయాన్ని వదిలి మరోరంగంలో స్థిరపడుతున్నారు. ఏళ్లతరబడి రసాయన ఎరువులు ముమ్మరంగా వాడడం వల్ల పొలాలు ఏటికేడు నిస్సారమవుతున్నాయి. నీటిలోని క్లోరైడ్ భూమిపైకి అధికంగా చేరడం మూలాన పంట భూములు, చౌడు భూములుగామారుతున్నాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి లెక్కల ప్రకారం దేశంలో 1.73 కోట్ల ఎకరాల్లో చౌడు భూములు విస్తరిస్తే మన రాష్ట్రంలో పదిలక్షల ఎకరాల్లో విస్తరించాయి. ఇటువంటి భూములలో సాగు ఏమాత్రం గిట్టుబాటు కాదు. ఎంతటి జ్ఞాన సంపన్నుడైన మనిషి ఒక అంగుళంభూమిని కూడా సృష్టించలేడు. ఉన్న భూమిని పంటలు పండే నేలగా మార్చుకొని జీవించాలి. అందుకు తక్కువ నీటితో పండే వంగడా లను సృష్టించుకోవాలి. చీడపీడలకు తట్టుకొని అధిక దిగుబడినిచ్చే పర్యావరణహిత జన్యుమార్పిడి పంటలను ప్రోత్సహించాలి.అధిక ఉష్ణోగ్రతకు అధిక వర్షాలకు కూడా తట్టుకొని పండే వంగడాలను సృష్టించి త్వరితగతిన ప్రయోగశాల నుండి పొలానికిఅందించాలి. మనదేశానికిరైతు భద్రతే ఆహార భద్రత. తద్వారా దేశ ఆర్థిక భద్రత పరిపుష్టి అవుతుంది. 2015 నాటి పారిస్ వాతావరణ ఒప్పందం (కాప్-21) మొదలు 2022 షర్మ్-ఏల్-షేక్ (కాప్- 27)ఒప్పందంవరకు ప్రపంచ దేశాలు అనేక తీర్మానాలు చేశాయి. అందులో ముఖ్యమైనది భూ వాతావరణ ఉష్ణోగ్రత పెరుగుదలను పారిశ్రామిక విప్లవం ముందున్న దాని కన్నా1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మించకుండా నియంత్రించాలి. ఇందుకు 2070 నాటికి భారత్ కార్బన్ ఉద్గారాలను నికర శూన్యస్థాయికి చేర్చాలి. ఈ లక్ష్యాన్ని అందుకోవడానికి 2025 నాటికి ఎలక్ట్రికల్ వాహనాల మార్కెట్ వాటా ఐదు శాతం,2030 నాటికి 30శాతం పెంచాలి. దీనికి దేశ రవాణారంగాన్ని క్రమేపి ఈ -మొబిలిటీకి మార్చాలి. సాంప్ర దాయ ఇంధనాలతో నడిచే వాహనాల స్థానే ఎలక్ట్రికల్ కార్లు, బస్సులు, ట్రక్కులు లారీలను



ప్రవేశపెట్టాలి. ఇది అంత సులభం కాదు. కారణం మామూలు డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరల కన్నా వీటిధర 80 శాతం అధికం. ఛార్జింగ్ సమస్యలు మైలేజీ పరమైన ఆందోళనలు సరేసరి. బ్యాటరీల దిగుమతి చేసుకోవడం కొనసాగినంత కాలం వాహనాల ధర అధికస్థాయి లోనే ఉంటాయి. బ్యాటరీలు దేశీయంగా తయారీకి అవసరమైన సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రభావశీలంగా ఎదగకపోతే పెట్రో లియం దిగుమతులతో భవిష్యత్తులో ద్రవ్యోల్బణం పెరుగుదల ఊహించని రీతిగా ఉండవచ్చు. మనదేశం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరోగ్యరంగంలో కోట్లపెట్టుబడులు పెట్టి సామాన్యులకు సైతం మంచి వైద్యం అందించడంలో ఎంతో విజయం సాధిం చింది. అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చినప్పుడు మెడికల్ టెక్నాలజీ, వైద్యపరికరాలలో స్వాలంబన విషయంలో మనమెంతో వెనుకబడిపోయాం. సింగపూర్, జపాన్, జర్మనీ వంటి దేశాలలో కృత్రిమ మేధా, రోబోటిక్స్‌ను ఉపయోగించి సంక్లిష్ట శాస్త్రచికిత్సలు చేస్తుంటే దేశంలో గ్రామీణ, పేద,మధ్యతరగతి ప్రజలకు రోగనిర్ధారణ పరీక్షలకై వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రైవేట్ వైద్యశాలలను పోషిస్తున్నారు. దీనికి కారణంగా వ్యవస్థీకృత వైఫల్యమే. ఆధునిక సాంకేతికతతో ఈ వైఫల్యాలను అధిగమించవచ్చు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రతివైద్య పరికరానికి ఒక గుర్తింపు నెంబరుతోపాటు బార్కోడుతో ట్యాగ్ చేయాలి.ఆస్పత్రులలోని పరికరాలన్నింటిని క్రిటికల్, నాన్ క్రిటికల్‌గా రెండు విభాగాలుగా చేయాలి. క్రిటికల్ పరికరాలను 24 గంటల్లో నాన్ క్రిటికల్ పరికరాలను ఏడు రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేయాల్సిందిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఖరారు చేయాలి. వైద్యపరికరాల నిర్వహణకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి డాష్ బోర్డును ఏర్పాటు చేయాలి. యాప్‌లో ప్రతి ఆస్పత్రికి ఒక లాగిన్ కేటా యించాలి. దేశం ఎదుర్కొనే మరో సంక్షోభం అడవుల విస్తీర్ణం తరిగిపోవడం. భారత అటవీసర్వే నివేదిక 2021 ప్రకారం దేశం అడవుల విస్తీర్ణం 80.9 మిలియన్ హెక్టార్లు. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 24.62శాతం మాత్రమే. అడవులు అంతరించిపోవడా నికి ప్రధానకారణం కార్చిచ్చులు. వాతావరణంలో మార్పుల మూలంగా అడవుల్లో కార్చిచ్చులు ఏర్పడి లక్షల ఎకరాల అడవిని ప్రపంచవ్యాప్తంగా దహించివేస్తున్నాయి. మంటలు ఆర్పడం అంత సులభం కాకపోవచ్చు. అయినప్పటికీ ప్రాథమిక స్థాయిలో సాంకేతికత, కనెక్టివిటీతో మంటలను నియంత్రించవచ్చు. ఇలా ఎన్నిస్థానిక, జాతీయ సంక్షోభాలనైనా సాంకేతికత అనుసంధానంతో పరిష్కరించవచ్చు. అందుకు కావలసినది నిపుణులైన శ్రామికశక్తి నాణ్యమైన ఆధునిక సాంకేతికపరికరాలు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో శ్రామిక శక్తివాటా 68 శాతం. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి దేశాలతోపోలిస్తే మనదేశ శ్రామిక శక్తి అగ్రస్థానంలో ఉంది. అయితే నిపుణులైన కార్మికులు మూడుశాతం మాత్రమే. ఒక యేడాదిలో వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసుకుని కళాశాల ఉంచి బయటపడుతున్న వారి సంఖ్య సుమారు 2.5 కోట్లమంది.ఇందులో 70వేల మంది మాత్రమే ఉద్యోగాలు లభించి జీవితంలో స్థిరపడుతున్నారు. మిగిలిన 1.8 కోట్ల మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఇలా ప్రతి సంవత్సరం నిరుద్యోగలు సంఖ్య పెరుగుతూపోతే సహజవనరులపై ఒత్తిడి పెరిగి జనాభా విపత్తుగా మారుతుంది. ఇటువంటి పరిస్థితి రాకుండా ప్రాథమిక పాఠశాల నుంచి ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నైపుణ్యాలు అందించగల పాఠ్య ప్రణాళికను రూపొందించాలి. మాధ్యమికస్థాయి నుంచి పాఠశాలలు పరిశ్రమల మధ్యసమన్వయం పెరిగి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ఇచ్చి పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందచేయాలి. ఉన్నత విద్యాసంస్థలలో ఇన్నోవేషన్ లాబ్స్‌సంఖ్య భారీగా పెరగాలి.5జి టెక్నాలజీ సేవలు దేశ ప్రజలకు అందుబాటులోకివచ్చిన తర్వాత కూడా ప్రభుత్వపాఠశాలల్లో సుద్దముక్క, నల్లబల్ల విద్యాబోధన స్థానంలో ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డర్స్ టీచింగ్ రావాలి. మార్కులు,ర్యాంకులు చట్రంలో ఇరుక్కుపోయిన మనవిద్యావ్యవస్థలో విద్యార్థులు నవతరం వైజ్ఞానం స్పృహను పెంపొందించే శిష్ట గురువులను ప్రభుత్వం నియమించాలి.విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని సృజనాత్మకతను పెంచి నైపుణ్యాలను నేర్పించే పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలి.దేశానికి మొత్తంజనాభాలో 20సంవత్సరాలు నిండిన వారు 42 శాతానికపైగా ఉన్నారు. వీరందరికీ అవసరమైన నైపుణ్యాలను నేర్పికార్మిక శక్తిగా తీర్చిదిద్దే బాధ్యత జాతీయనైపుణ్య అభివృద్ధిసంస్థ తీసుకోవాలి.అప్పుడే భారత యువత సాంకేతిక విజ్ఞాన రంగంలోనవీన విప్లవం సృష్టిస్తుంది. ●



## తొలి కేబినెట్‌లోనే ఎన్నికల ఐదు హామీల అమలుకు సంతకం

### ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చవుతుందన్న సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, మే 20:** ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన కర్ణాటక మంత్రివర్గం మొదటి సమావేశం లోనే ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల అమలుకు నిర్ణయించారు. ఎన్నికల్లో ఐదు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటి అమలుకు ఏటా 50 వేల కోట్లురూపాయలు ఖర్చవుతాయని ఇప్పటికే అం చనాలు వెలువడ్డాయి. ప్రమాణస్వీకారం అనంతరం జరిగిన మొదటి కేబినెట్‌సమావేశంలోనే హామీల అమలుకు శ్రీకారంచుట్టారు. గృహజ్యోతిపథకం కింద 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. ఈ ఖర్చు సాలీనా 1200 కోట్లు వరకూ ఉంటుందని అంచనా. హామీల అమలుకు అయ్యే 50వేల కోట్లు ఖర్చు ప్రభుత్వానికి పెద్ద భారం కాదని అన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ గృహలక్ష్మిపథకం కింద మహిళలకు రెండువేల రూపాయలు ఇవ్వనున్నారు. అలాగే నిరుద్యోగ పట్ట భద్రులకు నెలకు 3వేల రూపాయలు రెండేళ్లపాటు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. ఇక కర్ణాటక బస్సుల్లో మహిళలకు ఉచితప్రయాణం ఉంటుంది. ఉచితప్రయాణంకోసం పాసులు జారీచేస్తామని ప్ర కటించారు. ఈస్కీం కేవలం కన్నడిగులకు మాత్ర మేనని, బయటి వ్యక్తులకు కాదని తేల్చారు. బడ్జెట్ భారం ఎంతయినప్పటికీ ఈస్కీంను అమలు చేస్తామని ప్రకటించారు. స్కీంలవారీగా జరిగే మొత్తం ఖర్చు వివరాలను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి ప్రకటిస్తామని సిఎం సిద్ద రామయ్య తెలిపారు. నిరుద్యోగ యువత అంటే ఏ కేటగిరీ కిందకు వస్తారు. వీరికి ఏపథకం కింద వీరికి లబ్ధిచేకూర్చడం అన్నది కూడా నిర్ణయిస్తామని సిఎం వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు తొలిమూడు రోజులు పాటు జరుగుతాయని, సోమవారం నుంచి బుధవారం వరకూ జరుగుతాయని అత్యంత సీని యర్ ఎమ్మెల్యే ఆర్‌వి దేశ్‌పాండేను ప్రొటెమ్ స్పీకర్‌గా నిర్ణయించామని, ఆయనే ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లోనే అసెంబ్లీ స్పీకర్‌ను కూడా ఎన్ను కోవడం జరుగుతుందన్నారు.

# కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్

### సిఎంగా సిద్ధరామయ్య, డిప్యూటీగా డికె శివకుమార్‌లు ప్రమాణం, వారితోపాటే మరో ఎనిమిది మంది మంత్రులు కూడా...

**బెంగళూరు, మే 20:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 24వ ముఖ్యమంత్రిగా సీని యర్‌నేత సిద్దరామయ్య శనివారం ప్రమాణస్వీకారం చేసారు. ఆయనతోపాటే ఉపముఖ్యమంత్రిగా డికెశివకుమార్ ప్రమాణంచేసారు. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ వీరిచేత ప్రమాణంచేయించారు. నగరంలోని కంఠీరవ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో సహా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విపక్షనేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రమాణస్వీకారానికి ముందు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్, ప్రియాంక గాంధీలకు శివకుమార్ స్వయంగా సాదర స్వాగతం పలికారు. దగ్గరుండి వారిని వేదికవద్దకు తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘ తర్జనభర్జనల తర్వాత శివకుమార్‌ను హైక మాండ్ ఒప్పించి డిప్యూటీ సిఎం పదవికి ఖరారు చేసింది. పార్టీప్రయోజనాలదృష్ట్యా తలవంచుతానని, పార్లమెంటు ఎన్నికలు ముందున్నందున తగ్గాల్సి వచ్చిందని శివకుమార్ ఇప్పటికే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఆయన కోరుకున్న మంత్రిపదవి బెర్త్‌లను ఆయనకు కేటాయించడంతోపాటు ఆయన అను యాయులకుసైతం మంత్రివర్గంలో సీట్లకేటాయింపు ఉంటుందని ఆయన చేసిన డిమాండ్‌కు హైకమాండ్ అంగీకరించింది. ఇందులోభాగంగానే ఇపుడు ప్రమాణ స్వీకారోత్సవంలో వీరిద్దరితోపాటు మరో ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మాజీ ఉపముఖ్యమంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు జి.పరమేశ్వర, కెహెచ్ మునియప్ప, కెజె జార్జ్, ఎంబి పాటిల్ సతీష్ జర్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, రామలింగారెడ్డి, బిజెడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ లతో గవర్నర్ గెహ్లోత్ ప్రమాణస్వీకారం చేయిం చారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేకు కేబినెట్‌లో చోటు లభించింది. అన్ని సామాజికవర్గాలకు కేబినెట్‌లో సమతూకం పాటించేలా కేబినెట్‌లో మంత్రిపదవులు కేటాయిం చినట్లు పార్టీ ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నిర్ణీత 12.30గంటలకే ప్రమాణస్వీకారం ప్రారం భించారు. నేతలిద్దరు వేదికపై కనిపించగానే అభి మానులు, మద్దతుదారులు భారీఎత్తున నినాదాలు చేసి చప్పట్లు చరిచారు. అదేవిధంగా ప్రియాంక, రాహుల్‌గాంధీలకూడా వేదికపైకి రాగానే అభిమా నుల్లో సంతోషం అవధులు దాటింది. ముందు సిఎంగా సిద్దరామయ్య ప్రమాణస్వీకారం పూర్తికాగానే గవర్నర్ డిప్యూటీసిఎంగా డికెశివకుమార్‌చేత ప్రమా ణం చేయించారు. ఆతర్వాత వెంటనే శివకుమార్ రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలకు నమస్కారం చేసారు. ఎనిమిదిమంది మంత్రుల్లో పరమేశ్వర రాజ్యాంగంపైప్రమాణంచేయగా, సతీష్ జర్కిహోళి బుద్ధ, బసవన్న, అంబేద్కర్‌ల పేర్లను చెపుతూ ప్రమాణంచేసారు. ఇతర మంత్రులు ముని యప్ప, జార్జ్, పాటిల్, ప్రియాంక ఖర్గేలు భగవంతుని పేర్లనుఉదహరిస్తూ ప్రమాణంచేసారు. మాజీ మంత్రి రామలింగారెడ్డి ప్రమాణస్వీకారంలో ఎవరిపేరును ఉదహరించలేదు. బిజెడ్ జమీర్ అహ్మద్ ఖాన్ మాత్రం తనతల్లి,అల్లాహ్‌పేరులు చెపుతూ ప్రమాణం చేసారు. వీరందరిచేత ప్రమాణాలు ఒక్కొక్కరికి నిమి షంవ్యవధిలో ఎక్కువసమయం తీసుకోలేదు. మొత్తం ప్రమాణస్వీకారకార్యక్రమం 32నిమిషాల్లోనే ముగి సింది. 12.30గంటలకు ప్రారంభం అయింది.





**ప్రముఖులందరికి వివిఐపి గ్యాలరీ:** తమిళనాడు ఎంఎన్‌ఎం అధినేత, ప్రముఖ నటుడు కమల్‌హాసన్; శివరాజ్‌కుమార్,భావన, సాధుకోకిలా, దునియా విజయ్‌లు వంటి చిత్రసీమ ప్రముఖులు వేదికపైకి వచ్చారు వీరందరికీ వివిఐపి విభాగంలో సీట్లకేటాయిం చారు. వీరిని ప్రత్యేక భద్రతా సిబ్బంది వెంట తోడ్కొని వెళ్లారు.

**ముఖ్యమంత్రులు, మాజీ సిఎంలు హాజరు:** కాగా ప్రమాణ స్వీకారోత్సవానికి తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బీహార్‌సిఎం నితీష్‌కుమార్, జార్ఖండ్‌సిఎం హేమంత్‌సోరెన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్, బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌లు హాజరు అయ్యారు. తృణమూల్‌కాంగ్రెస్ తరఫున ఎంపి కాకోలిఘోష్ దస్తిదార్, మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ, ఫరూక్ అబ్దుల్లాలు కూడా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 779, మృతులు 3

### దేశంలో మొత్తం బాధితులు 4,49,85,705

**ప్రభవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 779 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,85,705 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,45,206 మంది కోలుకోగా 8675మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,824చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాలరేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,68,737కి చేరగా,80,19,669మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,04,743కి చేరింది.అందులో 68,29,802మంది కోలు కున్నారు. 71,913మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,040కి చేరింది.అందులో 40,47,459మంది కోలుకు న్నారు. 40,353మంది మరణించారు. తమిళనాడు లో కరోనాబాధితులసంఖ్య 36,10,381కి చేరింది. అందులో 35,72,160మంది కోలుకున్నారు. 38,078మంది మరణించారు.



## 68.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 68.77 లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, మే 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మొత్తం 68.87 కోట్లమందికికరోనాసోకి 68.77 లక్షలమంది చనిపో యారు. మరో 38,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.57 లక్షలమందిచనిపోయారు. మరో 5868 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.81 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.32 లక్షలమంది చని పోయారు. మరో 6298 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.23కోట్లకుపైగా ఉండగా మరో 25.19 లక్షలమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,630 మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది.రికవరీలు 20.09కోట్లకుపైగా నమో దుకాగా మరో 1.47కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా ఉంటే వారిలో 13.55 లక్షల మంది చనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవ రీలు 6.64కోట్లకుపైగా నమోదు కాగా మరో 8,57,179మందిపరిస్థితి ఆందోళనకరంగా మా రింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచని పోయారు. రికవరీలు 1.21 కోట్కలకుపైగా నమోద య్యాయి. మరో4,79,261 మందిపరిస్థితి ఆందో ళనకరంగా ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.43 కోట్ల కుపైగా బాధితులుంటే వారిలో 27,779 మంది చని పోయారు.రికవరీలు 1.41కోట్లకుపైగానమోదు కాగా మరో1,43,857మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆదేశాలు బులిటెన్లు విడుదల చేసాయి.

## ఢిల్లీ సిక్కుదాడుల కేసు: మాజీ మంత్రి జగదీష్ టైట్లర్‌పై సిబిఐ ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధానిలో 1984లో జరిగిన సిక్కులపై దాడుల సంఘటనకు సంబం ధించి మూడు హత్యలకేసుల్లో మాజీ మంత్రి కాంగ్రెస్‌నాయకుడు జగదీష్ టైట్లార్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ నిందితుడిగా చేర్చింది. ఈమేరకు సిబిఐ ఛార్జిషీట్‌ను కూడా దాఖలుచేసింది. ఢిల్లీలోని పుల్ బాంగాష్ ప్రాంతంలో జరిగిన అల్లర్లలో ముగ్గురు హత్యలకు టైట్లర్‌కు సంబంధం ఉందని సిబిఐ వెల్లడించింది. రౌస్ అవెన్యూ జిల్లాకోర్టులో మాజీ ఎంపి కూడా అయిన టైట్లర్‌పై ఛార్జిషీటు దాఖలుచేసినట్లు వెల్లడించింది. ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలోజరిగిన అల్లర్లకు సంబంధించిన కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. 2005 నవంబరు 25వ తేదీ సిబిఐ కేసునమోదుచేఇసంది. గురుద్వారా పుల్‌బంగాష్ ప్రాంతంలో జరిగింది. ఆజాద్‌మార్కెట్, బారా హిందూరావ్ ప్రాంతాల్లో మార్కెట్లను దగ్ధంచేసారు. సర్దార్‌ఠాకూర్‌సింగ్, బాదల్‌సింగ్ గురుచరణ్



సింగ్‌లను సజీవదహనం చేసారు. 1984 నవంబరు ఒకటవ తేదీ ఈ సంఘటన జరిగిందని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. జస్టిస్ నానావతి కమిషన్ విచారణకు 2000వ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. 1984 సిక్కు దాడులకు సంబం ధించిన కేసు తదనంతరం సిబిఐ దర్యాప్తు చేప ట్టింది. కమిషన్ నివేదికను పరిగణనలోనికి తీసు కున్న కేంద్రం సిబిఐకి అప్పగించడంతో మాజీ ఎంపి, మరికొందరు కాంగ్రెస్‌నేతలపై కేసులు నమోదు చేసి ఛార్జిషీటును దాఖలుచేసింది

## వేసవి రద్దీకోసం రైల్వేల్లో 380 ప్రత్యేకరైళ్లు

**న్యూఢిల్లీ, మే 20:** వేసవి తాకిడిని తట్టుకునేందుకువీలుగా రైల్వేశాఖ మొత్తం 380 ప్రత్యేరైళ్లను నడుపు తున్నట్లు ప్రకటించింది. పాట్నా, ఢిల్లీ, విశాఖపట్టణం, ముంబై వంటి ప్రధాన నగరాలకు 6369 ట్రిప్పులతో ఈ రైళ్లు నడుస్తాయి. గత ఏడాది వేసవిలో 348 ప్రత్యేకరైళ్లతో 4599 ట్రిప్పులు నడిపామని, ఈ ఏడాది అదనంగా 1779 ట్రిప్పులు ఎక్కువ నడిపేందుకు నిర్ణయించింది. గత వేసవిలో ఒక్కోరైలుకు సగటున 13.2 ట్రిప్పులు కేటాయించగా ఈ ఏడాది ఆసంఖ్య 16.8గా ఉంటుందని రైల్వే అధికారులు తెలిపారు. పాట్నా సికింద్రాబాద్, పాట్నా,యశ్వంతపూర్, బరౌనీ ముజఫరాపూర్, ఢిల్లీ,పాట్నా ఢిల్లీకత్రా, చండీఘడ్ గోరఖ్ పూర్, ఆనంద్‌విహార్, పాట్నా, విశాఖపట్నంటంపూరీ హైరా, ముంబయి పాట్నా, ముంబయి గోరక్‌పూర్ నగరాలమధ్య ఈ వేసవి రైళ్లు నడుస్తాయని రైల్వేశాఖప్రకటించింది. కాగా దక్షిణమధ్యరైల్వే 784 ట్రిప్పులు నడుపుతోంది.వాయవ్యరైల్వే 400ట్రిప్పులు నడుపుతోంది.తూర్పుసెంట్రల్‌రైల్వే 380 ట్రిప్పులునడుపుతోంది. ఉత్తరరైల్వేకూడా ఈ ఏడాది 324 ట్రిప్పులు నడిపేందుకునిర్ణయించినట్లు రైల్వేశాఖ వెల్లడించింది.

### ఇమ్రాన్ మద్దతుదారులు 120 మందిని

# తక్షణమే విడుదల చేయాలి: పాకిస్థాన్ కోర్టు ఆదేశం

**లాహోర్, మే 20:** 120 మందికిపైగా పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులను విడుదల చేయాలని ప్రభుత్వానికి శనివారం పాక్ లోని ఓ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 9న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుకు నిరసనగా దేశవ్యాప్తంగా చెలరేగిన హింసలో భాగంగా పంజాబ్ ప్రావిన్స్‌లో వీరిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్న సంగతి విదితమే. ఇమ్రాన్‌ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్ (పిటిఐ)కి చెందిన 123 మంది పార్టీ కార్యకర్తలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లాహోర్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వారిని విడుదల చేయాలని కోరుతూ పిటిఐ పార్టీ నాయకుడు ఫారుఖ్‌హబీబ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన లాహోర్ హైకోర్టులోని జస్టిస్ అన్వరుల్ హక్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఫైసలాబాద్‌లో అరెస్టు చేసిన పార్టీ కార్యక ర్తలు ప్రస్తుతం పంజాబ్‌లోని వివిధ జైళ్లలో నిర్బం ధంలో ఉన్నారు. ఈ నెల 9న ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టుకు హాజరైన మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కోర్టు ప్రాంగణంలోనే పారామిలిటరీ పాకిస్థాన్ రేంజర్స్ అరెస్టు చేసిన తర్వాత దేశవ్యాప్తంగా అశాంతి చెలరేగింది. పాకి స్థాన్ చరిత్రలోనే మొదటిసారిగా ఆందోళనకారులు రావల్పిండిలోని సైనిక ప్రధానకార్యాలయంలో దాడికి దిగడమేకాకుండా లాహోర్‌లోని కార్ప్స్ కమాండర్స్ హౌస్ (జిన్నా హౌస్)ను దగ్ధంచేశారు. ఇదిలా ఉం డగా.. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటన ల్లో పిటిఐ కార్యకర్తలు పది మంది మృతి చెందారని పోలీసులు చెబుతుండగా, భద్రతా దళాల కాల్పుల్లో తమ పార్టీకార్యకర్తలు 40మంది ప్రాణాలు పోగొట్టు కున్నారని పిటిఐ పేర్కొన్నది. ఈ నెల 15న దేశం లోని సైనిక స్థావరాలు, పౌరుల ఆవాసాలపై దాడు లు చేసిన, కాల్పులు జరిపిన వారిని దేశంలోని చట్టాల మేరకు కోర్టు ముందు నిలిపి న్యాయం చేస్తా మని సైనిక ఉన్నతాధికారులు ప్రతిజ్ఞ చేశారు. దేశ వ్యాప్తంగా ఏడువేల మందికిపైగా ఇమ్రాన్‌ఖాన్ పార్టీ కార్యకర్తలను పోలీసులు, వివిధ చట్టబద్ధమైన సం స్థలు అరెస్టు చేయగా వీరిలో నాలుగువేల మందిని ఒక్క పంజాబ్‌లోనే అరెస్టు చేశారు. ఈ నెల 9న దేశ వ్యాప్తంగా చెలరేగిన హింసకు సంబంధించి దాదాపు 138 కేసుల్లో 500 మంది మహిళా కార్యకర్తల కోసం పోలీసులు గాలిస్తున్నారని పంజాబ్ తాత్కాలిక ముఖ్యమంత్రి మోహ్‌సిన్ నఖ్వీ తెలిపారు. అయితే పిటిఐకి చెందిన మహిళా కార్యకర్తలను పురుష పోలీసు అధికారులు అరెస్టు చేయకూడదని ఆదేశాలు



జారీ చేశామని, ఏదిఏమైనా దేశ సైనిక స్థావరాలపై దాడికి పాల్పడి, హింసాకాండకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి చట్టం ముందు నిలపాల్సిన అవసరం ఉందని నఖ్వీ ఓ ప్రకటనలో నొక్కి చెప్పారు. హిం సాకాండ సందర్భంగా అరెస్టు చేసిన దాదాపు నాలుగువేలకుపైగా ఆందోళనకారులను విచారణ చేసే సందర్భంలో వారి హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు హ్యుమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యు) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను పాకిస్థాన్ అధికారులు ఏకపక్షంగా అరెస్టు చేయడానికి ముగింపు పలకాలని హెచ్‌ఆర్‌డబ్ల్యు అసోసియేట్ ఆసియా డైరెక్టర్ పాట్రీసియా గాస్‌మాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు ఉగ్ర కేసుల్లో ఇమ్రాన్‌ఖాన్‌కు జూన్ 2 వరకు బెయిల్‌ను ఉగ్ర వ్యతిరేక కోర్టు శుక్రవారం ఆమోదించింది.

### అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సహా

# 500 మంది అమెరికన్లపై రష్యా నిషేధం



**మాస్కో, మే 20:** ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగిస్తున్న రష్యాపై మరింతగా ఆంక్షల చట్రం బిగించాలని పశ్చిమదేశాలునిర్ణయించాయి. దీనిపై స్పందించిన రష్యా ప్రతిచర్యలకు పూనుకుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రముఖ కమెడియన్ స్టీఫెన్‌కోల్‌బెర్గ్‌సహా 500 మంది అమెరికన్లు తమదేశంలోకి అడుగుపెట్టకుండా రష్యా నిషేధం విధించింది. రష్యా విదేశాంగశాఖ ఈ జాబితానుప్రకటించింది. 45 మంది అమెరికా చట్ట సభల సభ్యులు, మాజీ రాయబారులు ఈజాబితాలో ఉన్నారు. వ్యక్తులపరంగా ఏఏ కారణాలతో వీరిపై నిషేధం విధించారన్న అంశాన్ని మాస్కో విదే శాంగశాఖ వెల్లడించలేదు. అయితే రష్యాపై వ్యతిరే కతను వ్యాప్తిచేయడం, ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరాచేయడం వంటి కారణాలతో ఈనిషేధం అమలుచేసినట్లు ప్రకటించింది. ఈ ఆంక్షలతోపాటు రష్యా చెరలో ఉన్న వాల్‌స్ట్రీట్ జర్నల్ ఇవాన్ గెర్ షోవిచ్‌కు కాన్సులర్ యాక్సెస్ ఇవ్వాలని అమెరికా చేసిన అభ్యర్థనను కూడా రష్యా తిరస్కరించింది. గతనెల రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ అమెరికా పర్యటనకువెళ్లగా ఆపర్యటనను కవర్‌చేసేం దుకు రష్యన్ జర్నలిస్టులకు అగ్రరాజ్యం వీసాలను తిరస్కరించింది. ఆచర్యకు ప్రతిస్పందనగానే వాన్‌కు కాన్సులర్ యాక్సెస్‌ను తిరస్కరించినట్లు మాస్కో వెల్లడించింది. గూఢచర్యం కేసులో ఇవాన్‌ను ఈ ఏడాది మార్చిలో రష్యా పోలీసులు అరెస్టుచేసారు. రష్యాపై ఇప్పటికే విధించినవాటికి అదనంగా మరిన్ని నిషేధాజ్ఞలు అమల్లోకి తీసుకురావాలని పశ్చిమ దేశాలు నిర్ణయించాయి. తాజాగా జపాన్‌లో జరుగు తున్న శక్తివంతమైన జి7 దేశాల సదస్సులో దీనిపై తీర్మానం తీసుకురానున్నాయి. తాజా ఆంక్షల్లో భాగంగా రష్యాకు చెందిన దాదాపు 70 కంపెనీలపై అమెరికా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. జి7 లోని ఇతర సభ్యదేశాలు కూడా అదేబాటలో నడవ నున్నట్లు అమెరికాకు చెందిన ఒక అధికారి చెప్పారు. రష్యాను మరింతగా ఏకాకిని చేయడమే తమ లక్ష్య మని వెల్లడించారు. ఈక్రమంలోనే మాస్కో ఇలాంటి ప్రతిచర్యలకు దిగిందని తెలుస్తోంది.

## రెండువేల నోట్ల ఉపసంహారణ వెంటనే రాజస్థాన్ సెక్రటేరియట్‌లో రూ.2.31 కోట్ల నగదు వెలికితీత

**జైపూర్, మే 20:** దేశంలో చెలామణిలో ఉన్న రెండువేల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కీలకప్రకటన చేసిన మరుసటిరోజే రాజస్థాన్‌లోని ఒక ప్రభుత్వ కార్యాలయంలో పెద్ద ఎత్తున నోట్లకట్టలు బయటపడి కలకలంరేపాయి. రాష్ట్రరాజధాని జైపూర్‌లోని ఇయోజనాభవన్ బేస్‌మెంట్‌లో లెక్కల్లోకిరాని రూ.2.31 కోట్ల నగదు, కిలో బంగారాన్ని అధికారులు గుర్తించారు. సెల్లార్ లోని తాళం వేసిన ఓ అల్మారాలో ఈసొమ్ము బయటపడింది. ఈ యోజనాభవన్‌లో ఐటివిభాగం, జన్ ఆధార్ వంటి ఆఫీసులున్నాయి. ఈ భవనం బేస్‌మెంట్‌లో కొన్ని అల్మారాలు ఉండగా వాటిని చాలా నెలలుగా ఉపయోగించడంలేదు. దీనితో తాళాలు వేసిఉంచారు. శుక్రవారం ఏదో అవసరం కోసం ఈ అల్మారాలను తెరిస్తే అందులో ఒకట్రాలీ



సూట్‌కేస్ కనిపించింది. ఈ సూట్‌కేస్‌ను తెరిచి చూడగా పెద్ద మొత్తంలో నగదు, బంగారం ఉన్నాయి. దీనితో ఐటి శాఖ అదనపు డైరెక్టర్ మహేశ్‌గుప్తా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు దర్యాప్తుచేపట్టారు. ఆ సూట్‌కేసులో మొత్తం 2.31 కోట్లవిలువైన రు.2వేలునోట్లు, రూ.500 నోట్లను గుర్తించారు. దీనితోపాటు కిలో బంగారు బిస్కెట్లు ఉన్నట్లు పోలీసులుతెలిపారు. ఈ ఘటన గురించి తెలియగానే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌కు అధికా రులు సమాచారం ఇచ్చారు.రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డిజిపి, జైపూర్ కమిషనర్ హుటాహుటిన రాత్రి మీడియా సమావేశంనిర్వహించారు. డబ్బు, బం గారంతోపాటు కొన్ని ఫైళ్లు కూడా అందులో ఉన్నాయి. వాటిని డిజిటలైజ్‌చేసాం. తాళాలువేసిన మరో రెండు కప్‌బోర్డులను కూడా తెరిచాం. ఈ బేస్‌మెంట్‌ను ఎక్కువగా ఆధార్ విభాగంసిబ్బంది వినియోగిస్తారని,ఏడుగురు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని సిసిటివి ఫుటేజ్‌కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సొమ్ము ఎవరిది, ఎక్కడి నుంచి వచ్చింది త్వరలోనే వెలికితీస్తామని జైపూర్ కమిషనర్ ఆనంద్ శ్రీవాస్తవ తెలిపారు.

# విద్యుత్ బకాయిలు కొత్త యజమాని నుండి వసూలు చేయొచ్చు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** విద్యుత్ బకా యిలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఏదైనా ఒక ప్రాంగణం నుండి రావాల్సిన విద్యుత్ బకాయిలను దాన్ని కొత్తగా కొనుగోలు చేసిన వారి నుండి వసూలు చేసుకోచ్చని స్పష్టం చేసింది. కేరళకు చెందిన ఒక కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



డీవై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ పీఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. పాత యజమానులు విద్యుత్ బిల్లులు కట్టలేదన్న కారణంతో తమ నివాస ప్రాంగణాల కు విద్యుత్‌ను నిలిపేశారని పేర్కొంటూ 19 మంది దాఖలు చేసిన పిటీషన్‌పై ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. 2003 విద్యుత్ చట్టంలోని సెక్షన్ 43 ప్రకారం విద్యుత్ సరఫరా చేయడం తప్పనిసరి కాదని పేర్కొంది. అది విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్దేశించిన చార్జీలు, నియమ నిబంధనలకు లోబడి చేసుకునే దరఖాస్తుకు అనుగుణంగా ఉంటుం దని తెలిపింది. 1948 చట్టం సెక్షషన్ 49 ప్రకారం విద్యుత్ సరఫరా చేయాలంటే పాత యజ మాని బకాయిలను కొత్త యజమాని చెల్లించడం తప్ప నిసరి అని తేల్చిచెప్పింది. పాత బకాయిలను కొత్త యజమాని నుండి వసూలు చేసుకోవడానికి ఎలక్ట్రి సిటీ సప్లై కోడ్ వీలుకల్పిస్తోందని సుప్రీంకోర్టు ధర్మా సనం పేర్కొంది.



# ఢిల్లీలో తేలని బదలీల పంచాయితీ

## కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌పై మళ్లీ సుప్రీంకు ఆప్

**న్యూఢిల్లీ, మే 20:** దేశరాజధాని ఢిల్లీలోప్రభుత్వాధి కారులపై ఎవరి నియంత్రణ ఉండాలన్న విషయమై కొన్నేళ్లుగా కేంద్రం ఆప్‌ప్రభుత్వం మధ్య పోరాటం జరుగుతున్న సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పువచ్చినా ఓ కొలిక్కిరాలేదు. దాంతో ఈ పం చాయితీ మరోసారి అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. ఢిల్లీలోప్రభుత్వ అధికారులపై నియంత్రణ విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఢిల్లీప్రభుత్వానికి అనుకూల తీర్పుఇచ్చింది. ఐఎఎస్‌లుసహా ప్రభుత్వ అధికారులు బదలీలు నియామకాలపై స్థానిక ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా ఢిల్లీ సిఎం అర వింద్ కేజ్రీవాల్ చర్యలు ప్రారంభించారు. సేవల విభాగంలో కార్యదర్శి ఆశిష్‌మోరేను బదిలీ చేసారు.కానీ అందుకు కేంద్రం అడ్డుతగిలింది. అధికా రుల బదలీలు నియామకాలవిషయంలో లెఫ్టినెంట్‌గవర్నర్‌ను తుది మధ్యవర్తిగాచేస్తూ శుక్రవారమే కేంద్రం ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చింది. వెంటనే ఇటీవల వచ్చిన కీలక తీర్పుపై సమీక్ష కోరుతూ మరో పిటిషన్ సుప్రీంకోర్టులో రివ్యూపి టిషన్ వేసింది. దీనితో ఇపుడు ఈ ఆర్డినెన్స్‌పై సుప్రీంకోర్టుకువెళ్లేందుకు కేజ్రీవాల్ సర్కారు కూడా సిద్ధం అయింది. ఈ ఆర్డినెన్స్ పార్లమెంట్‌లో ఆమోదం పొందదని కేజ్రీవాల్‌ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న అభిషేక్‌సింఘ్వీ అన్నారు. మీరు మ్యాచ్ ఓడిపోయినపుడు నిబంధనలు మార్చుతుంటారని కేంద్రంపై నిశితంగా విమర్శలు చేసారు. ఇదిలా ఉంటే కేంద్రం తన ఆర్డినెన్స్‌ద్వారా నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీసెస్ అథారిటీని ఏర్పాటుచేసింది. బదలీలు,నియామకాలపై ఈ అథారిటీయే నిర్ణయం తీసుకుంటుంది. అందులో ముఖ్యమంత్రిఛైర్‌పర్సన్, చీఫ్‌సెక్రటరీ, ప్రిన్సిపల్ హోంసెక్రటరీలు సభ్యులుగా ఉంటారు. మెజార్టీ ఓటుద్వారా నిర్ణయిస్తారు. ఎప్పుడైనా ఓటింగ్‌లో తేలని అంశం ఉంటే దానిపై తుదినిర్ణయాధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటుంది.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎంతో కృషి

- కేంద్ర కార్యక్రమాలను ప్రజలకు తెలియకుండా దాస్తున్న రాష్ట్ర సర్కార్
- శంషాబాద్-బెంగళూరు రోడ్డు రూ.900 కోట్లతో అభివృద్ధి
- రాష్ట్ర రవాణా వ్యవస్థకు రూ.6,500 కోట్ల కేంద్ర నిధులు ఖర్చు
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తథ్యం
- కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి మహేంద్రనాథ్ పాండే



షాద్‌నగర్‌లో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే

**షాద్‌నగర్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, దానిని ప్రజలకు తెలియకుండా ఇక్కడి బీఆర్ఎస్ ప్రభుత్వం దాచిపెట్టి ప్రజలకు కేంద్రంపై అబద్దపు ప్రచారం చేస్తున్నారని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే తెలంగాణ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో శుక్రవారం రాత్రి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే హాజరై స్థానిక నాయకులతో, మేధావులతో, ప్రజలతో ఇక్కడి విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ, బీజేపీ పార్టీ జాతీయ సభ్యులు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, స్థానిక నియోజకవర్గ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, అందెబాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి తదితరులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. మొదటగా కొత్తూరు మండలంలోని ఎస్బీపల్లిలో కేంద్ర నిధులతో మంజూరైన రోడ్లను కేంద్ర మంత్రి స్వయంగా పరిశీలించారు. అనంతరం రాత్రి 8.30 గంటలకు షాద్‌నగర్ పట్టణంలోని కన్యాకాపరమేశ్వరి దేవాలయం ఫంక్షన్ హాల్‌లో మేధావులు, పట్టణ ప్రముఖులు, తదితరులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం, ఆమనగల్లు పరిధిలోని ఎస్బీపల్లి, కేశంపేట, జహంగీర్ పీర్ దర్గా తదితర రహదారులకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాలను ఖర్చు చేసిందని ఆయన వివరించారు. గడిచిన మూడు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన రహదారుల కోసం రూ.6500 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా శంషాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం రూ.900కోట్ల రూపాయాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం ఒక పార్లమెంటు పరిధిలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కోసం ఇంకెన్ని వేల కోట్లు ఖర్చు పెట్టిందో రాష్ట్ర ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్, ఆయుష్మాన్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి ఇంకా ఎన్నో కేంద్ర పథకాలు తీసుకొస్తుందని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులన్నీ ప్రాణాళిక బద్దమైన విధానాల ద్వారా ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి, గడప గడపకు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన సంస్కరణల గురించి ప్రచారం చేపట్టాలన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, అర్బాటపు ప్రచారం, బూటకపు వాగ్దానాలు, అమలుకు నోచుకొని హామీలపై ప్రజలను ఎలా మభ్యపెడుతున్నారో ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో వేల కోట్లు విడుదల చేస్తుంటే వాటిని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించడంలేదని రాష్ట్ర ప్రభుత్వం తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత సర్పంచులు ఉన్న గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుందని, తెలంగాణలో రెండు విధానాలు అమలు చేయడం సబబు కాదని, బీజేపీ పాలిత సర్పంచులు గెలిచిన చోట కూడ తెలంగాణ ప్రాంత ప్రజలే ఉన్నారని, వారికి కూడా సరియైన పాలన అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, నరేంద్రమోడీ పాలన వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కర్ణాటక రాజకీయాలపై మాట్లాడుతూ... అసెంబ్లీ వ్యవహారం వేరని పార్లమెంటు విషయానికి వస్తే 28 పార్లమెంటు సీట్లు బీజేపీ కచ్చితంగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో జరిగినట్లు తెలంగాణలో జరగబోదని ఆయన అన్నారు. ఇప్పటి వరకు తాను ఆరు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రంలో పర్యాటించానని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెలో మోడీ నాయకత్వం వర్ధిల్లాలని కోరుకుంటున్నారని ఆయన తెలుగులో చెప్పడం విశేషం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగటి కలలు కనడం మానేయాలని ఆయన హితవు పలికారు. రాబోయే అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికల్లో ఖచ్చితంగా బీజేపీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానిక విషయాల గురించి తెలుసుకున్న కేంద్ర మంత్రి పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల కోసం కష్టపడే నాయకుడికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని ఆయన నాయకులకు వివరించారు. కార్యకర్త అయినా, నాయకుడైనా పని చేసేవారికే ప్రాధాన్యత ఉంటుందన్న విషయాన్ని గ్రహించి అందరు కలిసి కట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేటలో బిఆర్ఎస్ పార్టీకి 11 ఎకరాల భూ కేటాయింపులను రద్దు చేయాలి

### టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** కోకాటపేలో బిఆర్ఎస్ పార్టీకి అత్యంత రహస్యంగా 11 ఎకరాల విలువైన భూమి కేటాయింపులను తక్షణమే రద్దు చేయాలని టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దాదాపు రూ.500కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూ.40కోట్లకే దరఖాస్తు చేసుకున్న ఐదు రోజులకే ప్రభుత్వ యంత్రాంగం ఆగమేఘాల మీద కేటాయించడం అధికార దుర్వినియోగం కాదా అంటూ ప్రశ్నించారు. పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపు విధానం ఉన్న కోకాపేటలో విలువైన బూమిని కట్టబెట్టిన విధానం సరిగా లేదన్నారు. బంజారాహిల్స్‌లో ఆనాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీకి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమిని కేటాయిస్తే అందులో కమర్షియల్ వ్యాపారం చేసుకుంటున్నది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. తక్షణమే కోకాపేటలో బిఆర్ఎస్ పార్టీకి కేటాయించిన భూమిని బహిరంగ వేలం ద్వారా ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో టిఆర్ఎస్ పార్టీ కోసం విలువైన భూములను కాజేసి పార్టీ ఆఫీసులను నిర్మించుకున్నప్పటికీ ఇంకా భూ దాహం చల్లారలేదన్నారు. ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులను కాపాడాల్సిన వారే దొడ్డి దారిన కొట్టేయడం వారి ధన భూదాహానికి నిదర్శనం అన్నారు.

## దివంగత డా. ప్రీతి చెల్లి పూజకు హెచ్ఎండిఎలో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం

### ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్ మే 20, ప్రభాతవార్త:** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ వేధింపులు భరించలేక ఆత్మహత్యకు ప్పాలడిన వైద్య విద్యార్థిని ప్రీతి చెల్లి పూజకు ప్రభుత్వం ఉద్యోగం లభించింది. ప్రీతి ఆత్మహత్యకు పాల్పడిన సమయంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సిఎం ఆదేశాల మేరకు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామి ఇచ్చారు. ఈ మేరకు హెచ్ఎండిఎలో ఉద్యోగం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డా.ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ తెలిపారు. ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పిన విధంగా ఆమె సోదరి పూజాకు హెచ్ఎండిఏ ఐటిసెల్‌లో కాంట్రాక్టు బేసిస్‌లో సపోర్టు అసోసియేట్‌గా నియమిస్తూ శనివారం సాయంత్రం హెచ్ఎండిఏ సంబంధిత ఉత్వర్వులు జారీ చేసింది. కాగా వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి ఫిబ్రవరి 22న హానికరమైన ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి యత్నించింది. అపస్మారక స్థితిలోకి చేరుకున్న ఆమెను మొదట ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఆ తరువాత హైదరాబాద్‌లో నిమ్స్‌లో చికిత్స అందించారు. ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడి ప్రీతి మరణించిన సంగతి తెలిసిందే.

## 119 చోట్ల రైతులకు టిక్కెట్లు ఇవ్వాలి

### దళిత రైతులను సిఎం, మంత్రులను చేయాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు సమాధులపై దాష్టిక పాలనను సిఎం కెసిఆర్ నడుపుతున్నారని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. తెలంగాణ అయిపోగా ఇప్పుడు మహారాష్ట్ర రైతులను ముంచే పనిలో పడ్డారన్నారు. తెలంగాణలో బుడ్డ దొరలకు, జమీందార్లకు, ఉద్యమద్రోహులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారన్నారు. మహారాష్ట్రంలో మాత్రం రైతులు అసెంబ్లీకి పోవాలంటూ పెద్ద దొర గప్పాలు కొడుతున్నారన్నారు. మీరు చెప్పే తెలంగాణ మోడల్ అంటే తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేనా అంటూ ప్రశ్నించారు. పంట భీమా ఇవ్వకపోవడమేనా అన్నారు. పంట నష్టం జరిగితే మాట ఇచ్చి పరిహారం ఎగ్గొటడమా అంటూ ప్రశ్నించారు. రాయితీ ఎరువులు, విత్తనాలు ఎత్తేయడమా? బడాబాలుకు రూ.వేల కోట్లు రైతుబంధు దోచిపెట్టడమా అన్నారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకోవడమా అన్నారు. కనీసం కనికరం లేకుండా రైతుల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమా అన్నారు. అసైన్డ్ భూములను సైతం లాక్కుని రైతులను రోడ్డుపడేయడమా అన్నారు. కౌలు రైతు, రైతే కాదని చెప్పడమా అన్నారు. వరి వేస్తే ఉరేనని రైతులను బెదిరించడమా అన్నారు. కెసిఆర్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే నిజం నిరూపించుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 చోట్ల రైతులకు టికెట్లు ఇవ్వాలన్నారు. దళిత రైతును ముఖ్యమంత్రి చేసి ఇతర రైతులను మంత్రులను చేయాలన్నారు. మాట ఇస్తే తలనరుక్కునే ముఖ్యమంత్రికి ఈ దమ్ముందా అంటూ ప్రశ్నించారు.

## 111 జిఒ రద్దుతో లాభపడేది నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులే

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం రద్దు చేసిన 111జిఓతో లాభపడేది రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత జరిగిన 111 జిఒ పరిధిలో భూ బదిలీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 111 జిఒ రద్దు విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అమ్మకానికి పెట్టాలో అని సోమేశ్ కుమార్ ఆలోచిస్తున్నాడన్నారు. 111 జిఒ పరిధిలో 84 గ్రామాల్లోని భూముల అమ్మకాలు ఇప్పటికే యాభై శాతం పూర్తయ్యాయని, అవి బడాబాబులు దక్కించు కున్నారనన్నారు. హైదరాబాద్ పైసా ఖర్చు లేకుండా వచ్చే నీళ్లను పక్కన పెట్టి కాళేశ్వరం నుంచి నీళ్లు తెస్తా అనడం ఏమిటో అన్నారు. ఆదాయం పొందాలనే తపన తప్ప ప్రజల జీవితాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లను నిర్వీర్యం చేయడం క్షమించరాని నేరం అన్నారు. 111 జిఒ పరిధిలో ఫాంహౌజ్ కట్టుకుంటేనే పెద్ద లీడర్ అనేలాగా నేటి పరిస్తితి తయారైందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఫాంహౌజ్‌లు కట్టుకోవడానికి తెలంగాణ వచ్చినట్లు ఉందన్నారు. సోమేష్‌కుమార్ రావడంతోనే 111 జిఒ రద్దు అయిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మి ఆదాయం తెచ్చే సలహాలు ఇచ్చేందుకు సోమేష్‌కుమార్ వచ్చినట్లు ఉన్నారన్నారు. 111 జిఒ పరిధిలో 30వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆరు నెలల్లో తెలంగాణాను వీలైనంత మేరకు తెగనమ్ముకోవడానికి కెసిఆర్ లక్ష్యంగా ఉందన్నారు. కాళేశ్వరం నీరు శాశ్వత పరిష్కారం కాదన్నారు.

నేను రూ.2000నోటు చూడక రెండు మూడు నెలలు అవుతుందన్నారు. నేను ఎప్పుడు ఏటిఎంకి వెళ్లి డబ్బులు డ్రా చేసినా రూ.500నోట్లే వస్తున్నాయన్నారు. 2000 ఎక్కడికి చేరాలో అక్కడికి చేరిందన్నారు. కెసిఆర్‌కి మెమొరిలాస్ స్టార్ అయిందన్నారు. కెసిఆర్ జ్ఞాపక శక్తి కోల్పోయాడన్నారు. కెసిఆర్ ఏం మాట్లాడాడో గుర్తుకు రావాలంటే పాత వీడియో రికార్డులు చూడాలన్నారు. దళితులు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన భూములను కెసిఆర్ లాక్కుని అమ్మకానికి పెడుతున్నాడన్నారు.

## తెలుగు రాష్ట్రాల సిఎంల పాలన అవినీతిమయం

### మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాలన అవినీతిమయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు ఆరోపించారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ తెస్తానని కెసిఆర్ తన కుటుంబాన్ని బంగారం చేసుకున్నారన్నారు. నేనెన్నాను ..నేను విన్నాను అన్న జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక నేను దోచుకుంటాను -నేను దాచుకుంటానూ అనే విధంగా పాలన సాగిస్తున్నారన్నారు.

కెసిఆర్ ,జగన్‌ల అవినీతి గురించి తెలుగు రాష్ట్రాల్లో చంటిపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. యూపిలో ఆరాష్ట్రసిఎం ఉత్తమ పాలన అందిస్తున్నారని అవినీతి అక్రమాలు, గుండాయిజంపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తరప్రదేశ్‌కు ఒక బృందాన్ని పంపి అవినీతి నివారణకు తీసుకుంటున్న చర్యలపై అధ్యయనం చేయించాలన్నారు. ఢిల్లీలోని ఏపీ,తెలంగాణ భవన్‌లలో సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయని అక్కడ కనీస వసతులు కూడా లేవన్నారు. మరుగుదొడ్లు మొదలుకొని గదులల్లో మెయింటనెన్స్ సరిగ్గా లేదన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈసమ్యలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నోట్ల రద్దుతో ఏం సాధించారు?

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** నోట్ల రద్దుతో ఏం సాధించారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2016ఓ పెదన నోట్ల రద్దు తీసుకుని వచ్చిన ప్రధాని మోడి కొన్ని వేల మంది చావుకు కారణం అయ్యారన్నారు. పెద్ద నోట్ల రద్దు చేసి అంతకంటే పెద్ద నోటు రూ.2000 నోటు తెచ్చారన్నారు. అప్పుడు ఆ నోట్ల రద్దు ఎవరి కోసం, ఈ రోజు రూ.2000 నోటు రద్దు చేసింది ఎవరి కోసం అన్నారు. మీకు కావలసిన పారిశ్రామిక వేత్తలు సౌకర్యం కోసం తీసుకుని వచ్చారా అంటూ ప్రశ్నింరు. ఆరు సంవత్సరాలు లాభ పడి ఇప్పుడు రద్దు చేయడంలో ఆంతర్యం ఏమిటనిన ప్రశ్నించారు. నోట్ల రద్దుతో ఏం సాధించారన్నారు. సామాన్యుడు లాభపడ్డాడా? దీనివల్ల ఎవరికి లబ్ది చేకూరిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ దిగజార్చినందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

**22న టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం**

ఈనెల 22న తేదిన టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. 22వ తేదిన మధ్యాహ్నం 3గంటలకు గాంధీ భవన్ ప్రకాశం హాల్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు థాక్రేలు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరపనున్నట్లు తెలిపారు.

## నైరుతి రుతుపవనాల పురోగమనానికి అనువైన వాతావరణం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు పురోగమించేందుకు అనువైన వాతావరణం నెలకొంది. నైరుతి గాలులు నిలకడగా ఉండటం, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలో వర్షాలు కురియడం వల్ల రుతుపవనాల పురోగమనానికి అవకాశం ఏర్పడినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

ఈ నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు వచ్చే మూడు లేక నాలుగు రోజుల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల్లోని మరికొన్ని ప్రాంతాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు పరిస్థితులు అనుకూలంగా పరిణమిచాయని తెలిపింది. వచ్చే 24 గంటల్లో రుతుపవనాలు ఈ ప్రాంతాల్లోనే కొంత వరకూ విస్తరించే వీలుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో కేరళ రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది.

## దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాల్సిందే

### ఓబిసి జన్‌మోర్చా సమావేశంలో వివిధ పక్షాల నేతల డిమాండ్



సమావేశంలో అభివాదం చేస్తున్న దాసుసురేష్, ఇందిరా శోభన్, తాడూరి శ్రీనివాస్, విజయ్‌చంద్ర, విహెచ్, నాగేందర్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాల్సిందేనని ..బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించి చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించాలని వివిధ పక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓబిసి జన్‌మోర్చా ప్రెసిడెంట్ విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నాగేందర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు, ఆప్ రాష్ట్ర కన్వీనర్ ఇందిరా శోభన్,వైఎస్సాఆర్‌టిపి గట్టు రాంచంద్రారావు, బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, పాశం యాదగిరి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా విహెచ్ మాట్లాడుతూ దేశంలో బిసిల జనాభాకు చట్టసభల్లో బిసినాయకుల ప్రాతినిధ్యానికి చాలా తేడా ఉందన్నారు. బిసిల కష్టాలు బిసి నాయకులకు మాత్రమే తెలుస్తుందన్నారు. కర్ణాటకలో బిసి వ్యక్తి సిద్దిరామయ్య ముఖ్యమంత్రి కావడం శుభ సూచికం అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత అన్ని పార్టీలు బిసిల రాగం ఎత్తుకున్నాయని ఇది మంచిదేన్నారు. అయితే బిసినాయకులు,సంఘాలు ఐక్యంగా ఉంటే డిమాండ్లు సైతం త్వరగా పరిష్కారమవుతాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీరాములు మాట్లాడుతూ ఏరాజకీయ ఆపార్టీలో ఉన్నా అక్కడ సమిష్టిగా మాట్లాడగలిగితే ఆవర్గాలకు ఫలితం వస్తుందన్నారు. ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని తీర్మాణం చేసి అసెంబ్లీకి పంపిందన్నారు. బిసిలు ఐక్యంగా ఉన్నారని చెప్పగలిగితే అన్ని రాజకీయ పార్టీలు సీట్లు ఇచ్చందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## ఆవేశంతో భార్యను గొంతుకోసి చంపాడు ఆపై పురుగుల మందుతాగి బలవన్మరణం

### అనాథలైన ఇద్దరు కుమారులు

**హైదరాబాద్ (నార్సింగి), మే 20 ప్రభాతవార్త :** కుటుంబ కలహాలు భార్యా భర్తలిద్దరి చావుకు కారణ మయ్యాయి. భర్త కత్తితో భార్య గొంతుకోసి హత్య చేశాడు. ఆ తర్వాత పురు గుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే తృటిలో ఇద్దరు పిల్లలు ఈ దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషాద ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన నాగరాజు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడకు వచ్చి నివాసముంటున్నాడు. ఇతడికి భార్య సుధ, ఇద్దరు కుమారులున్నారు. స్థానికంగా ఆర్ఎంపి వైద్యుడిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా ఆవేశంలో నాగరాజు విచక్షణ కోల్పోయి కత్తితో భార్య సుధ గొంతుకోసి హతమార్చాడు. అయితే తల్లిపై దాడిచేస్తున్న తండ్రిని అడ్డుకునేందుకు కుమారుడు ప్రయత్నించగా అతడిపై కూడా దాడికి యత్నిం చగా, తప్పించుకొని సోదరుడితో కలిసి ఇంట్లో నుంచి బయటకు పరుగుపెట్టాడు. ఇదిలా ఉండగా భార్య మరణించిందని నిర్ధారించుకున్నాక తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. విగతజీవులైన తల్లిదండ్రులను చూసి ఏడుస్తున్న చిన్నారులను చూసి స్థానికులు కంటతడి పెట్టారు.



తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో అనాథలైన అన్నదమ్ములు (ఫైల్)

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఘరానా కేటుగాడు

- రూ.కోట్లలో రుణాలు ఇప్పిస్తానంటూ బడా సంస్థలు, బడా బాబులకు లక్షల్లో టోకరా

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి కోట్లాది రూపాయల రుణం కోసం ఎదురుచూసే బడా సంస్థలు, బడా బాబులను తెలి విగా బురిడి కొట్టించి లక్ష లాది రూపాయలను దండుకుని పదుల సంఖ్యలో అమాయకులను నిండా ముంచిన ఘరానా కేటుగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చే శారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల నగదు, ఎనిమిది లాప్‌లాప్‌లు, రెండు సెల్‌ఫోన్లు సహా ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. వరంగల్ వెయ్యి స్తంభాల గుడికి దగ్గరగా వుండే బస్తీకి చెందిన మీర్జా ఖాదర్ బేగ్ అలియాస్ సమర్ (35) ఓ మోసగాడు. కొంతకాలంగా బంజారాహిల్స్‌లో ఇతను ఇన్నోవేషన్ గ్రీన్ వ్యాలీ పేరిట ఓ కార్యాలయాన్ని స్థాపించి అమాయకులను నిండా ముంచే గో ల్‌మాల్ కార్యకలాపాలను నిర్వహించసాగాడు. గూగుల్ సహా ఇంకొన్ని వెబ్‌సైట్ల నుంచి తెలివిగా కొన్ని నిర్మాణ కంపెనీలు, నిత్యావసర సరుకుల వ్యాపారం చేసే సం స్థలు, బులియన్ వ్యాపారం చేసే బడా బాబులను ఎంపిక చేసుకుంటాడు. అనంతరం వారికి బంజారాహిల్స్‌లోని తన కార్యాలయంలో పనిచేసే కాల్‌సెంటర్‌లోని మహిళా ఉద్యోగులచేత ఫోన్‌లు చేయించి మీ వ్యాపార అభివృద్ధి కోసం కోటి రూపాయల నుంచి ఐదు కోట్ల రూపాయలు అంతకు ఎక్కువ మొత్తంలో తక్కువ వడ్డీకి రు ణాలు ఇప్పిస్తానని నమ్మిస్తాడు.

అనంతరం వారి నుంచి సర్వీస్, డాక్యుమెంట్ ఛార్జిలు, లీగల్ ఛార్జీల పేరిట రుణంలో 3.5 శాతం కింద కొంతమేర డబ్బులు వసూలు చేస్తాడు. ఇది నిజమని నమ్మే అనేక మంది సమర్‌కు లక్షలాది రూపాయలను చెల్లించేవారు. ఒకసారి డబ్బులు తీసుకున్న తరువాత మీకు 90 నుంచి 120 రోజుల్లో రుణాలు అందుతాయని నమ్మబలికి వారం పది రోజుల తరువాత సెల్‌పోన్లను స్విచాఫ్ చేసేస్తాడు. ఇదే సమయంలో తన కార్యాలయాన్ని ఎత్తేస్తాడు. ఇప్పటివరకు ఇ తను అనేకచోట్ల గోల్‌మాల్ కార్యాలయాలను ఏర్పాటుచేసి కొన్నాళ్ల తరువాత వాటిని ఎత్తేసి కొత్తగా మరోచోట మరో సంస్థ పేరిట కొత్తగా ఇంకో కార్యాలయాన్ని తెరిచి మళ్లీ మోసాలు చేసేవాడు. పంజాగుట్ట పరిధిలో ఓ వ్యక్తికి వ్యాపార అవసరాలకోసం ఐదు కోట్ల రూపాయల రుణం ఇప్పిస్తానని నమ్మించిన ఇతను ఆరు లక్షల 75 వేల రూపాయలు తీసుకున్నాడు. ఆ తరువాత పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా సమర్‌పై కేసు నమోదు కాగా ఈ కేసుపై విచారణకు రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం నాడు నిందితుడిని బంజారాహి ల్స్‌లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి ఎనిమిది లాప్‌టాప్‌లు, రెండు సెల్‌పోన్లు, లక్ష రూపాయల నగదు, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. కాగా ఇతగాడిపై 11 నాన్ బెయిలబుల్ వారంట్లు వుండగా ఇందులో తొమ్మిది జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లోనే వుండడం గమనార్హం. ఇదే సమయంలో ఇతనిపై భద్రాద్రి కొ త్తగూడెం, సైబరాబాద్‌లోనూ చీటింగ్ కేసులున్నాయి. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.




టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన మోసగాడు సమర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, నీల వెంకటేష్ తదితరులు

## లక్ష రూపాయల రుణం అన్ని బిసి కులాలకు ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన ఒకలక్షల రూపాయల రుణం ప్రతి బిసి కులానికి ,ప్రతి కుటుంబానికి మంజూరు చేయాలని 16బిసి సంఘాల డిమాండ్ చేశాయి. ఈమేరకు శనివారం బిసిభవన్‌లో ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన వివిధ బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణం నాలుగు కులాలకే కాకుండా బిసిజాబితాలో ఉన్న 129 కులాలకు మంజూరు చేయాలన్నారు. అలాగే గత ఎన్నికలకు ముందు తీసుకున్న 5లక్షల 77వేల దరఖాస్తులకు రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి పోస్టులు ఎందుకు రద్దు చేశారని ఇప్పుడు రుణాలు ఎవరి ద్వారా ఇస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈడీపోస్టులు, బిసి కార్పొరేషన్ ఎండీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ఎన్నికల ముందైనా బిసిలను గుర్తించినందుకు హర్షిస్తున్నామని కావున బిసిబంధు పెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షల రూపాయలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, బిసిఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, సి.రాజేందర్, వేముల రామకృష్ణ, గొరిగె మల్లేష్, పగిడాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ డబ్బుపై అప్రమత్తత అవసరం

### రైతులకు కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ సొమ్మును దొంగిలిస్తున్నారని ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఎటువంటి ఓటీపీలు, మెస్సేజజ్‌లు, ఈ మెయిల్స్‌కు సమాధానం ఇవ్వవద్దని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తాజాగా ఒక సర్క్యులర్ జారీ చేసింది. పీఎం కిసాన్ పథకం కింద డబ్బులు అకౌంట్‌లోకి పడిన వెంటనే సైబర్ నేరస్థులు వేగంగా అమాయకులైన రైతులకు నకిలీ మెసేజ్‌లు, ఓటీపీ, బ్యాంకు హెచ్చరికలకు సంబంధించిన సందేశాలు పంపుతున్నారని పేర్కొంది. అమాయక రైతుల మొబైల్ ఫోన్లకు కాల్ చేయడం లేదా వారికి బెదిరింపు సందేశాలు పంపడం ద్వాగర వారి ఖాతా నుండి డబ్బు కాజేస్తున్నారని వెల్లడింది. అందువల్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అనేక రాష్ట్రాల్లో రైతులు ఈ విధంగానే మోసపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. బ్యాంకు వివరాలు అడిగే ఈ మెయిల్, సందేశాలకు ప్రతి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఆకర్షణీయమైన కమీషన్ ఆఫర్‌ల బారిన పడవద్దని సూచించింది. ఏదైనా అనధికార డబ్బును మీ ఖాతాలోకి తీసుకోవడానికి ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని తెలిపింది. ఖాతాదారుల బ్యాంకు ఖాతాలు, లేదా ఏటీఎంల గురించిన సమాచాం ఏ బ్యాంకు సిబ్బంది అడగరనే విషయాన్ని రైతులు గుర్తించాలని పేర్కొంది.

## టమోటా ధరలు పతనం

### మార్కెట్లలోనే పారబోస్తున్న రైతులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో టామాటా రైతులను నష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. రోజు రోజుకూ టమాటా రేటు పతనం కావడంతో రైతులు తీవ్ర నష్టలపాలవుతున్నారు. మంచి ధరకు అమ్ముకుందామని టమాటాలను మార్కెట్‌కు తెస్త కిలో 4 రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదు. మూడు రోజుల క్రితం 25 కిలోల టామాటా బాక్సు 180 రూపాయలు పలుకగా, ప్రస్తుతం 100 రూపాయల లోపే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మరి కొన్ని చోట్ల మార్కెట్‌కు తీసుకువస్తే వాటిని కొనేందుకు సైతం వ్యాపారులు ముందుకు రాకపోవడంతో అక్కడే వాటిని పారబోస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు పెద్ద ఎత్తున టామాటలు రావడంతో ఇక్కడ పండిన పంటకు రేటు రావడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా కర్నాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి లారీల కొద్దీ టమాటాను స్థానిక వ్యాపారులు తక్కువ ధరకే దిగుమతి చేసుకుంటున్నారు. దీనికి స్థానిక టామాలు తోడుకావడంతో కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని పలువురు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# అక్రమ మద్యం రవాణాపై కఠినచర్యలు తీసుకోవాలి

### ● పోలీసు, అబ్కారీ, రైల్వే, రవాణా విభాగాలకు డిజిపి సూచన

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న అక్రమ మద్యాన్ని ఆపేందుకు పోలీసు, అబ్కారీ, రైల్వే, రవాణా శాఖ అధికారులు మరిం త సమన్వయంతో పనిచేయాలని డిజిపి అంజనీ కుమార్ కోరారు. ఈ విషయంలో మద్యం సరఫరాదారులపై కఠినంగా వ్యవహరించాలని, నేరగాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని ఆయన ఆదేశించారు. అక్రమ మద్యం రవాణాపై డిజిపి కార్యాలయంలో పోలీసు, అబ్కారీ, రైల్వే ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ నాలుగు విభాగాల అధికారులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో గుడుంబాతో పాటు అక్రమ మద్యం తయారీని పూర్తిగా నిరోధించగలిగామని తెలిపారు. అయితే అక్రమ మద్యం రవాణా ఇటీవల కాలంలో సమస్యగా మారుతున్నట్లు సమాచారం వస్తోందని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అడ్డుకోవాలని, ఈ విషయంలో అన్ని సర్కారీ విభాగాలు మరింత సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో పాల్గొన్న సిఐడి చీఫ్ మహేష్ భ గవత్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో అక్రమ మద్యం రవాణాకు సంబంధించి 27,883 మందిపై కేసులు నమోదు చేశామని, ఇతర రాష్ట్రాల ను ంచి వీటిని తరలించే 161 మందిపైనా కేసులు నమోదు చేయగా 15 మందిపై పిడి నమోదు చేశామని తెలిపారు. అబ్కారీ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడు తూ ధరల్లో వ్యత్యాసం వుండడం వల్ల గోవా, కర్నాటక, హరియాణా, ఛండిఘడ్ ప్రాంతాల నుంచి ఎక్కువగా మద్యం రాష్ట్రంలోకి వస్తోందని తెలిపారు. ఈ సమావేశ ంలో రైల్వే పోలీసు అదనపు డిజి శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డిఐజి కార్తికేయ, అబ్కారీ శాఖ జాయింట్ కమిషనర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మద్యం రవాణాపై పోలీసు, అబ్కారీ, రైల్వే ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి అంజనీకుమార్

# బిజెపిది హోల్‌సేల్ అవినీతి

## ఎన్నికల కోసమే రూ.2వేల నోట్ల రద్దు: సిపిఐ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** రాబోయే ఎన్నికల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూ.2000 నోట్ల చలామణిని నిలుపుదల చేసిందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. దేశంలో అవినీతి లేదని చెప్పిన బిజెపి ప్రభుత్వ మాత్రం హోల్‌సేల్‌గా అవినీతికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శనివారంనాడు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ నిజంగానే మోదీ ప్రభుత్వానికి బ్లాక్ మనీని అంతం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే రూ.2వేల నోట్లను వెంటనే రద్దు చేయాల్సి ఉండేదన్నారు. రూ.500, రూ.1000 నోట్ల రద్దు సమయంలోనే కోట్ల నల్లధనం వైట్ మనీగా మారిందని విమర్శించారు. అంతేకాకుండా గతంలో పెద్ద నోట్ల రద్దు ప్రక్రియలో 3.4 లక్షల కోట్ల బ్లాక్ మనీ బయటపడుతుందని,తద్వారా ప్రతి భారతీయుడు అకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని నాడు మోదీ ఇచ్చిన విషయాన్ని నారాయణ గుర్తు చేశారు. కానీ ఎవరి అకౌంట్లో పైసా కూడా జమ కాలేదని తెలిపారు. ప్రస్తుతం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిజంగా మోదీ ప్రభుత్వానికి బ్లాక్ మనీ అంతం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే మార్చుకునే అవకాశం ఇవ్వకుండా ఉండేదన్నారు. రెజ్లర్లు ఢిల్లీ రోడ్ల మీద ఆందోళన చేస్తుంటే... మోదీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. అంతర్జాతీయంగా క్రీడల్లో రాణించి పథకాలు సాధించిన మహిళల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపికి వ్యతిరేకమైన ప్రభుత్వాలను తొక్కేసేందుకు గవర్నర్ల వ్యవస్థతో ఎదురు వస్తుందన్నారు. తెలంగాణలో శాసనసభ ఆమోదించిన బిల్లులను పంపిస్తే గవర్నర్లు ఆలస్యం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్లు ఉత్సవ విగ్రహం లాంటి వారిని, ప్రజల ద్వారా ఎన్నికైన ప్రభుత్వానికే అన్ని అధికారాలు ఉంటాయని చట్టంలో కూడా ఉందన్న విషయాన్ని సిపిఐ నారాయణ గుర్తు చేశారు.

### రాష్ట్రంలో కోటీ 49 లక్షల 11వేల మందికి

# కంటి పరీక్షలు

### 21.30 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 49లక్షల 11వేల 072 మందికి కంటి పరీక్షలు చేశారు. దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి 21 లక్షల 29వేల 865 మందికి ఉచితంగా కళ్లద్దాలు,మెడిసిన్స్ అందజేశారు. ఇందులో 70లక్షల 09వేల 827 మంది పురుషులు, 78 లక్షల 91వేల 704 మంది స్త్రీలు,9538 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. కోటీ 10లక్షల 71వేల 443 మంది ఎలాంటి కంటి



సమస్యలు లేవని నిర్ధారణ అయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం,వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యలపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురువుతున్నందున ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శనంలో రెండోవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గత జనవరి 18 నుంచి జూన్ 15 వరకు వంద రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 85 శాతం కంటి పరీక్షలు పూర్తయ్యాయి. జిల్లాల్లో ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,పలు శాఖల అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో,నిరంతర పర్యవేక్షణ,రోజువారి సమీక్షలు,విశ్లేషణ వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. 2018లో నిర్వహించిన, మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కోటీ 50లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేశారు.ఈసారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఇప్పటి వరకు 79 రోజుల పని దినాలలో ఒక కోటీ 49లక్షల 11వేల 072 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగు తున్నది. స్క్రీనింగ్ పూర్తి చేసిన తర్వాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్కిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూస్తున్నారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి అవసరమైన భోజన, వసతి,వాహన సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# ఒకేఒక్క పరుగు తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ

**కోల్‌కతా, మే 20:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 68వ మ్యాచ్‌గా జరిగిన లక్నోసూపర్‌ఝెయింట్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో లక్నోజట్టు కేవలం ఒకే ఒక్కపరుగు తేడాతో గెలిచి సంచలనం సృష్టించింది. ఈడెన్‌గార్డెన్స్‌లో శనివారం జరిగిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేపట్టిన లక్నో బ్యాటర్లు ఎనిమిది వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసారు. తదనంతరం లక్ష్యఛేదనలో తడబడినా చివరి వరకూ కఠోరంగా శ్రమించి కేవలం ఒకే ఒక్కపరుగుతో జట్టు విజయాన్ని చేజార్చుకుంది కెకెఆర్. ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులే చేయగలిగింది. ఈమ్యాచ్‌లో విజేత జట్టులోని నికోలస్‌పూరన్ మరోసారి అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టుకు పోరాడే స్కోరును అందించాడు. నికోలస్‌పూరన్ 30 బంతుల్లో 58 పరుగులుచేసి కష్టసమయంలో జట్టును ఆదుకున్నాడు. క్వింటన్ డీకాక్ 28, ప్రేరక్ మన్కడ్‌ఖ 26పరుగులతో పర్వాలేదనిపించారు. సునీల్‌నరైన్; వైభవ్‌ఆరోరాలు చెరో రెండు వికెట్లుసాధించారు. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న సూపర్‌జెయింట్స్‌కు ఈమ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. తొలుత బ్యాటింగ్‌లో లక్నోజట్టు వరుసవెంబడి వికెట్లు నష్టపోయింది. కరణ్‌శర్మ మూడుపరుగులకే ఔట్ అయ్యాడు. మార్కస్ స్టొయినిస్ ఖాతా తెరవకుండానే క్రీజును వీడాడు. కెప్టెన్‌గా వ్యవహిరిస్తున్న కృణాల్‌పాండ్యా తొమ్మిదిపరుగులతో విఫలం అయ్యారు. ఆశలు పెట్టుకున్న క్వింటన్‌డీకాక్‌కూడా వెంటనే ఔట్ అయ్యాడు. దాంతో లక్నో ఒకదశలో 71 పరుగులకే ఐదు వికెట్లు పోయి కష్టాల్లోకి వెళ్లింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన పూరన్‌జట్టును ఆదుకున్నాడు. బదోని 25పరుగులుచేస్తే ఆతడితో కలిసి ఆరోవికెట్‌కు 74 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో పూరన్ అర్ధసెంచరీపూర్తిచేసాడు. చివరిలో కృష్ణప్పగౌతమ్ సిక్స్,ఫోర్ బాది లక్నో ఇన్నింగ్స్ ముగించారు. లక్ష్యఛేదనలో కెకెఆర్ చివరివరకూ పోరాడాడు.

## చివరి వరకూ ఒంటరి పోరాటం చేసిన కెకెఆర్ రింకూసింగ్



మరోసారి జట్టు బ్యాటర్ రింకూసింగ్ ఒంటరిపోరాటంచేసాడు. 177 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ ఏడు వికెట్లనష్టంతో 175 పరుగులేచేసింది. రింకూసింగ్ 33 బంతుల్లో 67 పరుగులుచేసాడు. విజయం కోసం చివరి బంతివరకూ పోరాడాడు. జేసన్‌రాయ్ 45పరుగులుచేఇ కెకెఆర్‌కు శుభారంభంచేసాడు. ఈ మ్యాచ్‌లోకెక8ఎఆర్ ఓడినా రింకూపోరాటం అందరిమనసులను గెలిచింది. 12 బంతులు 41పరుగులు అవసరం అయిన దశలో కెకెఆర్ క్రీజులో రింకూసింగ్ కొనసాగుతున్నాడు. 19వ ఓవర్‌వేసేందుకు నవీన్‌ఉల్‌హక్‌వచ్చాడు.స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న రింకూసింగ్ రెచ్చిపోయాడు. మూడుఫోర్లు, రెండుసిక్స్‌లు బాదాడు. దాంతో 19వ ఓవర్‌లో కెకెఆర్‌కు 20 పరుగులు వచ్చాయి. ఇక చివరి ఓవర్‌లోవిజయంకోసం 21 పరుగులు అఅవసరం అయ్యాయి. తొలిబంతికి వైభవ్ అరోరా సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. తర్వాత రెండు బంతులకు రింకూసింగ్ పరుగు రాబట్టలేదు. కెకెఆర్ విజయసమీకరణం చివరి మూడు బంతులకు 19పరుగులుగా మారింది.యశ్‌ఠాకూర్ వైడ్‌వేసాడు. మూడుసిక్సర్లు బాదితే కెకెఆర్‌విజయం ఖాయం అవుతుంది. అయితే రింకూసింగ్ తర్వాతి మూడు బంతులను రెండుసిక్స్‌లు, ఒకఫోర్‌గా బాదాడు. ఫలితంగా లక్నో కేవలం ఒకే ఒక్కపరుగుతేడాతో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది.

### రూ.500 నోట్లు కూడా రద్దు చేస్తారా?: ఓవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** రెండు వేల రూపాయల నోట్లను రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఓవైసి స్పందించారు. త్వరలోనే ఐదు వందల రూపాయల నోట్లు కూడా రద్దు చేస్తారా? అని ప్రశ్నించారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వం దేశంలో 70 కోట్ల మందికి స్మార్ట్ ఫోన్లు లేని విషయాన్ని గమనంలోకి తీసుకున్నట్లు లేదని అన్నారు. రూ2000 నోటను ఎందుకు ప్రవేశపెట్టారు? రూ.500 నోటు త్వరలో ఉపసంహరించబడుతుందని ఆశించవచ్చా? అని ప్రశ్నించారు.

## జూన్ మొదటి వారంలో గొర్రెల పంపిణీ

### పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాంచందర్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి చేపడుతున్నట్లు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రాంచందర్ వెల్లడించారు. జూన్ నెల మొదటి వారంలో గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని మీడియాకు వెల్లడించారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియచేశారు. రాష్ట్రంలో గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఎటువంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. లబ్దిదారుల పరిశీలన, గొర్రెల రవాణాకు సంబంధించి వాహనాల టెండర్ల ప్రక్రియను ఇప్పటికే నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించినట్లుగానే 15 రోజుల్లో గొర్రెల యూనిట్లు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వివరాలు అందరికీ అందుబాటులో సైతం ఉంచుతున్నామని పేర్కొన్నారు.

## బందిపోటు దొంగతనం కేసులో 29 యేళ్ల తర్వాత నేరగాడి పట్టివేత



చెట్టి ఎల్లయ్య (ఫైల్)

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** దశాబ్దాల కాలం నుంచి పరారీలో వున్న నేరగాళ్లను పట్టుకుంటూ వారిని జైల్లో పడవేస్తున్న సిఐడి అధికారులు ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జి ల్లాలో జరిగిన ఓ బందిపోటు దొంగతనం కేసులో 29 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్న ఓ కరుడుగట్టిన దొంగను పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగ వత్ శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లాలో 1989లో ఓ బందిపోటు దొంగతనం జరిగింది. అప్పట్లో ఒక వ్యాపారి ఇంట్లో దాడిచేసిన బం దిపోటు దొంగలు భారీగా నగలు దోచుకున్నారు. దీనిపై అప్పట్లో సిరిసిల్లా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుకాగా ఈ కేసులో నలుగురు అరెస్టయ్యారు. చెట్లి ఎల్లయ్య (ఇప్పుడు అతని వయస్సు 56 సంవత్సరాలు) అప్పుడు పోలీసులకు దొరకకుండా ముంబాయి పారిపోయి అక్కడ వుండసాగాడు. కొన్నేళ్ల తరువాత ఈ కేసు సిఐడికి బదలాయించారు. అయితే సిఐడికి ఈ కేసు బదలాయించిన తరువాత కూడా ఇతని ఆచూకీ లభించలేదు. అయితే ఇటీవల సిఐడి బాస్ గా బాధ్యతలు చేబట్టిన మహేష్ భగవత్ పరారీలో వున్న నేరగాళ్ల భరతం పడుతుండడం తెలి సిందే. ఈ క్రమంలో ఇప్పటికే పదుల సంఖ్యలో నేరగాళ్ల కటకటాల పాలుకాగా ఇప్పుడు చెల్లి ఎల్లయ్య వంతు వచ్చింది. ఇతగాడు ఇటీవలే సిరిసిల్లకు వచ్చినట్లు సమాచారం అందడం తో సిఎంఎస్ కేసులను విచారించే ఎస్పి రాంరెడ్డి నేతృత్వంలో ఎస్ఐ శ్రీనాథ్ బృందం ఎల్లయ్య గురించి వాకబు చేసి అతను వుంటున్న ప్రాంతాన్ని తెలుసుకుని శనివారం నాడు అత న్ని పట్టుకున్నారు. అనంతరం పట్టుబడ్డ వ్యక్తి ఎల్లయ్యేనని నిర్ధారించుకున్న తరువాత నిందితు డిని రిమాండుకు తరలించారు. ఇతనిపై ఇంకా ఏమైనా కేసులున్నాయా...? అనే కోణంలో విచారిస్తున్నారు. కాగా 29 ఏళ్లుగా పరారీలో వున్న చెట్లి ఎల్లయ్యను పట్టుకున్న సిఐడి పోలీసుల ను డిజిపి అంజనీ కుమార్ అభినందించారు. వీరికి రివార్డులు ఇస్తామని డిజిపి తెలిపారు.

# 'దోస్త్'తో సంబంధం లేకుండా డిగ్రీ ప్రవేశాలు

### 50 కాలేజీలకు మరోసారి హైకోర్టు అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** తెలంగాణలో 50 కాలేజీలు దోస్త్ ఆన్‌లైన్ ప్రవేశాలతో సంబంధం లేకుండా డిగ్రీ ప్రవేశాలు చేపట్టనున్నాయి. ఈ మేరకు హైకోర్టు అనుమతినిచ్చింది. 2023-24లోనూ దోస్త్‌తో సంబంధం లేకుండా ప్రవేశాలను అనుమతించాలని 50 కాలేజీల యాజమాన్యాలు హైకోర్టులో పిటీషన్లు వేశాయి. కాలేజీల యాజమాన్యాల పిటీషన్లను స్వీకరించిన హైకోర్టు ఆయా కాలేజీల్లో డిగ్రీ ప్రవేశాల్లో జోక్యం చేసుకోవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై విచారణను హైకోర్టు జూన్ 15కి వాయిదా వేసింది. రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో బికాం,బిఏ,బిఎస్సీ వంటి డిగ్రీ కోర్సులకు 2016-17 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఆన్‌లైన్‌లో ప్రవేశాలు చేపడుతోంది. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనేక కాలేజీల యాజమాన్యాలు 2016-17లోనే హైకోర్టును ఆశ్రయించారు. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండానే ప్రవేశాలు,ఫీజులను నియంత్రించడం కరెక్ట్ కాదని వాదించాయి. ఈ వాదనలు విన్న హైకోర్టు గతంలో మాదిరిగానే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు.. డిగ్రీలో ప్రవేశాలు జరపొచ్చునంటూ 2017లోనే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆ పిటీషన్ ఇప్పటికీ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ తర్వాత ప్రతి ఏడాది కూడా ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ ఇస్తూనే ఉంది. అయితే ఈ నోటిఫికేషన్ పై 50కి పైగా కాలేజీలు హైకోర్టును ఆశ్రయిస్తూనే ఉన్నాయి. మధ్యంతర ఉత్తర్వులతో ప్రవేశాలు జరుపుతూనే ఉన్నాయి. ఈ ఏడాది కూడా డిగ్రీలో ప్రవేశాల కోసం దోస్త్ నోటిఫికేషన్ విడుదల అయింది. దీంతో మరోసారి 50కి పైగా కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. కాగా, వాదనలు విన్న హైకోర్టు పిటీషన్లు వేసిన కాలేజీల్లో గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రవేశాలు చేసుకోవచ్చని సూచించింది. ఈ వ్యవహారంలో ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి జోక్యం చేసుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ అంశంపై కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని, ఉన్నత విద్యామండలిని, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలను హైకోర్టు ఆదేశించింది.

# రాష్ట్ర ఖజానా లోటు రూ.11,500 కోట్లు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సర్కార్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ, వ్యయం మధ్య వ్యత్యాసం 11,500 కోట్ల రూపాయలుగా ఉంది. ఆదాయం కన్నా వ్యయం ఎక్కువైన నేపథ్యంలో ఇది ఏర్పడింది. మరోపక్క రాష్ట్ర పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వార్షిక లెక్కలను తేల్చింది. దీనికి సంబంధించిన నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. వాటి వివరాల ప్రకారం ఆ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ రాబడి కింద మొత్తంగా 1,59,349 కోట్ల రూపాయల మేర సమకూరింది. అయితే వార్షిక అంచనా బడ్జెట్‌లో రెవెన్యూ రాబడి కింద 1,93,039 కోట్ల రూపాయలు వస్తుందని పేర్కొనగా, ఈ అంచనాల్లో 33,690 కోట్ల రూపాయల మేర రెవెన్యూ రాబడి తగ్గింది. అలాగే వ్యయం చూస్తే 1,70,849 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అంచనా బడ్జెట్‌లో 2,19,003 కోట్ల రూపాయలు మొత్తం వ్యయం అవుతుందని లెక్కవేయగా 48,154 కోట్ల రూపాయలు తగ్గింది. ఇక రెవెన్యూ రాబడిలో రాష్ట్ర పన్నుల రూపంలో భారీగా ఆదాయం సమకూరింది. 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో పన్నుల రూపంలో 1,26,606 కోట్ల రూపాయలకు వస్తాయని పేర్కొనగా దానికి కంటే మించి 11 కోట్ల రూపాయల మేర ఆదాయం పెరిగింది. జీఎస్టీ ద్వారా 41,888 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 29,604 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 14,228 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల ద్వారా 18,470 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు సమకూరాయి. ఇతర పన్నుల నుండి మరో 8,430 కోట్ల రూపాయలు వచ్చాయి. ఎక్సైజ్, కేంద్ర పనుల్లో తెలంగాణ వాటా కింద వేసిన అంచనా కంటే మించి వచ్చాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 13,994 కోట్ల రూపాయలు సమకూరింది. పన్నేతర ఆదాయం అంచనాల్లో 19,553 కోట్ల రూపాయలు 77 శాతం మేర సమకూరాయి. కాగా కేంద్ర గ్రాంటుల్లో మాత్రం అంచనాల్లో మూడో వంతు కూడా రాలేదు. కేంద్ర నుండి మొత్తంగా 41 వేల కోట్ల రూపాయల మేర గ్రాంటుల రూపంలో ఆదాయం సమకూరుతుందని అంచనా వేయగా, అందులో 32 శాతం చొప్పున 13.179 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇదే సమయంలో అప్పుల ద్వారా 32,119 కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చుకుంది. వాస్తవానికి వార్షిక బడ్జెట్ అంచనాల్లో మాత్రం 52,167 కోట్ల రూపాయలు మేర అప్పులు చేయాలని నిర్ణయించినా, ఫిజికల్ రెస్పాన్సి బిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం), ఆర్థిక నియంత్రణలో భాగంగా కేంద్రం కోత పెట్టడంతో పూర్తి మొత్తంలో అప్పు చేయడానికి అవకాశం కలుగలేదు. ఈ నేపథ్యంలో 6,508 కోట్ల రూపాయల రెవెన్యూ మిగులు, 32,119 కోట్ల ఆర్థిక లోటు చూపారు. 11,166 కోట్ల నికర లోటు ఉన్నట్లు తేల్చారు. ఇక వ్యయం విషయానికి వస్తే 2022-23 ఆర్థిక సంవత్సరంలో అంతకుముందు చేసిన అప్పులకు సంబంధించిన కిస్తీలు, వాటికి అయిన వడ్డీల కింద 21,248 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇందుల రెవెన్యూ వ్యయం 1,52,841 కోట్ల రూపాయలు కాగా, మూలధన వ్యయం 18,007 కోట్ల రూపాయలుగా ఉంది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల కోసం 35,266 కోట్ల రూపాయలు పెన్షన్ల కోసం 15,816 కోట్ల రూపాయలు, వివిధ రాయితీ నిమిత్తం 9,628 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది.

> ఆదాయం రూ.1,59,349 కోట్లు
>
> వ్యయం రూ.1,70,849 కోట్లు
>
> భారీగా పెరిగిన పన్నుల ఆదాయం
>
> కేంద్ర వాటాగా రూ.13,994 కోట్ల రాబడి
>
> 2022-23 వార్షిక లెక్కలు తేల్చిన కాగ్

## నేడు, రేపు అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులకు పరీక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 21,22 తేదీల్లో(ఆదివారం, సోమవారం) ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగాల్లోని అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులకు పరీక్షలు నిర్వహించనుంది. అందుకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష సెంటర్లలో తగిన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం టిఎస్ ఆర్టీసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా,తిరిగి ఇంటికి వచ్చేందుకు ప్రత్యేకంగా బస్సులను నడుపనున్నది.

## రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణలో పలు చోట్ల ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. రాష్ట్రంలోని నల్లగొండ, మంచిర్యాల, ఆసిఫాబాద్, వరంగల్, నాగర్‌కర్నూలు, నిర్మల్, కామారెడ్డి, భువనగిరి తదితర ప్రాంతాల్లో చెదురుమదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అంతేకాకుండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ కొన్ని చోట్ల పిడుగులతో పాటు, వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ ప్రజలకు కీలక సూచన చేసింది. అత్యవసరమైతేనే బయటకు రావాలని తెలిపింది.

## దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల అధికారుల పర్యటన

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** తెలంగాణలో దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు చెందిన అధికారులు పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా రెండో రోజు శనివారం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన రాయదుర్గం విద్యుత్ సబ్ స్టేషన్‌ను దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల సిఎండిలు, డైరక్టర్లు పరిశీలించారు. నగరంలో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ, రాయదుర్గం విద్యుత్ సబ్ స్టేషన్‌ను తక్కువ స్థలంలో నిర్మాణం చేసిన తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. రాయదుర్గం విద్యుత్ సబ్ స్టేషన్ ప్రత్యేకతలపై తెలంగాణ ట్రాన్స్‌కో డైరక్టర్ జగత్‌రెడ్డి ఈ బృందానికి వివరించారు.




# ఎన్‌టిఆర్-కొరటాల సినిమా టైటిల్ 'దేవర'



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ సినిమా నుంచి అప్ డేట్ కోసం ఆయన అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూసున్నారు. శనివారం మే 20 రోజున తారక్ పుట్టినరోజు కావడంతో ఎన్టీఆర్30పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంలో ఆయన నెక్ట్స్ మూవీ ఎన్టీఆర్ 30 సినిమా టైటిల్‌ను 'దేవర'గా మేకర్స్ ఖరారు చేశారు. హై యాక్షన్ డ్రామాగా స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోన్న విషయం విదితమే.

'దేవర' సినిమా ఫస్ట్ లుక్ విషయానికి వస్తే, ఎన్టీఆర్ రగ్డ్ లుక్‌తో పంచె కట్టుకుని స్టైల్‌గా నిలబడి ఉన్నారు. ఆ ఫస్ట్ లుక్‌లో రా, ఇన్‌టెన్స్ కనిపిస్తోంది. ఇప్పుడు ఇంటర్నెట్ అంతా ఈ లుక్ తుపానులా ట్రెండ్ అవుతోంది. దేవర అంటే దేవుడు అని అర్థం. పాన్ ఇండియా మూవీగా రూపొందుతోన్న ఈ చిత్రం యాక్షన్ జోనర్‌లో సరికొత్త బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేయనుంది.

నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాను ఏప్రిల్ 5, 2024లో విడుదల చేస్తున్నారు. ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అనిరుద్ రవిచందర్ సంగీతాన్ని అందిస్తోన్న ఈ చిత్రానికి ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# 'ఆదిపురుష్' నుంచి 'జైశ్రీరామ్'పాట విడుదల

పాన్ ఇండియన్ సూపర్‌స్టార్ ప్రభాస్ రాముడుగా, కృతిసనన్ సీతగా నటించిన సినిమా ఆదిపురుష్. ఓమ్‌రౌత్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం జూన్ 16న విడుదల కాబోతుంది. గతంలో విడుదల చేసిన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ ట్రైలర్ తర్వాత సినిమాపై భారీ అంచనాలు కూడా ఏర్పడ్డాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే గీతాన్ని విడుదల చేశారు. డివోషనల్ సాంగ్స్ చేయడంలో ది బెస్ట్ అనిపించుకున్న అజయ్-అతుల్ స్వరపరచిన ఈ గీతాన్ని రామజోగయ్యశాస్త్రి రాశాడు. 'జైశ్రీరామ్ జైశ్రీరామ్ రాజారామ్..నీ సాయం సదా మేమున్నాం..సిద్ధం సర్వసైన్యం..సహచరులై సహా వస్తున్నాం...సకలం స్వామి కార్యం..మహిమాన్విత మంనరతం నీ నామం' అంటూ సాగే ఈ గీతాన్ని అద్భుతమైన ట్యూన్‌తో స్వరపరిచారు అజయ్-అతుల్ ద్వయం. ఒక్కో బీట్ హృదయాలు ఉప్పొంగేలా కనిపిస్తోంది. రావణుడితో యుద్ధానికి సన్నద్ధం అవుతున్న సందర్భంలో వచ్చే గీతంలా కనిపిస్తోంది పాట. రామజోగయ్య శాస్త్రి రచన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునే సాహిత్యంతో సింపుల్‌గా ఉన్నా బలమైన పదజాలం కనిపిస్తోంది. పాటలో వాడిన ఇన్‌స్ట్రుమెంట్స్‌లో డ్రమ్స్ మోత థియేటర్స్ దద్దరిల్లేలా కనిపిస్తోంది. ట్రైలర్ తర్వాత హై ఎక్స్‌పెక్టేషన్స్ తెచ్చుకున్న ఆదిపురుష్‌లోని ఈ గీతం ప్రేక్షకులకు భక్తితో కూడిన ఒకరకమైన పూనకం తెప్పించేలా ఉంది. 2023లో మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఈ చిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

ప్రభాస్, కృతిసనన్, సైఫ్అలీఖాన్, సన్నీసింగ్, దేవదత్తనాగే, వత్సల్‌సేన్, సోనాల్‌చౌహాన్ ప్రధాన పాత్రల్లో నటించారు. సాంకేతికంగా అత్యున్నతంగా ఉండబోతోన్న ఈ చిత్రానికి టెక్నికల్ టీమ్: పి.ఆర్.వో: జి.ఎస్‌కే మీడియా, ఎడిటర్: అపూర్వమోతీవాలే సాహై, ఆశిష్‌మాత్రే, డివోపి: కార్తీక్ పల్నాని, సంగీతం: అజయ్-అతుల్, పాటలు: రామజోగయ్యశాస్త్రి, నిర్మాతలు: టి.సిరీస్‌భూషన్ కుమార్, కృష్ణకుమార్, ఓమ్‌రౌత్, ప్రసాద్ సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్, మూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, దర్శకత్వం: ఓమ్‌రౌత్.

# విక్టరీ వెంకటేష్ 'సైంధవ్' నుంచి వికాస్ మాలిక్‌గా నవాజుద్దీన్ సిద్ధిఖీ



విక్టరీ వెంకటేష్ 75వ లాండ్ మార్క్‌మూవీ 'సైంధవ్'కు టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శైలేష్ కొలను ధర్శకత్వం వహిస్తున్నారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌ట్రైనర్ రూపొందుతున్న ఈచిత్రంలో ప్రముఖ తారాగణం కనిపిస్తోంది. ప్రతిపాత్రకు ప్రాముఖ్యత ఉంటుంది.

బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్ధిఖీ ఈ చిత్రంలో టాలీవుడ్ ఆరంగేట్రం చేస్తున్నారు. ఈరోజు నవాజుద్దీన్ సిద్ధిఖీ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ చినరతంలో ఆయన ఫస్ట్‌లుక్‌ని రివీల్ చేశారు మేకర్స్. వికాస్‌మాలిక్‌గా నవాజుద్ధీన్ సిద్ధిఖీని పరిచయం చేశారు. ఒక కాస్ట్‌కార్‌పై కూర్చుని బీడి తాగుతూ కనిపించారు. గేటప్‌లో క్లాస్‌గా కనిపిస్తూనే సినిమాలో విలన్‌గా నటిస్తున్నారు. మనోజ్ఞ పాత్రలో శ్రద్ధాహీరోయిన్‌గా నటిస్తుండగా, డాక్టర్ రేణుపాత్రలో రుహానిశర్మ, జాస్మిన్‌పాత్రలో ఆండ్రియా జెర్మియా కనిపించనున్నారు.

ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఎస్.మణికందన్ కెమెరామెన్‌గా, గ్యారీ బిహెచ్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి కిషోర్‌తాళ్లూరు సహ నిర్మాత. సైందవ్ పాన్ ఇండియా చిత్రంగా అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం-శైలేష్ కొలను, నిర్మాత- వెంకట్ బోయనపల్లి, బ్యానర్- నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం- సంతోష్ నారాయణ్, సహనిర్మాత- కిషోర్ తాళ్లూరు.

# జి.ఒ.ఎ.టి. టైటిల్ ఫస్ట్‌లుక్ విడుదల



లక్కీ మీడియా, మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్‌పై సుడిగాలి సుధీర్, దివ్యభారతి హీరోహీరోయిన్లుగా పాగల్ ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వంలో చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల టెక్కం వేణుగోపాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'జి.ఒ.ఎ.టి'. సుడిగాలి సుధీర్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఫస్ట్‌లుక్‌ను గ్రాండ్‌గా విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్రనిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల, టెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ మంచి కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న మా సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుం టుంది. అయితే ఈరోజు సుడిగాలి సుధీర్‌బర్త్‌డే రోజున మా సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నం దుకు చాలా సంతోషంగా ఉంది. మేము విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కు విడుదల చేసిన కొద్ది నిమిషాల్లోనే ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. సినిమాకు తగ్గట్టే లియో మంచి మ్యూజిక్ అందిస్తున్నాడు. మంచి కథతో వస్తున్న మా సినిమాను ప్రేక్షకులందరూ సపోర్ట్ చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ..ఇలాంటి మంచి కాన్సెప్ట్ ఉన్న కథను చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా షూటింగ్ విషయంలో మాకు ఏది కావాలన్నా బడ్జెట్ విషయంలో ఎక్కడా కంప్రమైజ్ కాకాండా నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లు ఇద్దరూ చాలా బాగా సపోర్ట్ చేస్తున్నారు. మంచి కథతోవస్తున్న మాసినిమాను ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వ దించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ చిత్రానికి డైరెక్టర్: నరేష్ కుప్పిలి ప్రొడ్యూసర్స్, చంద్రశేఖర్ రెడ్డి మొగల్ల, బెక్కం వేణుగోపాల్ మ్యూజిక్ లియోన్ జేమ్స్, ఎడిటర్: కె.విజయవర్ధన్.

# మంచుమనోజ్‌తో ఎల్‌ఎస్ ప్రొడక్షన్ నెం.3



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ఇప్పటివరకు చేసిన సినిమాలు ఒకెత్తు అయితే.. ఇకపై చేయ బోయే సిని మాలు ఇంకో ఎత్తు. ఇప్పుడు ఆయన పూర్తిగా డిఫరెంట్ జానర్‌లను ఎంచు కుంటూ ప్రేక్షకులను మెప్పించేం దుకు రెడీ అవుతున్నారు. నేడు (మే 20) ఆయన పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ నుంచి ఆయనకు విషెస్ వెల్లువెత్తు తున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. ఎల్ఎస్ ప్రొడక్షన్స్ మీద శ్రీమతి మమత సమర్పణలో ప్రొడక్షన్ నెం.3గా ఈ సినిమా రాబోతుంది. ఎం.శ్రీనివాసులు, డి.వేణు గోపాల్, ఎం.మమత, ముల్లపూడి రాజేశ్వరి సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తు న్నారు. భాస్కర్ బంటుపల్లి ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. టాలెంటెడ్ టీంతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఇతర విరాలను మేకర్లు త్వరలోనే తెలియజేయనున్నారు. ఈ చిత్రం సమర్పణ: శ్రీమతి మమత, నిర్మాతలు: ఎం.శ్రీనివాసులు, డి.వేణుగోపాల్. ఎం.మమత, ముల్లపూడి రాజేశ్వరి, కథ, దర్శకత్వం: భాస్కర్ బంటుపల్లి.

# విడుదలకు సిద్ధమైన 'మహావీరుడు'



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్, ప్రస్తుతం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మహావీరుడు' ఈచిత్రాన్ని శాంతిటాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శివ కార్తికేయన్‌కు జోడిగా అదితి శంకర్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మహావీరుడు తెలుగు రైట్స్‌ని ఏసియన్ సినిమాస్ సొంతం చేసుకుంది. ఏసియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విడుదల కానుంది. ఈ చిత్రానికి విధు అయ్యన్న సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భరత్ శంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా పని చేస్తున్న ఈ చిత్రానికి కుమార్ గంగప్పన్ ఆర్ట్ డైరెక్టర్. 'మహావీరుడు' జులై 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శివ కార్తికేయన్, అదితి శంకర్ నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: మడోన్ అశ్విన్, నిర్మాత: అరుణ్ విశ్వ.



# ప్రాథమిక స్థాయి నుంచే పోటీ ..

పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే పోటీ ప్రపంచంలో అడుగుపెట్టే చిన్నారులకు అందులో నైపుణ్యాలను నేర్పాల్సిన బాధ్యత అమ్మానాన్నలదే అంటున్నారు నిపుణులు. లేకపోతే వారు చదువు, కెరియర్‌లో పోటీలనెలా ఎదుర్కొనగలరు.

తోటి విద్యార్థులు లేదా స్నేహితులతో పోటీ పిల్లలకు కొత్త నైపుణ్యాలను నేర్పుతుంది. భవిష్యత్తులో ఇది ఎంతో ఉపయోగ పడుతుంది. పోటీ మంచిది కాదని పెద్దవాళ్లు భావించకూడదు. ఎందుకంటే గెలుపోటముల మాట అటుంచి, ఓడిపోయినప్పుడు పిల్లలు నిరుత్సాహ పడకుండా మరోసారి ప్రయత్నించేలా చేయాలి. దానికి అమ్మా నాన్నల ప్రోత్సాహం ఉంటే చాలు. పోటీనెప్పుడూ ఆరోగ్యంగా భావించేలా చిన్నారులకు అలవాటు చేయాలి. అప్పుడే దీనివల్ల ప్రయోజనాలుంటాయి. అలా అని పోటీ పేరుతో అన్నింటిలోనూ ఇతర పిల్లలతో పోల్చకూడదు. ఇది తీవ్ర ఒత్తిడిగా మారి వారి భవిష్యత్తునే చీకటి చేస్తుంది. తానూ సాధించాలనే పోటీ తత్వాన్ని నేర్పగలిగితే చాలు. ఏ సమస్యనైనా ఇట్టే పరిష్కరించుకోగలిగేలా వారు తయారవుతారు.

**పట్టుదల ..** పోటీలోకి దిగినప్పుడు ఎదుటి వారి సామర్థ్యాన్ని పిల్లలు అంచనా వేయలేకపోతే ఎటువంటి నష్టం కలుగుతుందో తెలియడంతోపాటు, ముందుకు ఎలా సాగాలో ఆ అనుభవమే నేర్పుతుంది. తోటివారితో ఎలా మెలగాలి. ఎంత కష్టపడితే అనుకున్నది సాధించగలం అన్నవి పోటీయే అర్థమయ్యేలా చేస్తుంది. ఇవన్నీ పిల్లల్లో పట్టుదలను పెంచుతాయి. అనుకున్నది సాధిస్తే దక్కే ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, స్వీయ సమర్థత వంటివి అవగాహనకు వస్తాయి. ఇవన్నీ వారి స్వీయ అనుభవం నుంచే నేర్చుకోగలగాలి. అందుకే అందుకే ఆరోగ్యకరమైన పోటీ తప్పనిసరి.

**బృందంతో..** ఒంటరిగా పోటీ పడటమే కాదు, బృందంతో కలిసి గెలుపును సాధించడం కూడా పిల్లల్లో నైపుణ్యాలను పెంచుతుంది. జట్టుతో కలిసి ప్రత్యర్థి తో పోరాడటం నేర్చుకుంటారు. తోటివారికి సమస్య ఎదురైతే పరిష్కారం ఆలోచిస్తారు. అందరి గెలుపూ తన గెలుపు అనుకొని కృషి చేస్తారు. ఇవి పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయి. వారి ఆలోచన ల్లో పరిపక్వత వస్తుంది. ఓడినా, గెలిచినా స్థిరంగా నిలబడేలా పోటీ వారిని తీర్చిదిద్దుతుంది. ❑

# లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం..

**అమ్మ చేతి వంటని మరిపించడం మరో అమ్మవల్లే సాధ్యం అవుతుందేమో! ఫార్మ్‌దీదీ వెబ్‌సైట్‌కి వెళ్తే తల్లులు ఇంటిపట్టున చేసిన కమ్మని వంటకాలు, పచ్చళ్లు స్వాగతం పలుకుతాయి. సుమారు ఐదులక్షలమంది ఆడవాళ్లకి ఉపాధిబాట చూపించిన ఫార్మ్‌దీదీ రూపకర్త మంజరీశర్మకి ఈ ఆలోచన రావడానికి కారణం ఆడవాళ్లపై చూపించిన వివక్షేనంటారు..**



ఆడపిల్లలని తెలిస్తే పురిట్లోనే హతమార్చే హరియాణాలో పట్టాన్నేను. మాది బహదూర్‌గడ్ గ్రామం స్కూల్ తర్వాత నా చదువు మొత్తం ఢిల్లీలోనే సాగింది. చిన్నప్పట్నుంచీ ఆటపాటలూ, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేదాన్ని నాకంటే చిన్నపిల్లలకు లెక్కలు, సైన్స్ పాఠాలు చెప్పేదాన్ని మా తాతగారికి సేవాగుణం ఎక్కువ. మా అమ్మానాన్నలు కూడా ఎవరికి ఏ కష్టమొచ్చినా మేమున్నామనే ధైర్యం చెప్పేవాడు. అందుకే నలుగురికి ఉపయోగపడే పని అంటే వెనక్కి తగ్గేదాన్ని కాదు. ఐఐఎమ్ కోల్‌కతాలో ఎంబిఎ చేశా. యూనివర్సిటీ స్థాయిలో ఎన్నో ఆటల పోటీల్లోనూ పాల్గొన్నా. ఐఐఎమ్ కోల్‌కతా స్పోర్ట్స్ కౌన్సిల్లో సభ్యురాలిగా ఉండేదాన్ని. ఎంత చదివినా, ఏం చేసినా మా ప్రాంతాన్ని మార్చలేక పోతున్నానే అన్న దిగులు ఉండేది. ఆడపిల్లలపై అడుగడుగునా వివక్షే ఇక్కడ. నేనూ సామాజికంగా ఇలాంటి ఇబ్బందులెన్నో ఎదుర్కొన్నా. కానీ మా కుటుంబం నాకు అండగా నిలబడటంతో వాటిని జయించా. చదువయ్యాక ఇన్ఫోసిస్, విప్రో, ఏటి కెర్నీ వంటి ప్రముఖ సంస్థలలో పని చేసినప్పుడు మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలకు వెళ్లాను. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న చాలా మంది మహిళలతో మాట్లాడా. వారందరూ కలసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవటంచూసి నాకు సంతోషంగా అనిపించింది. మగవాళ్లు పని కోసం పట్టణాలకు వెళ్తే అక్కడి మహిళలే వ్యవసాయం చేసి పంటను మార్కెట్టులో విక్రయించేవారు. కానీ అమ్మకాలు, కొనుగోల్లపై అవగాహన లేకపోవడంతో పండించిన దానికంటే తక్కువకే అమ్మేవారు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలవాలనుకున్నా అలా 2021లో పుట్టించే 'ఫార్మ్‌దీదీ'.

**సేంద్రియ పదార్థాలతో...** ఫార్మ్‌దీదీ అధ్వర్యంలో రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను సేకరించే దాన్ని. వాటితో ఊళ్లోని ఆడవాళ్లతో వివిధ రకాల వంటకాలు చేయించి విక్రయిద్దాం. అనుకున్నా మొదట గదానా ప్రాంతంతో ఈ ప్రయత్నాన్ని మొదలుపెట్టా. కానీ అక్కడి మహిళలు ఆసక్తి చూపించలేదు. ఇంతకు ముందు ఎక్కువ ధరకు పంటను కొంటాము అని చెప్పిన ఎంతో మంది వచ్చారు. వాళ్లంతా మమ్మల్ని మోసం చేశారంటూ చెప్పుకొచ్చారు. నిజమే కదా పొరుగూరు నుంచి వచ్చి మీతో వ్యాపారం చేయాలనుకుంటున్నా అని చెప్పగానే ఎలా నమ్మేస్తారు? అందుకే వీరిని ఒప్పించేందుకు మొదట్లో చాలా కష్టపడ్డాను. ఒక్కొక్కరికీ విషయం వివరించి చెప్పి ఎట్టకేలకు ఒప్పించా. అలా ఆ ఊరి వాళ్లంతా మా సంస్థలో సభ్యులయ్యారు. మేం అందించే ముడిసరకుతో వాళ్లు చక్కని వంటకాలు చేసిస్తారు. అంతా సేంద్రియమే కావడం విశేషం. వంట చేసేందుకు ఊళ్లో ప్రత్యేక కమ్యూనిటీ వంటశాలను ఏర్పాటు చేశాం. అన్ని జాగ్రత్తలూ తీసుకొని ఉత్పత్తులను తయారు చేస్తాం. కారప్పొడులు, పచ్చళ్లు, వడియాలు, అప్పడాలు వంటి చాలా రకాల ఉత్పత్తులను అందిస్తున్నాం. ఇందుకోసం ఓ యాప్‌ను కూడా తయారు చేశా.



బిగ్‌బాస్కెట్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ప్రముఖ ఆన్‌లైన్ వెబ్‌సైట్ల ద్వారానూ అమ్ముతున్నాం. నాతో కలసి పని చేయటం మొదలుపెట్టిన తర్వాత ఇక్కడి స్త్రీలల్లో చాలా మార్పు వచ్చింది. వారి ఆర్థిక పరిస్థితి ఇంతకు ముందు కంటే చాలా మెరుగుపడింది. నేనెప్పుడైనా వారిని కలిసేందుకు వెళ్తే 'మనం ఎదిగేందుకు ఇంకా ఏ విధంగా కృషి చేస్తే బాగుంటుందని ఉత్సాహంగా అడుగుతూ ఉంటారు. ఆ మహిళల్ని చూసినప్పుడల్లా ఆర్థికంగా స్థిరపడుతున్నందుకు నాకు చాలా తృప్తిగా ఉంటుంది. బ్యాంకుల ద్వారా రుణం తీసుకొని వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నాను. వచ్చే అయిదేళ్లలో మరో అయిదు లక్షల మందికి ఉపాధి కల్పించడమే నా లక్ష్యం. ❑

# కాటన్‌లో మెరిసేలా..



వేసవి నుంచి కాపాడుకునేందుకు కాటన్ వస్త్రాలను ఎంచుకొంటాం. ఇవి చెమటను పీల్చి, శరీరానికి చల్లదనాన్నిస్తాయి. కానీ కాటన్ దుస్తులు ధరిస్తే ట్రెండీగా ఉండవని పక్కన పెట్టేస్తారు కొందరు. కానీ వీటితోనూ వారెవ్వా అనిపించొచ్చు. అదెలాగో చూద్దామా.

- కాటన్ దుస్తుల్లోనూ చాలారకాలు ప్రింట్‌లూ, మోడళ్లు వస్తున్నాయి. మీకు నప్పే లేత రంగులవి ఎందుకంటే మేలు మనసుకు హాయినిస్తాయి.
- కుర్తీలకు ప్లాజో, యాంకెల్ లెంత్ జత చేస్తే ట్రెండీగా కనిపించొచ్చు. లేత రంగు కుర్తాకి ప్లాజో, ఫ్యాన్సీ దుపట్టా జత అయితే హుందాగా కనిపించొచ్చు. ఆఫీసుకు వెళ్లడానికి ఇది చక్కని ఎంపిక.
- స్లీవ్‌లెస్‌వీ అందంగా ఉంటాయి. అవి మీకు అసౌకర్యంగా అనిపిస్తే వదులు చేతులున్నవి తెచ్చేసుకోండి.
- దుస్తులతో పాటు యాక్సెసరీలూ ముఖ్యమే మరీ హంగులూ ఆర్భాటాలూ లేని బ్యాగులు, జ్యువెలరీ ఎంచుకోండి. సన్న చెయిన్, చిన్న స్టడ్స్, భుజాలకు తాకని జుంకీలు చూడటానికీ బాగుంటాయి. చిరాకునీ కలిగించవు.
- అటు ట్రెండీగా ఇటు సంప్రదాయంగా కనిపించాలంటే చీరలూ ఉత్తమ ఎంపికే హడావుడి లేని, తక్కువ బరువున్న, ప్రింట్‌లూ, డిజైన్‌లూ ఎక్కువగా లేనివైతే కట్టుకోవడమూ సులువు. మోడర్న్ గానూ కనిపిస్తారు. తక్కువ ఎత్తు శాండిల్స్ వేసుకుంటే సరి. ప్రయత్నించి చూడండి. ❑

**చెలీ చిట్కా**

చీడ, పురుగులు పట్టి మొక్కల పాదుల దగ్గర ఇంగువ కలిపిన నీళ్లను పోస్తే అవి నశించి మొక్కలు చక్కగా పెరుగుతాయి. ❑



# ప్రభువు చెంతకు చేరుదాం

**అంతర్వాణి**

'ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు దగ్గర నిలిచియున్న బంట్రౌతులలో ఒకడు- ప్రధానయాజకునికి ఈలాగు ఉత్తరమిచ్చుచున్నావా అని చెప్పి యేసును అరచేతులతో కొట్టెను' (యోహాను 18:22), 'అందుకు యూదులు నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్నురాళ్లతో కొట్టుదుము గాని మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి' (యోహాను 10:33). ఈవిధంగా యేసుప్రభువును ఎన్నో విధాలుగా యూదులు హింసించారు. చివరికి ప్రభువును తాను దేవుడని చెప్పుకున్నందుకు సిలువ వేసి హతమార్చారు. యేసుప్రభువు నిజంగా దేవుడు కాబట్టే తాను దేవుడనని చెప్పుకున్నాడు. ఆయన అబద్ధం చెప్పేందుకు నరుడు కాడు కదా! యేసుప్రభువు చెప్పిన మాటలన్నియు సత్యమైనవి. కానీ ఆయనను విశ్వసించిన వారు కొందరే. ఆయన అద్భుతాలను కళ్లారా చూసి కూడా నమ్మలేక పోయారు. చనిపోయిన ఒక చిన్నమ్మాయిని ప్రభువు బ్రతికించినప్పుడు అక్కడ అనేకులు కూడి ఉన్నారు. అయితే కొందరే ఆయన దేవుడని నమ్మారు. అలాగే మరణించిన లాజరును ప్రభువు బ్రతికించినందుకు చాలామంది యూదులైతే నమ్మారు. కానీ వీరిలో కొందరు యాజకులు, పరసయ్యులకు భయపడి, బహిరంగంగా ఆయన దేవుడని చెప్పుకోలేక పోయారు. అయితే ప్రభువుకు స్తోత్రం, ఆయన మరణించి, తిరిగి మూడవరోజున లేచి, అనేకమంది శిష్యులకు, ప్రజలకు కనిపించినప్పుడు ఆయన దేవుడని నమ్మారు. సంఘాలు ఏర్పడి, విస్తరించబడ్డాయి. క్రైస్తవుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ఏదిఏమైనా ప్రభువు మనకోసం ఎన్నో హింసల్ని, బాధల్ని అనుభవించాడు. 'ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనముయొక్క కుడిపార్శ్యమున ఆసీనుడైయున్నాడు' (హెబ్రీ 12:2). కాబట్టి మనమెంతగా దారితప్పిపోయినా తిరిగి ప్రభువు చెంతకు చేరితే, ఆయన నమ్మదగిన దేవుడు, నీతిమంతుడు కాబట్టి మనల్ని క్షమించి, తన బిడ్డలుగా చేసుకుంటాడు. పాపమనే చీకటిలో మగ్గిపోతున్నవారు ఎవరైనా సరే, నేడు ఆయన చెంతకు చేరి, పాపాలను క్షమించమని వేడుకుంటే అదే గొప్ప ధన్యకరమైనది.



-పి.వాణిపుష్ప

# పరిపక్వతతో మెలిగితేనే..

కారణాలు ఏమైనా గతంలో తాము ప్రేమించిన వ్యక్తులే జీవిత భాస్వాములు కాకపోవచ్చు. అటువంటప్పుడు గతాన్ని తవ్వుకుంటూ కూర్చుంటే ప్రస్తుత జీవితం బాధాకరమవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. కానీ మానసిక పరిపక్వత ఉన్న భార్యాభర్తలు ఇలా ఆలోచిస్తారట.



**మనసువిప్పి మాట్లాడుకోవటం..** నిజాయితీగా మనసువిప్పి మాట్లాడుకుంటేనే ఒకరిపై మరొకరికి నమ్మకం ఏర్పడు తుంది. అందుకే ఇలాంటి జంటలు ఎటువంటి అరమరికలు, దాపరి కాలు లేకుండా మనసులోని భావాలను వ్యక్తపరచడమే కాదు ఎదుటివారు చెప్పేది వింటారు. భాగస్వామి బాధపడుతున్నప్పుడు అండగా ఉంటారు. భావోద్వేగాలను అర్థం చేసుకుంటారు. గతం తాలూకు సమస్యలు ప్రస్తుత బంధంలోకి రానివ్వరు.

**క్షమించడం..** పరిపక్వత ఉన్న జంట ఒకరినొకరు క్షమించుకుంటారు. కక్షలు పెంచుకోవటం, గతాన్ని తవ్వుకోవటం వంటివి చేయరు. ప్రస్తుత బంధానికి విలువిచ్చి సంతోషంగా ముందుకు సాగాలని ప్రయత్నిస్తారు.

**హద్దుల్లో ఉంటూనే..** వారి అవసరాలు, అంచనాల గురించి నిజాయతీగా ఒకరికొకరు చెప్పుకొంటారు. పరస్పర అంగీకారంతో హద్దులు ఏర్పరచుకుని ఎదుటివారు అవి నిర్మొహమాటంగానూ తెలియజేస్తారు. ❑

# విభిన్న మామిడి రుచులు

ఈ కాలం వస్తే రోళ్లూ, రోకళ్లకి తీరికే ఉండదు.. కారాలు దంచాలి.. ఆవపిండి కొట్టాలి.. ఆవకాయ కలపాలి.. అబ్బో అదో యజ్ఞమే కొన్నిళ్లలో? అలాగని ఆవకాయలన్నీ ఒక రుచిలో ఉండవంటోయ్. ఒక్కో చోట ఒక్కో పద్ధతి. ఓ సారి వీటిని కూడా ప్రయత్నించండి.

## ఉప్పావ..

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, వేయించి పొడిచేసిన నువ్వులు-ఒకటిన్నర కప్పు, ఉప్పు, కప్పు, నూనె-కప్పు, ఆవపొడి-అర కప్పు, పసుపు, ఇంగువ-తగినంత, మెంతిపొడి-చెంచా.

**తయారీ :** పైన చెప్పిన అన్నింటినీ చక్కగా కలిపి పెట్టుకోవాలి. ఆపై కాసిని మెంతులు, ఆవాలు, ఇంగువతో పోపు వేసుకుని ఆ నూనె చల్లారాక.. పచ్చడిలో కలపాలి. మూత పెట్టి ఉంచి, మూడో రోజు తిరిగి కలపాలి. ఇందులో కారం వేయరు. నువ్వుల పొడి మాత్రమే వేస్తారు. చిన్న పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు. వేడి అన్నంలో ఉప్పావ, నెయ్యి వేసుకొని తింటే మళ్లీమళ్లీ తినాలనిపిస్తుంది.



## బెల్లం మెంతి....

దీనిని బెల్లంతో కానీ చక్కెరతో కానీ పెడతారు. రుచిలో రెండూ బ్రహ్మాండంగా ఉంటాయి. రంగులో కొద్దిగా తేడా ఉంటుంది. ఆరోగ్యరీత్యా బెల్లంతో పెట్టేది మంచిది.

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, బెల్లం-2 కప్పులు, లేదా చక్కెర-కప్పు, నువ్వుల పొడి-కప్పు, ఉప్పు-కప్పు, కారం-పావుకప్పు, అవపొడి, పావుకప్పు, నూనె-కప్పు, పసుపు, ఇంగువ తగినంత, మెంతిపొడి చెంచా.

**తయారీ :** ఈ మధ్యకాలంలో ఇసుక, చెత్త లేని స్వచ్ఛమైన బెల్లం దొరకుతోంది. అలాంటి బెల్లాన్ని పొడికొట్టి నేరుగా వేసుకోవచ్చు. మామిడికాయ ముక్కల్లో బెల్లం లేదా చక్కెర కలిపిపైన చెప్పిన పదార్థాలన్నింటినీ వేసి కలపాలి. మెంతులు, ఆవాలు, ఇంగువతో పై తాలింపు వేసుకుంటే సరిపోతుంది. బెల్లంలో ఇసుక ఉందని అనుమానం ఉంటే కరిగించుకుని వడ కట్టుకుని వేసుకోవడమే.



## ఉడికించిన తొక్కు....

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు - 4 కప్పులు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, వసుపు-తగినంత, నూనె-కప్పు, మెంతి పొడి-చెంచా, నువ్వుల పొడి, చెంచా, ఇంగువ తగినంత.

**తయారీ:** మామిడికాయల్ని పప్పులోకి తరిగినట్టుగా పెద్దసైజు ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. మూకుడులో నూనె వేసి వేడెక్కాక మామిడికాయ ముక్కలు వేసి మగ్గించుకోవాలి. ముక్క ఉడికాక చల్లారనిచ్చి తగినంత ఉప్పు, కారం, మెంతిపొడి, పసుపు, నువ్వుల పొడి వేసి కలపాలి. పైనుంచి మెంతులు, ఆవాలు, ఇంగువతో పోపు వేసుకుని దానిని చల్లారాక ఉడికిన తొక్కులో కలపాలి. ఇష్టాన్ని బట్టి బెల్లం కూడా వేసుకోవచ్చు. అయితే ఇది ఎక్కువ రోజులు నిల్వ ఉండదు.





## నువ్వావ

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-4 కప్పులు, వేయించి పొడికొట్టిన నువ్వులు-2 కప్పులు, నూనె-కప్పు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, పసుపు, ఇంగువ, మెంతులపొడి చెంచా.

**తయారీ :** మామిడిముక్కలకి పైన చెప్పిన అన్ని పదార్థాలు కలపాలి. మెంతులు, ఆవాలు, ఇంగువ వేసి పోపువేసుకోవాలి. ఆ నూనెను చల్లారాక పచ్చడిలో వేసుకోవాలి. మూత పెట్టి మూడో రోజు తిరిగి కలపాలి. ఇది ఏడాదిపాటు నిల్వ ఉంటుంది.



## నీళ్ల ఆవకాయ...

నీళ్ల ఆవ అవగానే పాడైపోతుందేమో అనుకుంటారు కానీ ఏడాది నిల్వ ఉంటుంది. ఉప్పు ఒక్కటీ సరిగా ఉంటే చాలు. తెలంగాణలో పూర్వం నుంచీ ఈ ఆవకాయ పెట్టడం ఆనవాయితీనే.

**కావల్సినవి :** మామిడికా ముక్కలు-4 కప్పులు, ఆవపొడి-కప్పు, కారం-కప్పు, ఉప్పు-కప్పు, సున్నం-రెండు చెంచాలు, ఉప్పుబావి నీరు లేదంటే మినరల్ వాటర్ -కప్పు, పసుపు ఇంగువ-తగినంత, మెంతిపొడి-చెంచా

**తయారీ :** మాములు, ఆవకాయకు కలిపినట్టే ఉప్పు, కారం, ఆవపొడి, మెంతిపొడి, ఇంగువేసి కలపాలి. అయితే ఇక్కడ నూనెకు బదులుగా పారాణినీళ్లు వాడాలి.అ ంటే సున్నంలో కాసింత పసుపు వేసి మినరల్ వాటర్ కలిపితే అవే పారాణి నీళ్లు. ఈ నీళ్లని ఈ పచ్చడిలో కలపాలి. ఇందులో నూనె ఉండదు. చెంచా నూనె వేసి మెంతులు, ఆవాలు, ఇంగువ వేసి పోపుపెట్టి చల్లారాక పచ్చడిలో వేసి కలపాలి. మూడో రోజు కలిపినప్పుడు గట్టిగా అనిపిస్తే మళ్లీ కొద్దిగా పారాణి నీళ్లు పోసి కలపొచ్చు ఉప్పు చూసుకొని అవసరం అనుకుంటే కొద్దిగా కలిపితే సంవత్సరం అయినా పాడుకాదు.



- పచ్చడి ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే మూడో రోజు పచ్చడిని కలిపేటప్పుడు ఉప్పు సరిగా ఉందో లేదో చూడండి. ఉప్పు తగినంత ఉంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.
- సున్నంలో పసుపు కలిపిన పారాణి నీళ్లని కొద్దిగా పచ్చళ్లలో వేస్తే అవి ఏడాది పొడవునా నిల్వ ఉంటాయి.
- పచ్చళ్లలో నువ్వుల పొడి కలిపేటప్పుడు వేయించి పొడికొట్టుకోవలి.
- జాడీలు, గరిటెలు తడి లేకుండి పొడిగా ఉండాలి. ఆవాలు, మెంతులు వంటివాటిని ఎండలో పెట్టి ఆ తర్వాత వాడాలి.మామిడికాయ ముక్కలు కడిగాక తడిలేకుండా పూర్తిగా తుడవాలి.
- టెంకలోని జీళ్లని కూడా ఎండబెట్టి నూనెలో వేయించి పచ్చళ్లలో కలుపుకోవచ్చు. రుచిగా ఉంటాయి. ❑

# ప్లేఆఫ్స్ పదిలంచేసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్




## 77 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి

**ఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రెండో ప్లేఆఫ్స్ బెర్త్‌ని చెన్నై సూపర్‌కింగ్స్ శనివారం కైవసంచేసుకుంది. ఢిల్లీకేపిటల్స్‌తో అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై టీమ్ 223 పరుగులుచేయగా ఛేదనలో ఢిల్లీకేపిటల్స్ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 146 పరుగులకేపరిమితం అయింది. ఢిల్లీని గెలిపించేందుకు కెపస్టెన్ డేవిడ్ వార్నర్ 58 బంతుల్లో 86 పరుగులుచేసి ఒంటరిపోరాటంచేసినా లాభంలేకపోయింది. సీజన్ లీగ్‌దశలో రెండు జట్లకి ఇదే చివరిమ్యాచ్. దాంతో ఎనిమిదవ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌బెర్త్‌ని ఖాయంచేసుకుంది. మరోవైపు ఢిల్లీకేపిటల్స్ తొమ్మిదవ ఓటమితో పట్టికలో తొమ్మిదోస్థానంలోనిలిచి టోర్నీనుంచి నిష్క్రమించింది. 77 పరుగుల తేడాతో గెలిచిన చెన్నై నెట్‌రన్‌రేట్‌ని కూడా మెరుగుపరుచుకుంది. 224 పరుగుల ఛేదనలో ఢిల్లీ టీమ్ ఆరంభంలోనే వరుసగా వికెట్లు నష్టపోయింది. ఓపెనర్ పృథ్వీషా ఐదు, మూడోస్థానంలో వచ్చిన ఫిలిప్ సాల్ట్ మూడు, రిలీరౌసో పరుగులేలేకుండా వెనక్కుపోయారు. యశ్‌ధుల్, 13, అక్షర్‌పటేల్ 15పరుగులతో వరుసగా పెవిలియన్‌కు చేరారు. కానీ ఒక ఎండ్‌లో వికెట్లుపడుతున్నా కెప్టెన్ డేవిడ్ వార్నర్ పట్టుదలతో క్రీజులో నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్రజడేజాని టార్గెట్‌గాచేసుకున్న డేవిడ్ వార్నర్ ఒకే ఓవర్‌లో మూడు సిక్సర్లు ఒకఫోర్ బాదేశాడు. దెబ్బకు జడేజా నాలుగు ఓవర్లలోనే 50 పరుగులు ఇచ్చాడు. కానీ ఆతనికి టీమ్‌లో సపోర్టు కరువయింది. టీమ్‌స్కోరు 144వద్ద వార్నర్ ఔట్ అయిపోగా ఆమన్ హకీమ్‌ఖాన్ ఏడు, లలిత్‌యాదవ్ ఆరు, అన్రిచ్‌నోకియా, కుల్దీప్‌యాదవ్‌లు వరుసగా వికెట్లునష్టపోయారు. చెన్నై బౌలర్లలో దీపక్‌చాహార్ మూడు వికెట్లుతీస్తే దీక్షణ పతిరన చెరోరెండు తుషార్‌దేశ్‌పాండే, రవీంద్రజడేజాలు తలో వికెట్‌తీసారు. మ్యాచ్‌లో అంతకుముందుఓపెనర్లు డేవాన్ కాన్వే 87 పరుగులుచేసాడు. రుతురాజ్ గైక్వాడ్ 79 పరుగులుచేసి అర్ధసెంచరీలుసాధించారు. టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన చెన్నై మూడు వికెట్లనష్టానికి 223 పరుగులుచేసింది. ఢిల్లీ టీమ్ బౌలర్లలో నోకియా, చేతన్‌సకారియా, ఖలీల్ తలో వికెట్‌తీసారు. కానీ ఢిల్లీటీమ్‌లోని బౌలర్లందరూ ఓవర్‌కి కనీసం తొమ్మిదిపరుగులుపైనే సమర్పించారు.



### శామ్‌కరణ్‌పై హెట్మెయర్

## బ్యాట్‌తో దాడి!

**న్యూఢిల్లీ:** పంజాబ్‌కింగ్స్, రాజస్థాన్‌రాయల్స్‌మధ్య జరిగిన ఉత్కంఠపోరులో సంజూశాంసన్‌టీమ్ విజయం సాధించినసంగతి తెలిసిందే. ఆరార్‌జట్టు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు సజీవంగా ఉంచుకోగలిగింది. అయితే మ్యాచ్‌లో ఆసక్తికర సంఘటన ఇపుడు వైరల్ అవుతోంది. పంజాబ్ స్టార్‌ప్లేయర్ సామ్‌కరణ్, రాజస్థాన్ హిట్టర్ సిమ్రాన్ హెట్మెయిర్‌మధ్య చిన్నపాటి యుద్ధమే నడిచింది. రాజస్థాన్ విజయానికి 24 బంతుల్లో 39 పరుగులు అవసరం,17వ ఓవర్‌వేసేందుకు సామ్‌కరణ్ సిద్ధమయ్యాడు. సిమ్రాన్ హెట్మేయర్ క్రీజులోఉన్నాడు. తొలతిబంతికి ఫోర్‌కొట్టి కరణ్‌కు గట్టి సంకేతం పలికాడు. తర్వాత 3 బంతులు కట్టుదిట్టంగా వేయడంతో రెండుపరుగులు మాత్రమే వచ్చాయి. అప్పుడే అసలు ట్విస్టు మొదలైంది. ఐదోబంతిని షార్ట్‌పిచ్‌వేయగా హెట్‌మేయర్ షాట్‌కు ప్రయత్నించాడు. కానీ మిస్ అవడంతో బంతివెళ్లి కీపర్‌చేతిలోపడింది. కరణ్‌సహా పంజాబ్ ఫీల్డర్లంతా అప్పీల్‌చేయగా అంపైర్ ఔట్ అనిప్రకటించాడు. అంపైర్ నిర్ణయంపై హెట్‌మేయర్ రివ్యూవకి వెళ్లగా బంతి బ్యాటకు తగలలేదని రీప్లేలో తేలింది. దీనితో అంపైర్ తన నిర్ణయం విత్‌డ్రా అయ్యాడు. ఈసమయంలో కరణ్, హెట్మేయర్ పరస్పరం ఎదురుపడి ఏవో మాటలు అనుకున్నారు. సామ్‌కరణ్ సంబరాన్ని మనసులో పెట్టుకున్న హెట్మేయర్ సరైన సమయంకోసం వేచిచూసాడు. 19 ఓవర్‌లో కరణ్ మళ్లీ బౌలింగ్‌కురావడంతో ఇరువురుమరోసారి ఎదురుపడ్డారు. ఆ ఓవర్‌లో తొలిబంతిని కవర్‌దిశగా బౌండరీ పంపించిన మేయర్ షాట్‌కొట్టిన ఫోజులోనే బ్యాటుపట్టుకుని కరణ్‌చుట్టూ తిరిగాడు. షాట్‌కొట్టిక్రీజునుంచి అలాగేవచ్చి కరణ్‌ను చుట్టేసివెళ్లాడు. ఈ దృశ్యాలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. చివరకి అదే ఓవర్‌లో ఐదో బంతికి హెట్మేయర్ క్యాచ్‌ఔట్‌గా వెనుదిరిగాడు. మ్యాచ్ తర్వాత కరన్‌తో ఏంజరిగింది అని కామెంటేటర్ ప్రశ్నిస్తే దాన్ని నేను బయటపెట్టను అంటూ హెట్మేయర్ నవ్వులు పూయించాడు.

## చెత్తబ్యాటింగ్‌వల్లనే ఓడిపోయాం

### ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్

**న్యూఢిల్లీ:** చెత్త బ్యాటింగే మరోసారి తమ కొంపముంచిందని ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ అన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన తమ ఆఖరి లీగ్‌మ్యాచ్‌లో సమిష్టిగా విఫలం అయిన ఢిల్లీ 77 పరుగుల తేడాతో చిత్తయ్యింది. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన వార్నర్ సిఎస్కే అసాధారణబ్యాటింగ్‌తో తమ ఓటమిని శాసించిందన్నాడు. ఈ విజయం క్రెడిట్ చెన్నై సూపర్‌కింగ్స్‌దే. అసాధారణ బ్యాటింగ్‌తో అదరేసింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్. మేం కూడా ఆరంభంలోనే బౌండరీలు రాబట్టి ఉంటే చెన్నై బౌలర్లు ఒత్తిడికి గురయ్యేవారు. అయితే ఈమ్యాచ్ ఓడినా కొన్ని సానుకూలాంశాలు ఉన్నాయి. బంతితో మరీ అంత చెత్తప్రదర్శన చేయలేదు. కానీ బ్యాటింగ్‌లోమాత్రం కీలకమైన భాగస్వామ్యాలు



నమోదుచేయలేకపోయామని వార్నర్ చెప్పాడు. వరుస వికెట్లు నష్టపోయి మ్యాచ్‌ను చేజార్చుకున్నామన్నాడు. ఈసీజన్‌లోమేం కొన్ని మ్యాచ్‌ల్లో దారుణంగా ఓటమి పాలయ్యాయి. ఆ పరాజయాలు మమ్మల్ని దెబ్బతీసాయన్నాడు. ఈ తప్పిదాలు సరిచేసుకుని తదుపరి సీజన్‌లో బలంగా బరిలోకి దిగుతాం. పిచ్‌లను మేం నిందించడం లేదు. పరిస్థితులు ఎలా ఉన్నా వాటికి అనుగుణంగా ఆడాలి. గేమ్‌ప్లాన్‌కు తగ్గట్లు ఆడుతూ బౌండరీలు బాదాలి. స్వేచ్ఛగా స్పిన్‌ను ఎదుర్కోవాలని వార్నర్ అన్నాడు. టాపార్డర్‌లో నిలకడగారాణించాలనుకున్నానని, కానీ బ్యాటింగ్ పవర్‌ప్లేలోనే వరుసగా వికెట్లు నష్టపోయామని అది నా స్ట్రైక్‌రేట్‌పై ప్రభావంచూపించిందన్నాడు. వీటిపై మేం మరింత ఫోకస్‌పెట్టాల్సి ఉందని ఢిల్లీకెప్టెన్ అన్నాడు.



## జడేజా బెదిరింపులు.. వార్నర్ విన్యాసాలు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీకేపిటల్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇంట్రెస్టింగ్ సీన్ వైరల్ అయింది. సిఎస్‌కే ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా, ఢిల్లీకెప్టెనన డేవిడ్ వార్నర్‌లమధ్య చోటుచేసుకున్న ఈ సంఘటన నవ్వులు పూయిస్తోంది. జడేజా రనౌట్‌కోసం త్రోవేస్తూ బెదిరించగా క్రీజులో బ్యాట్‌పెట్టని వార్నర్ ఆతని ట్రేడ్‌మార్క్ సెలబ్రేషన్స్‌ను ఇమిటేట్‌చేసాడు. కత్తిని తిప్పినట్లు బ్యాట్‌ను తిప్పాడు. దీనితో మైదానంలోని ఆటగాళ్లతోపాటు అంపైర్లుకూడా నవ్వుకున్నారు. ఢిల్లీ కేపిటల్స్ ఇన్నింగ్స్ సందర్భంగా దీపక్‌చాహార్‌వేసిన ఐదో ఓవర్‌లో ఈసీన్ కనిపించింది. ఈ ఓవర్‌మూడో బంతిని వార్నర్ కవర్‌దిశగా ఆడి రిస్కీ సింగిల్‌తీసే ప్రయత్నంచేసాడు. బంతిని అందుకున్న మొయిన్ ఆలీ రనౌట్‌చేయడంలో విఫలం అయ్యాడు. బంతి వికెట్లను తాకితే వార్నర్ ఔట్ అయ్యేవాడు. బ్యాకప్‌గా వచ్చిన అజింక్యా రహానె వార్నర్‌క్రీజు దాటడంతో మరోసారి రనౌట్‌కు ప్రయత్నించగా జడేజా అందుకున్నాడు. ఇక రనౌట్‌చేస్తా అంటూ జడేజా బంతితో బెదిరించగా చేయి అన్నట్లు చిందులేసిన వార్నర్ బ్యాట్‌ను కత్తిలా తిప్పాడు. దాంతో అందర్లోను నవ్వులు వెల్లివిరిసాయి.

## వయసుపైబడటంతోనే పూటకోమాట!

### పాక్ పిసిబి చీఫ్‌పై ఆదేశ మాజీ క్రికెటర్ ఆఫ్రిది ఆగ్రహం

**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు చీఫ్ నజీమ్‌సేథీపై ఆదేశ మాజీ క్రికెటర్ షాహిద్‌ఆఫ్రిది ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆసియాకప్ 2023 నిర్వహణపరంగా సేథీ పూటకో మాట మాట్లాడటాన్ని ఆఫ్రిది తప్పుపట్టాడు. వయసు పైబడటంతోనే సేథీ ఇలా మాట్లాడుతున్నాడని ఛలోక్తులువేసాడు. ఆసియాకప్ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌కు ఉండగా అక్కడికి వెళ్లేందుకు టీమిండియా ససేమిరా అంటోంది. భద్రతా కారనాలుచూపిస్తూ వేదికను మార్చాలని పట్టుబడుతోంది. దాంతో బిసిసిఐపైకి పిసిబి బెదిరింపులకు దిగుతోంది. టీమిండియా పాక్‌కురాకుంటే తాము భారత్ వేదికగా జరిగే ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామని హెచ్చరించింది. అయినా వెనక్కి తగ్గకపోవడంతో టీమిండియాకోసం హైబ్రిడ్‌మోడల్ తీసుకువచ్చింది. యుఎఇలో భారత్‌తోమ్యాచ్‌లునిర్వహిస్తామని, ఇతర మ్యాచ్‌లు పాక్‌లో జరుపుతామని కోరింది. ఇందుకు ఇతర దేశాలు అంగీకరించకపోవడంతో ఇంగ్లండ్ వేదికగా ఆసియాకప్ నిర్వహిస్తామని తాజాగా సేథీ తెలిపాడు. ఈ వ్యాఖ్యలు ఆదేశ అభిమానులతోపాటు మాజీ క్రికెటర్లకు ఆగ్రహంకలిగించాయి. వీటిపై స్పందించిన ఆఫ్రిది నజామ్‌సేథీ తీరును తప్పుపట్టాడు. పిసిబిఛైర్మన్‌పదవి ఎంతో గొప్పబాధ్యత ఉన్నదన్న అంశాన్ని సేథీ గ్రహించాలని, ఇది తెలియకనే



పూటకోమాట మాట్లాడుతున్నాడని, పాక్‌లో అంటాడు. మరోసారి యుఎఇ, ఇంగ్లండ్ అంటున్నాడు. అసలు ఇతడు ఇంటర్వ్యూలు ఇవ్వాల్సిన అవసరమే లేదు. వయసు పైబడటంతో సేథీ ఇలా చెపుతున్నాడని ఛలోక్తులువేసాడు.

## పెట్రోల్, డీజిల్ యధాతథం

**ముంబై, మే 20:** అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 75.59 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదయి 71.67 డాలర్ల వద్ద ట్రేడింగ్ రికార్డయింది. శుక్రవారంతో పోలిస్తే శనివారం రెండు చోట్ల క్రూడాయిల్ ఫ్లాట్‌గా ట్రేడయ్యాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 70-75 డాలర్ల మధ్య కొనసాగుతున్నప్పటికీ, వాహనదారులపై మాత్రం పెట్రోల్, డీజిల్ మోత తప్పట్లేదు. ఉపశమనం కలిగించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. శనివారం పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.96.72, డీజిల్ ధర రూ.89.62గా ఉంది. ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.106.35, డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా ఉంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76గా, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38గా ఉండగా, అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63గా, డీజిల్ ధర రూ.92.38గా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర



రూ.94.04గా నమోదయ్యాయి. తిరువనంతపురంలో పెట్రోల్ ధర రూ.107.87, డీజిల్ ధర రూ.96.67, నోయిడాలో పెట్రోల్ ధర రూ.96.79, డీజిల్ ధర రూ.89.96, గురుగావ్‌లో పెట్రోల్ ధర రూ.97.18, డీజిల్ ధర రూ.90.05, చండీగఢ్‌లో పెట్రోల్ ధర రూ.96.50, డీజిల్ ధర 84.26 రూపాయలుగా నమోదయ్యాయి.

## ఆదాయం పెంచుకునేందుకు ఎయిర్‌టెల్ కసరత్తు

**న్యూఢిల్లీ, మే 20:** టెలికం కంపెనీలకు ఆదాయం రాబట్టుకునేందుకు అవి ఎన్నో రకాల ఆలోచనలు చేస్తున్నాయి. ఒక్కోటి అమల్లో పెడుతున్నాయి. టారిఫ్‌లను వెంట వెంట పెంచడానికి వెసులుబాటు ఉండదు. అలా చేస్తే వినియగం తగ్గొచ్చు లేదా కస్టమర్లను కోల్పోవచ్చు. నియంత్రణ సంస్థ నుంచి ఇబ్బందులు కూడా ఎదురు కావచ్చు. అందుకని టెలికం కంపెనీలు యేడాదికోసారి టారిఫ్‌లు పెంచుతూ వెళుతున్నాయి. మధ్యే మార్గంలో ఇతర చర్యలను కూడా అమలు చేస్తున్నాయి. రెండేళ్ల క్రితం రూ.29, రూ.35 రీచార్జ్‌తో కూడా నెల మొత్తం ఒక సిమ్ కార్డ్‌పై సేవలు పొందే అవకాశం ఉండేది. ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ మినహాయిస్తే మిగిలిన మూడు ప్రైవేట్ టెలికం కంపెనీల్లో రూ.150లోపు నెలవారీ ప్లాన్ లేదు. అంటే నెలవారీ కనీస రీచార్జ్ ప్లాన్ ధరను తెలివిగా పెంచుతున్నాయి. ఇప్పుడు రీచార్జ్ గడువు ముగిసిన వెంటనే అదే రోజు అవుట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు నిలిపివేస్తున్నాయి. దీంతో యూజర్లు మరో మార్గం లేక వెంటనే రీచార్జ్ చేసుకుంటారని వాటి వ్యూహం. అంతేకాకుండా వాయిస్ వ్యాలిడిటీ ముగిసిన వెంటనే, డేటా టాపప్‌ల్లోనూ పరిమితులు పెడుతున్నాయి. వాయిస్ ప్లాన్ రీచార్జ్ గడువు ముగిసిన తర్వాత డేటా



టాపప్ రీచార్జ్‌లను మూడుసార్లకు మించి అనుమతించడం లేదు. ఇలింటి చర్యలతో ఆదాయం కొద్ది మేర పెరగొచ్చు కానీ, టారిఫ్‌లను పెంచడం ద్వారానే వాటికి ఒక్కో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం గణనీయంగా పెరగడానికి వీలుంటుంది అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే టారిఫ్‌ల పెంపు వచ్చే సాధారణ ఎన్నికల్లోపు ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. చివరిగా 2021 నవంబర్‌లో టెలికం కంపెనీలు టారిఫ్‌లను పెద్ద ఎత్తున పెంచాయి. ప్రస్తుతం అంటే మార్చి చివరికి ఎయిర్‌టెల్‌కు ఒక్కో యూజర్ నుంచి సగటున రూ.193 వస్తోంది. జియోకి రూ.178.80 వస్తోంది. మధ్యకాలానికి రూ.300కు చేరితేనే కంపెనీలు మనుగడ సాగించగలవని ఎయిర్‌టెల్ ఎప్పటి నుంచో చెబుతూ వస్తోంది. కనుక టెలికం యూజర్లు భవిష్యత్తులో మరింత ఖర్చు చేసేందుకు సిద్ధం కాక తప్పేలే లేదు.

## వాణిజ్యం

## దివీస్ లేబొరేటరీస్ లాభాలు పతనం

**ముంబై, మే 20:** ఫార్మాస్యూటికల్ కంపెనీ దివీస్ లేబొరేటరీస్ శనివారం తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర లాభం మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో 63.89 శాతం తగ్గి రూ.318.79 కోట్లకు చేరుకుంది. ఆదాయం కూడా ఏడాదికి 23.52 శాతం పడిపోయి రూ.1,908.17 కోట్లకు చేరుకుంది. అయితే ఇది అంతకుముందు త్రైమాసికంలో రూ.1,689.83 కోట్ల నుంచి 12.92శాతం పెరిగింది. ముఖ్యంగా కంపెనీ టాప్‌లైన్ అమ్మకాల తగ్గుదల కారణంగా లాభాలు తగ్గాయి. కొవిడ్-19 ట్రీట్‌మెంట్ డ్రగ్ మోల్నుపిరవిర్ అమ్మకాలు దాదాపు సున్నాకు చేరడంతో మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గినట్లు కంపెనీ తెలిపింది. మోల్నుపిరవిర్ అమ్మకం ద్వారా గత యేడాది కంపెనీ 95 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ త్రైమాసికంలో మొత్తం ఖర్చులు యేడాది క్రితం 1,495 కోట్ల రూపాయలతో పోలిస్తే 1,550 కోట్ల రూపాయలుగా ఉన్నాయి.



## రూ.2వేల నోటు ఉపసంహారణ ప్రయోజనకరమే: మాజీ సిఇఎ

**ముంబై, మే 20:** ఆర్థిక వ్యవస్థ నుంచి రూ.2వేల నోట్లను ఉపసంహారిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చేసిన ఆకస్మిక ప్రకటన, విపక్షాల విమర్శలకు దారితీసింది. ఈ నిర్ణయంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నా, ప్రతిపక్షాలు మాత్రం కేంద్రంగా భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆర్థిక శాఖ మాజీ ప్రధాని సలహాదారు కృష్ణమూర్తి సుబ్రమణియన్ ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమేనన్నారు. అందుకు కొన్ని అంశాలతో ఆయన వివరణ ఇచ్చారు. రూ.2వేల నోటు ఉపసంహరణతో నగదు నిల్వ ఉంచుకోవడం తగ్గుతుంది. రూ.3.6లక్షల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చలామణిలో ఉన్నాయి. ఇందులో కొంతభాగం ఎక్కడుందో కూడా తెలియదు. అవన్నీ ఇప్పుడు బయటకు వస్తాయి. ఎందుకంటే ఈ మధ్య తరచూ దర్యాప్తు సంస్థల దాడుల్లో నోట్ల గుట్టలు బయటపడుతుండగా, అందులో రూ.2వేల నోట్లే అధికం. దేశంలో 80 శాతం మంది ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2వేల నోట్లను చట్టబద్ధంగా భద్రపర్చుకున్నారు. కానీ ఆ నోట్ల విలువ మొత్తం చలామణీలో ఉన్న రూ.2వేల నోట్ల గుట్టల విలువ 80శాతంగా ఉంది. ఇప్పుడు అదంతా వెలికి తీసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. ప్రస్తుతం రూ.2వేల నోటును చెల్లింపుల కోసం ఎక్కువగా వనియోగించట్లేదు. చలామణీలో ఉన్న మొత్తం కరెన్సీ నోట్లలో ఈ నోట్ల విలువ కేవలం 10.8శాతమే. ఇప్పుడు అత్యధిక లావాదేవీలు డిజిటల్ చెల్లింపుల రూపంలోనే జరుగుతున్నాయి. అందువల్ల కరెన్సీ నోట్లు ముఖ్యంగా రూ.2వేల నోటు వినియోగం క్రమక్రమంగా మరింత తగ్గి పోతుంది. రూ.2వేల నోటుకు ప్రత్యామ్నాయంగా వినియోగించుకునేందుకు మరో పెద్దనోటు రూ.500 నోటు ఉంది. నగదు మార్పిడి కోసం ఈ నోట్లను వాడుకోవచ్చు. 2026 నాటికి డిజిటల్ లావాదేవీలు మూడు రెట్లు పెరుగుతాయని నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల రాబోయే కాలంలో రూ.2వేల నోటు వినియోగం అవసరం ఉండక పోవచ్చు. ఇక అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, రూ.2వేల నోటు చెల్లుబాటు కొనసాగుతుందని ఆర్‌బిఐ చెప్పింది. సెప్టెంబరు 30 తర్వాత కూడా ఇది చెల్లుబాటు అవుతుందా లేదా అనే దానిపై ఆర్‌బిఐ మళ్లీ స్పష్టత నిస్తుంది. అప్పటి వరకు చట్టపరంగా భద్రపర్చుకున్న వారు తమ రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు ఏ సమస్యా ఉండదు. ఎలా చూసినా ఈ నిర్ణయం సరైందే అని తన ట్విట్టర్ ఖాతాలో వివరించారు.



## రూ.2వేల నోట్ల డిపాజిట్‌కు జనం క్యూ

**న్యూఢిల్లీ, మే 20:** ఆర్‌బిఐ రూ.2 వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడంతో ప్రజలు ఈ నోట్లతో బ్యాంకులకు క్యూ కడుతున్నారు. సెప్టెంబరు 30 వరకు ఈ నోట్లను మార్చుకునేందుకు ఆర్‌బిఐ అవకాశం కల్పించింది. అప్పటి వరకు చలామణి కూడా చేసుకోవచ్చు. లేదంటే బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవచ్చు. డిపాజిట్ చేసుకోకుండా బ్యాంకులో మార్చుకోవడం అయితే రోజులో రూ.20 వేల పరిమితి విధించారు. ఈ విషయం తెలిసిన ప్రజలు తమ వద్దనున్న రూ.2వేల నోట్లను ఎటిఎం కేంద్రాల్లోని నగదు డిపాజిట్ యంత్రాల్లో జమ చేస్తున్నారు. బ్యాంకు ఖాతాల్లోనూ జమ చేసు కునేందుకు వస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం బ్యాంకుల వద్ద, ఎటిఎం కేంద్రాల వద్ద రద్దీ కనిపించింది. నిజానికి రూ.2వేల నోట్లను చాలా నెలలుగా బ్యాంకులు ఎటిఎం యంత్రాల్లో ఉంచడం లేదు. దీంతో ఈ నోట్లు చాలా తక్కువ మంది వద్దే ఉన్నాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో మిగిలినవీ బ్యాంకులకు చేరనున్నాయి. ఈ పెద్ద నోటును ఉపసం హరించుకునే యోచన ముందు నుంచే ఉందనడానికి నిదర్శనంగా దీని ముద్రణను 2018లోనే నిలిపివేశారు. డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరగడం, కరెన్సీ వినియోగం తగ్గడంతో పెద్ద నోట్లను తొలగించాలనే నిర్ణయాన్ని అమల్లోకి తీసు కొచ్చినట్లు తెలుస్తోంది.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 20:** మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు శనివారం మళ్లీ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలను భయపడేలా చేస్తున్నాయి. ఇక తాజాగా దేశీయంగా శనివారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.500, 10గ్రాముల 24 క్యారెట్లు రూ.550 మేర పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,300లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,570గా ఉంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, రాజమండ్రి, కాకినాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా ట్రేడవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,300, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,420గా నమోదైంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.56,800, 24 క్యారెట్లు రూ.61,960గా ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.